==================================================================
Language in India www.languageinindia.com ISSN 1930-2940 Vol. 20:8 August 2020
================================================================

# Jayampu kr̥ṣṇa kathalu – pariśīlana

## A dissertation submitted to the University of Madras for the partial fulfillment of the award of the M.Phil. Degree in Telugu

THULLURU RAVI
(20416009)

Jayampu Krishna is one of the well appreciated modern story writers in Telugu. With his multifaceted knowledge he stepped into various literary genres like Novel, Essay, TV series and Films. Most of his plots are based on everyday life and issues surrounding it. His first volume of short stories "Jayampu Krishna Kathalu" has 32 stories. Jayampu Krishna born Nellore district, hence the culture, customs, and language (dialect) reflected in his stories. Influence of various writers like Tagore, Sarat, Sri Sri, Guy de Maupassant, O. Henry can be seen in his writings.

The first chapter portrays the life history of the writer Jayampu Krishna. His childhood, employment, marriage and literary life and the awards as a writer were explained in detail in a chronological order.

The second chapter deals with the analysis of plot, in short stories written by Jayampu Krishna. The basis for the analysis is realistic point of view.

The third chapter entitled "An analysis of Jayampu Krishna Stories". In this chapter I tried to throw light on the theme, characterization and narrative style of the author.

Fourth chapter focuses on the linguistic approach of the writer in his stories. In this context Dialectic words, foreign words, idioms, proverbs, swearing words and onomatopoeic words used by Jayampu Krishna in his stories were observed.

The fifth chapter gives the writers point of view as a story writer. His aim and the message he wants to convey through his stories were discussed.

# Jayampu kr̥ṣṇa kathalu – pariśīlana

**A dissertation submitted to the University of Madras for the partial fulfillment of the award of the M.Phil. Degree in Telugu**

by
THULLURU RAVI
(20416009)

SUPERVISOR
DR. VISTALI SANKARA RAO

DEPARTMENT OF TELUGU
UNIVERSITY OF MADRAS
CHENNAI – 600 005

AUGUST 2017

# జయంపు కృష్ణ కథలు – పరిశీలన

## ఎం.ఫిల్. పట్టం కోసం మద్రాసు విశ్వవిద్యాలయానికి సమర్పించిన సిద్ధాంత వ్యాసం

పరిశోధన
తుళ్ళూరు రవి
(20416009)

పర్యవేక్షణ
డా॥ విస్తాలి శంకరరావు

తెలుగు శాఖ
మద్రాసు విశ్వవిద్యాలయం
చెన్నై – 600 005

ఆగస్టు, 2017

## కృతజ్ఞతలు

పరిశోధనలో విషయ అవగాహన కల్పించడంతో పాటు, అన్నివేళలా అందుబాటులో వుండి, అమూల్యమైన సలహాలను, సూచనలనూ అందించిన గురువు డా॥ విస్తాలి శంకరరావుగారికి సవినయంగా నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

ఎం.ఏ.లో పాఠాలు బోధించిన ఆచార్య శరత్ జ్యోత్స్నారాణిగారికి, ఆచార్య తుమ్మల రామకృష్ణగారికి, ఆచార్య రెమిల్ల వెంకట రామకృష్ణ శాస్త్రిగారికి, ఆచార్య అరుణ కుమారిగారికి, ఆచార్య దార్ల వెంకటేశ్వర రావుగారికి, ఆచార్య పిల్లలమర్రి రాములుగారికి, డా॥ డి. విజయలక్ష్మి గారికి, డా॥ పమ్మి పవన్ కుమార్‌గారికి, డా॥ భుజంగ రెడ్డిగారికి, డా॥ విజయ కుమారిగారికి నా కృతజ్ఞతలు.

పరిశోధన చేసేందుకు అవకాశం కల్పించిన మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖకు, ఆచార్య మాడభూషి సంపత్ కుమార్‌గారికి, డా॥ విస్తాలి శంకరరావుగారికి, డా॥ కోదండ లక్ష్మణరావుగారికి నా నమస్కారాలు.

పరిశోధనలో భాగంగా జయంపు కృష్ణగారి దగ్గరకు ఎప్పుడు వెళ్ళిన ఆత్మీయంగా మాట్లాడి, పరిశోధనకు సహకరించినందుకు నా ధన్యవాదాలు.

నన్ను ఆదరించి, అన్ని విధాలుగా సహాయం చేసిన, పరిశోధనకు ప్రేరణ కల్పించిన చైతన్య అన్న గారికి...

ఈ పరిశోధనకు సహకరించిన మిత్రులు భాస్కర్ గుప్త, సంజీవ్, సాయి గౌతమ, పర్వతాలు, మస్తాన్, కిషోర్, సాయి, కవిత, గీత, కాశీరామ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు.

ఎం.ఏ. తరగతి మిత్రులకు, నా క్షేమాన్ని కోరే తల్లిదండ్రులకు, తమ్ముడు సురేష్, లావణ్య, రహీమ్‌లకు...

ప్రాణ మిత్రులైన చిట్టేల శ్రీనివాసులు, అల్లరి వేణు, తుళ్ళూరు మల్లికార్జున, పులి శివ, బంధువులకు పేరు పేరునా నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

నా అభివృద్ధిని కోరే మనస్సులకు...

కృతజ్ఞుణ్ణి,

**తుళ్ళూరు రవి**

## విషయసూచిక

**1. రచయిత జీవిత రేఖలు** **1–10**

1.1. జననం

1.2. బాల్యం

1.3. బాల్యంపై తండ్రి ప్రభావం

1.4. విద్యాభ్యాసం – కొన్ని సంఘటనలు

1.5. వివాహం

1.6. ఉద్యోగం

1.7. నటుడుగా జయంపు కృష్ణ

1.8. సినిమా రంగంలో జయంపు కృష్ణగారి ప్రవేశం

1.9. చీకోలు కృష్ణయ్య – జయంపు కృష్ణగా మారిన వైనం

1.10. ఆరంభ రచనలకు ప్రేరణ

1.11. రచనలు

1.12. సాహితీ పరంగా సాధించిన అవార్డులు

1.13. సన్మానాలు లేదా సత్కారాలు

**2. జయంపు కృష్ణ కథలు – ఇతివృత్త పరిశీలన** **11 – 28**

2.1. కుటుంబ సంబంధ కథలు

2.2. ఆర్థిక సంబంధ కథలు

2.3. మనోవిశ్లేషణాత్మక కథలు

2.4. విజ్ఞాన శాస్త్ర సంబంధ కథలు (సైన్స్

ఫిక్షన్ కథలు)

2.5. ఇతరాలు

**3. జయంపు కృష్ణ కథలు – విశ్లేషణ 29 – 47**

3.1. వస్తువు

3.2. పాత్ర చిత్రణ

3.3. కథా కథనం

3.4. సంఘటన ఘటన

3.5 సంఘర్షణోత్పాదక

3.6. సన్నివేశ కల్పన

3.7. వర్ణన

3.8. శీర్షిక

3.9. ఎత్తుగడ

3.10. శైలి

3.11. భాష

3.12. కథల్లో ముగింపు

**4. భాషా విశేషాలు 48 – 74**

4.1. భాష మాండలికం

4.2. అన్యదేశాలు

4.3. జాతీయాలు – పరిచయం

4.4. సామెతలు – పరిచయం

4.5. తిట్లు

4.6. ధ్వన్యనుకరణ పదాలు

**5. జయంపు కృష్ణ కథలు – సమీక్ష 75 – 78**

5.1. కథా రచయితగా జయంపు కృష్ణ

5.2. జయంపు కృష్ణ కథలు – దృక్పథం

5.3. సందేశం

**ముగింపు** **79-80**

**ఉపయుక్త గ్రంథసూచి** **81-82**

**అనుబంధం – 1** **83-84**

**అనుబంధం – 2** **85-91**

# అధ్యాయం – 1
# రచయిత జీవిత రేఖలు

**1.1. జననం**:

నెల్లూరు జిల్లా, బాలాపురం మండలం, జయంపు గ్రామంలో చీకోలు పుల్లయ్య, చీకోలు కమలమ్మల దంపతులకు 15.03.1948లో మూడవ సంతానంగా జయంపు కృష్ణగారు జన్మించారు. ఈయనకు యిద్ధరు అక్కలు, శకుంతలమ్మ, సరోజనమ్మ. చిన్న కుమారుడని గారాబంగా పెంచారు.

**1.2. బాల్యం:**

జయంపు కృష్ణగారిది వ్యవసాయ కుటుంబం కావడంతో తండ్రిగారితో కలిసి పొలానికి వెళ్ళి నాగలి చుట్టూ తిరుగుతూ, నుసుగులు తొక్కుతూ ఆనందించేవారు. స్నేహితులతో బొంగరాలు, గోళీలు, చిల్లగోడు మొదలైన ఆటపాటలతో బాల్యాన్ని ఆనందంగా గడిపారు.

**1.3. బాల్యంపై తండ్రి ప్రభావం**:

జయంపు కృష్ణగారి తండ్రి పుల్లయ్య వ్యవసాయం చేస్తూ, మరోపక్క నాటకాల్లో చిన్న చిన్న వేషాలు వేస్తూ కుటుంబం గడిపేవారు. తండ్రి నాటకాల్లో చిన్న చిన్న వేషాలు వేసేవారిని చూసి చిన్నతనం నుండి ఆసక్తి పెరిగి చిన్న చిన్న కథలకు పాత్రలు ప్రవేశపెట్టి నాటక రూపంలో రాయడం. అలానే చిన్నప్పటి నుండి పిల్లల రామాయణాలు, భారత, భాగవతాలను చదువుకున్నారు. తండ్రి ప్రభావం వలన జయంపు కృష్ణగారికి బాల్యంలోనే సాహిత్యంలో బీజం ఏర్పడింది.

**1.4. విద్యాభ్యాసం – కొన్ని సంఘటనలు**:

ఆరవ సంవత్సరం రావడంతో బడికి పోవడం ప్రారంభించారు. ఒకటి నుండి ఎస్.ఎస్.ఎల్.సి. వరకు సొంత గ్రామంలో చదువుకున్నారు. పాఠశాలలో మాష్టర్లకు చాలా యిష్టమైన విద్యార్థి జయంపుగారు. నాలుగవ తరగతిలో ప్రభుదాసు గురువుగారు "ముగ్గురు సోమరులు" కథ చెప్పారు. దానిని శ్రద్ధతో విని ఆ కథకు మూడు పాత్రలు, సంభాషణలతో నాటకం రాసి మాష్టరు దగ్గరకి వెళ్ళారు. ప్రభుదాసు మాష్టరు చదివి జయంపుగారిని చెంప దెబ్బ కొట్టి వెంటనే భుజం మీద చేయి వేసి దగ్గరకు తీసుకుని కృష్ణ యింత చిన్న వయస్సులో యిలా ఆలోచన చేస్తే మనస్సు పాడవుతుంది. బుద్ధిగా

చదువుకో అని చెప్పి మెచ్చుకున్నారు. అప్పటి నుండి జయంపు కృష్ణగారి సాహిత్య ప్రస్థానం తొలి అడుగులు వేసింది.

హైస్కూల్లో మొట్ట మొదటిసారి ఆరవ తరగతిలో యేసుపాదం మాష్టరుగారు మహా బలిపురం, మద్రాసుకు టూర్ తీసుకుని వెళ్ళారు. మెరినా బీచ్‌ను చూసి చెప్పలేని ఆనందంతో సంధ్యా సమయంలో ఆకాశాన్ని గురించి తన మనస్సులో కలిగిన భావాన్ని చిన్న పుస్తకంలో రఫ్‌గా "సాగరతీరం సంధ్యాసమయం" అనే గేయం రాశారు. దీనిని "జయంపు కృష్ణ కవిత్వం, కృష్ణధ్వని" అనే పుస్తకంలో "కొత్త సమాజం" పేరుతో ముద్రితం జరిగింది.

**కొత్త సమాజం కోసం**
**కల మెత్తిన నా హస్తం**
**సరికొత్త సమ సిద్ధాంతం**
**ఉరికొస్తోంది నేస్తం!**
**రాతలలోనే – కాదు**
**చేతలలో అనునిత్యం**
**అందరి కోసం నా రక్తం**
**శ్రమిస్తోంది అహరహం–**
**ఈ లోకంలో**
**గాలి, నీరు, సమాజం**
**మరి దేని కోసం ఈ పోరాటం?**
**పాపలందరూ దేవుని రూపం**
**నే పాపలోనే కాదిది సత్యం –**
**విశ్వంలోనే**
**ఆర్తులు కార్చిన కన్నీటి స్రవం**
**ప్రవాహాలుగా మళ్ళి, వెళ్ళి**
**అలా సముద్రాయ్యాయి... నిజం!**
**అందుకే –**
**అ నీళ్ళు "కన్నీళ్ళ"లా ఉప్పగా ఉంటాయ్**
**ఆవేదనతో అలలై**
**అలా తలలు బద్దలు కొట్టుకుంటూ ఉంటాయ్**
**ఓ నేస్తం!**

నువ్వు నదికి కాదు
ఆనకట్ట అడ్డు కట్ట వలసింది
నే మదికి –
స్వార్థానికి సున్నా చుట్టు
యథార్థానికి అద్దం పట్టు
లేకపోతే...
ఆ కన్నీళ్ళ సుళ్ళు
మరీ ఎక్కువై, వేగమై
సాగిపోయి, మూగిపోయి
మరిన్ని సముద్రాలను లేవదీస్తాయి
మహా ప్రళయాన్ని సృష్టిస్తాయి
ఆనాడు –
నీ కలం... పొలం... బలం
ద్వేషాలు... భేషజాలు... నిషాచషకాలు
ఏవీ నీతో రావు
నిన్ను రక్షించలేవు –
ఇప్పటికీ ఈ భూగోళం
మూడు వంతుల జలమయం
ముంచవచ్చు ఆ కొంచం జల ప్రళయం –
నీ భోగంలో
భాగం యివ్వమని అర్థం కాదు
సామాన్యునికి
నీ హృదయంలో చోటిస్తే చాలు
సాటి మనిషి
నీలాంటి జీవేనని చరిస్తే మేలు –
నువ్వు ఒక్కడివే కాదు
అందరూ కలిసి సమాజం
ఆస్తిలేని వ్యవస్థ
అందరికీ సమరస్తా
కావాలని రావాలని
క్షణం
క్షణం క్షణం కన్నీటి కణం

**ప్రశ్నిస్తూ వుంటుంది.**
**వింటున్నావా, నేస్తం?**
**ఆలోచిస్తున్నావా?**
**చలిస్తున్నావా?? జ్వలిస్తున్నావా??**
**చూడు నేస్తం**
**చక్రవర్తి సన్యాసమయిన ఉదంతం**
**సమ సమాజానికి ఉపోద్ఘాతం**

**(కృష్ణధ్వని:2014:107)**

ఎనిమిదవ తరగతిలో వాళ్ళ పాఠశాలకు డి.ఈ.ఓ.గారు తనిఖీ చేయడానికి వచ్చి మూడు రోజులు తనిఖీ చేస్తూ పిల్లల ఆనందాన్ని పంచుకోవడం కోసం వాళ్ళకి కవిత్వం, ఆటపాటల పోటీలు నిర్వహించారు. ఆ పోటీల్లో గెలుచుకున్న వారికి బహుమతులు అందజేస్తూ డి.ఈ.ఓ. (D.E.O.) గారు మన పాఠశాలలో మంచి కవి సి.హెచ్. కృష్ణయ్య అని మెచ్చి ఇతను "ఆరాధన ఆవేదన" అనే గేయంలో అమెరికాలో జాన్‌ప్రప్ కెనెడియన్ చంపడం కృష్ణకు యిష్టం లేనట్టుంది. తన గేయం ద్వారా తెలియజేశాడని ఎంతో ఆనందంతో మొదటి బహుమతి అందజేస్తూ భవిష్యత్తులో మంచి కవి అవుతాడని ఆశీర్వదించారు. ఆ సంవత్సరం మ్యాగజైన్‌లో గేయంను ముద్రించారు. చిన్న చిన్న నాటికలు రాస్తూ నాటకాల్లో వేషాలు వేస్తూ యస్.యస్.ఎల్.సి.లో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సంపాదించారు.

M.B.B.S.లో సీటు వచ్చింది. ఆర్థిక కారణాల వలన చదివే శక్తి లేక నెల్లూరు వి.ఆర్.సి. కళాశాలలో P.U.C. చేశారు. చదువుకునే రోజుల్లో స్నేహితులతో సరదాగా గడిపేవారు. జయంపుగారి స్నేహితుల్లో ఒకతను మిత్రమా నేను ప్రేమిస్తున్న అమ్మాయికి రచయిత అంటే చాలా యిష్టం. ఈ సారి కథ రాస్తాను, కాలేజి మ్యాగజైన్‌లో వస్తుందని చెప్పాను. కృష్ణ నీవు ఎలైనా నా పేరు మీద రాయాలి మా యిద్దరి ప్రేమను కలపాలి అన్నాడు. జయంపుగారు అలానే కథను రాశారు. అలానే తన స్నేహితుని పేరు మీద ముద్రించారు. దీనికి ఫలితంగా ప్రేమ పెళ్ళైయ్యింది.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో పదహారు కాలేజీల నుంచి నాటికల పోటీలు జరిగాయి. దానిలో "వెంకన్న కాపురం" నాటికకు మొదటి బహుమతి, నటనకు ఉత్తమ నటుడుగా బహుమతి అందుకున్నారు. అలానే వాళ్ళ కాలేజీలో నటనలో నందమూరి తారక రామారావుగారి చేతుల మీదుగా

మొదటి బహుమతిని అందుకున్నారు. చదువులోనే కాక మిగిలిన N.C.C.లో 'బి' గ్రేడ్ సర్టిఫికేట్, B.Ed.లో బంగారు పతకం పొందారు.

**1.5. వివాహం**:

ఉద్యోగం వచ్చిన మూడు సంవత్సరాల తరువాత 1980లో పెద్దలు కుదిర్చిన సంబంధంతో ఏటూరి రాజేశ్వరిని పెళ్లాడారు. వీరికి యిద్దరు కుమారులు వంశీకృష్ణ, కీర్తికృష్ణ.

**1.6. ఉద్యోగం**:

"ప్రేమ పూజారి" నవల ఆంధ్రప్రభ వారపత్రికలో చదివి మెచ్చి మల్లెమాల శారదగారు జయంపుగారిది మన పక్క గ్రామం అని వాళ్ళ నాన్నగారికి చెప్పడం. యం.యస్.రెడ్డిగారు, జయంపు కృష్ణగారిని మదరాసుకు పిలిపించి తన ప్రతిభను గుర్తించి స్క్రిప్టు రచయితగా, అసిస్టెంట్ డైరెక్టరుగా మల్లెమాలలో ఏడు సంవత్సరాలు పనిచేశారు. తరువాత ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ద్వారా సైన్స్ మాష్టరు ఉద్యోగం సంపాదించి జడ్పీ హైస్కూల్లో పదవి చేపట్టి, ప్రమోషన్‌తో హెడ్ మాష్టరుగా 2006 సంవత్సరంలో పదవి విరమణ పొందారు.

**1.7. నటుడుగా జయంపు కృష్ణ:**

చిన్నతనం నుండి తండ్రిగారి ప్రభావంతో నటనబ్బి, పాఠశాల స్థాయి నుండి కాలేజి వరకు నటించిన నాటకాల్లో తన ప్రతిభను గుర్తించి ఉత్తమ నటుడుగా గుర్తింపు పొందారు. "ఆశయానికి సంకెళ్ళు", "కొత్త యముడు – కోర్టు విచారణ", "పెళ్ళికి ముందు – తరువాత", "పెంకి పిల్ల పెళ్ళిచూపులు", "మరో ఇల్లాలి కథ" నాటకాలను రాసి, స్వయంగా దర్శకత్వం, పాత్రల్లో నటించి, నటుడుగా గుర్తింపు సంపాదించుకున్నారు.

**1.8. సినిమా రంగంలో జయంపు కృష్ణగారి ప్రవేశం:**

ప్రేమ పూజారి నవలతో మల్లెమాల తరపున సినిమా రంగంలోకి ప్రవేశించారు. మల్లెమాల స్క్రిప్టు రచయితగా అసోసియేట్ డైరెక్టర్‌గా "ముత్యాల పల్లకి", "నాయుడు బావ", "కళ్యాణవీణ", "తాతయ్య ప్రేమ లీలలు", "ఏకలవ్య" సినిమాలకు పని చేశారు. "రామ బాణం" సినిమాకు కథను రాశారు. అలానే "శ్రావణ మేఘాలు", "తూర్పు వెళ్లే రైలు", ప్రస్తుతం మనసు మమత ఈ టీవీ డైలీ సీరియల్‌కు స్క్రిప్టు, కో-ఆర్డినేటర్‌గా పని చేస్తున్నారు.

**1.9. చీకోలు కృష్ణయ్య – జయంపు కృష్ణగా మారిన వైనం:**

నాటకాల్లో నటించే రోజుల్లో గూడూరు సావిత్రి, ఏలూరి సరోజ, చీకోలు కృష్ణయ్య గారు కలిసి నటించేవారు. జన సమూహంలో మన పక్క గ్రామం జయంపు కృష్ణ గారంట చాలా బాగా నటిస్తారంటూ అనుకుంటుంటే గూడూరు సావిత్రిగారు విని ఈ పేరు నీకు చాలా బాగుందని అన్నది. అలానే తన తల్లిది జయంపు, జన్మించిన గ్రామం జయంపు కావడం వలన చేకోలు కృష్ణయ్య పేరును కన్న తల్లి, కన్న ఊరికి గుర్తుగా "జయంపు కృష్ణ"గా కలం పేరు మార్చుకున్నారు.

**1.10. ఆరంభ రచనలకు ప్రేరణ:**

జయంపు కృష్ణగారు తండ్రిగారి వలన నాటకం అవగాహన వుండి, నాలుగవ తరగతిలో ప్రభుదాసు మాష్టరుతో చెంప దెబ్బ తినడం, ఎనిమిదవ తరగతిలో D.E.O. గారి చేతుల మీద ప్రథమ బహుమతి పొందడం. మదరాసుకు టూర్ వెళ్లినప్పుడు "సాగరతీరం సంధ్యా సమయం" అనే గేయంను రఫ్‌గా రాసుకోవడం, అమ్మమ్మకు భక్తి ఎక్కువ. ఆమెను చూసి చిన్నతనంలో బాల రామాయణం, భాగవతాలు చదువుకున్నారు.

శరత్ చంద్ర, ఠాగూర్, కృష్ణశాస్త్రి, శ్రీశ్రీ, చలం, పాశ్చాత్య రచయితలైన మపాసా, ఓహెన్రీ కథల ప్రభావంతో "జయంపు కృష్ణ కథల సంపుటం"లో కథలకు కొస మెరుపు చమత్కృతి కనిపిస్తున్నాయి.

చిత్ర సీమలో పనిచేస్తూ – మహాకవి శ్రీశ్రీ, దేవులపల్లి కృష్ణశాస్త్రి, కొండవీటి వెంకటకవి, రావూరి భరద్వాజ, గౌతమ్ ఘోష్, సత్యజిత్ రాయ్ మొదలైన ప్రముఖ వ్యక్తులతో పరిచయాలు, శ్రీ యం.యస్. రెడ్డిగారి కౌముదీ పిక్చర్స్‌లో పని చేయడం అలానే జీవితంలో ఎదురైనటువంటి ఒడుదుడుకులన్నింటికి ప్రేరణ తన రచనలని చెప్పవచ్చు.

**1.11. రచనలు**:

1. జయంపు కృష్ణ కథల సంపుటం
2. ప్రేమ పూజారి (ఆంధ్రప్రభ వారపత్రిక)
3. ఓ ప్రేమ కథ (ఆంధ్రప్రభ దినపత్రిక)
4. చారడేసి కళ్ళు (ఆంధ్రప్రభ వారపత్రిక)
5. జాతి గులాబి (నవల – నేషనల్ అవార్డ్)
6. జయంపు కృష్ణ కవిత్వం – కృష్ణధ్వని
7. మిర్చీ బజ్జీ – ఆధునిక శతకం.

**ఆకాశవాణి (A.I.R.) రచనలు/చదవడం (కథలు) – విజయవాడ కేంద్రం**:

1. దళిత
2. బులుగు రిబ్బను
3. పురుగులు
4. ప్రేమలోంచి ప్రేమలోకి
5. వాక్చిత్రాలు "గేయం"

**దూరదర్శన్ రచనలు – కథ, మాటలు, పాటలు**:

1. బాలగాంధీ (రెండు ఎపిసోడ్లు)
2. పొదుపు లక్ష్మి (టెలి ఫిల్మ్)
3. ఇల్లాలి విజయం (టెలి ఫిల్మ్)
4. స్వర్ణసీమ (టెలి ఫిల్మ్)
5. చదువు కొండహూ "బృందగానం"
6. శ్రావణ మేఘాలు – ఈ టీవీ డైలీ సీరియల్ స్క్రిప్టు కో–ఆర్డినేటర్

7. తూర్పు వెళ్ళే రైలు – ఈ టీవీ డైలీ సీరియల్ స్క్రిప్టు కో–ఆర్డినేటర్
8. మనసు మమత – ఈ టీవీ డైలీ సీరియల్ స్క్రిప్టు కో–ఆర్డినేటర్
9. ఫ్యామిలీ సర్కస్ – ఈ టీవీ ప్లస్
10. పెళ్ళికాని ప్రసాద్ – ఈ టీవీ ప్లస్
11. సరదాగా కాసేపు – ఈ టీవీ ప్లస్

**సినిమా రంగం**:

స్క్రిప్ట్ అండ్ అసోసియేట్ డైరెక్టర్.

1. ముత్యాల పల్లకి
2. నాయుడు బావ
3. కల్యాణ వీణ
4. తాతయ్య ప్రేమలీలలు
5. ఏకలవ్య
6. రామబాణం (కథ రాశారు).

**నాటకాలు – రచన, దర్శకత్వం, నటన**:

1. ఆశయానికి సంకెళ్ళు
2. కొత్త యముడు – కోర్టు విచారణ
3. పెళ్ళికి ముందు – తరువాత
4. పెంకి పిల్ల పెళ్ళిచూపులు
5. మరో ఇల్లాలి కథ

**1.12. సాహితీ పరంగా సాధించిన అవార్డులు**:

1. జాతీయ బహుమతి (జాతి గులాబి నవల)
2. అంతర్జాతీయ బహుమతి (మొదటి రాత్రి ముందు – కథ)
3. వంశీ అండ్ బర్కిలీ అవార్డ్ (చివరకు మిగిలేది – కథ)
4. కావలి వాణి అవార్డ్ (గబ్బుసవురు – కథ)
5. గవర్నర్ పురస్కారం (మరో ఇల్లాలి కథ – నాటకం)
6. తెలుగు భాషా వికాస పురస్కారం (అధికార భాషా సంఘం, హైదరాబాదు)
7. కవిత్రయ విశిష్ట కవి పురస్కారం (వర్ధమాన సమాజం)
8. ఉత్తమ రచయిత పురస్కారం (నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి ట్రస్ట్)
9. సాహిత్య అకాడమీ పురస్కారం

**సాహిత్య పరంగా పదవులు**:

1. గౌరవ సంపాదకులు (రేచుక్క పత్రిక)
2. సంపాదకులు (అక్షర దీపం పత్రిక)
3. ప్రధాన సంపాదకులు (పొదుపు లక్ష్మి అండ్ ఆరోగ్య దీపం పత్రిక)
4. అకడమీషియన్ (సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమం)
5. కాలమిస్ట్ (యూత్ కాంగ్రెస్ పత్రిక)
6. కృష్ణ ధ్వని (మన పత్రిక)
7. ఉపాధ్యక్షులు (నెల్లూరు జిల్లా రచయితల సంఘం)
8. లైఫ్ మెంబర్ (ఇండియన్ నేషనల్ సొసైటీ ఆఫ్ ఆథర్స్ (ఇన్సా), ఢిల్లీ)
9. మెంబర్ (ఇండియన్ రైటర్)

**ఇతర భాషలోకి అనువాదం అయిన రచనలు**:

1. బాల గాంధి – గుజరాతీ
2. పొదుపు లక్ష్మి (టెలి ఫిల్మ్) – ఇంగ్లీషు
3. జాతి గులాబి – హిందీ
4. ప్రేమ పూజారి – కన్నడం
5. చారడేసి కళ్ళు – కన్నడం
6. ప్రేమ మందిరం – కన్నడం

**1.13. సన్మానాలు లేదా సత్కారాలు**:

రియన్స్ క్లబ్
రోటరీ క్లబ్
నట సమాఖ్య
సంస్కృతి సమ్మేళనం
వర్ధమాన సమాజం
నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి ట్రస్ట్.
సింహపురి సాంస్కృతిక సమితి
కళాంజలి
యువ కళావాహిని , హైదరాబాదు
కడప జిల్లా రచయితల సంఘం
అధికార తెలుగు భాషా సంఘం, హైదరాబాదు
సాహిత్య అకాడమీ

జయంపు కృష్ణగారు – కథలు, నవలలు, కవితలు, పాటలు, వ్యాసాలు, ఆర్టికల్స్, నాటికలు, కలం, మిమిక్రీ, హైకూలు, శతకం, సినిమా, రేడియో, దూరదర్శన్ రచనలు, రెండు వందలకు పైగా కథలు, నాలుగు వందలకు పైగా కవితలు, వివిధ పత్రికల్లో ప్రచురణలు పొందాయి.

***

# అధ్యాయం – 2
# "జయంపు కృష్ణ కథలు – ఇతివృత్త పరిశీలన"

జయంపు కృష్ణగారు దాదాపుగా రెండు వందలు పైగా కథలను రాశారు. వీరు రాసిన కథలు తెలుగు పత్రికల్లో ముద్రితం అయ్యాయి. "జయంపు కృష్ణ కథలు" సంపుటంగా స్వయంగా అచ్చు వేసుకున్నారు. నేటి కాలంలో జరుగుతున్న కుటుంబం, ఆర్థిక, సైన్స్, మనో విశ్లేషణాత్మక సమస్యలు అన్ని ఇతివృత్తాలను కథలుగా చక్కగా చిత్రించారు.

"ఉద్దిష్ట క్రమంలో వికాసం చెందిన కథా వస్తు విన్యాసం ఇతివృత్తం. దీన్నే కథానికాపథకమనీ కథా ప్రణాళిక అని కొందరంటారు. అలా అనడానికి కారణం, కథా సౌధనిర్మాణానికిది ఆధార భూతం కావడం. ఒకే వస్తువు వివిధ రచయితల చేతుల్లో వివిధ రకాలుగా వికాసం చెందవచ్చు. ఒకే రచయిత చేతిలో ఒకే వస్తువు వివిధ శిల్ప నైపుణ్యాలు ప్రదర్శించవచ్చు. సారెమీద కుమ్మరి పట్టిన మట్టి ముద్ద కథా వస్తువు. ఆ మట్టి ముద్దనొక ముచ్చట గొలిపే పాత్రగా తీర్చి దిద్దడానికి ఆ కళాకారుడి చేతిలో భాసించే కల్పనా శిల్పమే ఇతివృత్తం" (దక్షిణామూర్తి, పోరంకి:2009:198).

"సహేతుక సంఘటనల కథనమే ఇతివృత్తం అంటారు" (ఫాస్టర్, ఇ.ఎం.:1955:87).

"కథా వస్తువు రచయిత జీవితంలో నుంచి కాని లేదా రచయితకు తెలిసిన ఇతరుల జీవితంలో నుంచి కాని, లేదా రచయితకు తెలిసిన ఇతరుల జీవితాల్లోంచి కాని పుట్టవచ్చు" (వెంకట సుబ్బయ్య, వల్లంపాటి:2008:పు.21).

## 2.1. కుటుంబ సంబంధ కథలు:

మానవుని జీవితంలో కుటుంబం అతి ప్రధానమైనది. మానవుడు సంఘజీవి. కుటుంబం నుండే సంఘంలోనికి అడుగు పెడుతున్నాడు మానవుడు. కుటుంబ బంధం అత్యంత ప్రధానమైనది.

ఆటవిక దశనుండి ఆహార వేటకు పాకుతూ సంచార జీవిగా స్థిర నివాసం ఏర్పరచుకునే క్రమంలో కుటుంబ వ్యవస్థ ప్రారంభమైనది. కుటుంబం అంటే భార్య భర్త పిల్లలతో మొదలై, బంధు మిత్రులతో బంధం కూర్చుకొని వ్యక్తి జీవితం సమష్టిగా సువిశాలంగా మారుతుంది.

**2.1.1. నంది వర్ధనం:**

లలిత తండ్రి గురవయ్య, ఒకే కుమార్తె. తల్లిలేని పిల్లని గారాబంగా పెంచాడు. పదవ తరగతి జిల్లా ప్రథమ శ్రేణి వచ్చేటట్లు చదివించాడు. లోకం ఆడ బిడ్డంటే చిన్న చూపు చదువెందుకనే దృష్టితో చదువును ఆపమన్నాడు. గోవర్ధనం అనే వ్యక్తి చీరలు నేసే హస్త కళా నైపుణ్యంలో జాతీయ గౌరవం లభించిందని గుణ దోషాలను తెలుసుకోకుండా పెళ్ళి చేశాడు.

శోభనం నాటి రాత్రి అతని తాగుడు, తిరుగుడు అలవాట్లను చూసి ఆత్మధైర్యంతో దగ్గరకు రానివ్వదు, దీనిని మనస్సులో పెట్టుకుని అక్రమ సంబంధాలు అంటగట్టి, చిత్రహింసలు పెట్టి, యింటి నుండి గెంటి వేసినా, ధైర్యం, నేర్పుతో హస్తకళా నైపుణ్యంతో జాతీయ గౌరవం పొందుతుంది.

సుధాకర్ పాఠశాల స్థాయి నుండి లలిత ప్రేమ కోసం ఎదురు చూస్తున్న లలిత ఏదో ఒకటి చెబుతూ వుండేది. భర్త చనిపోయిన ధైర్యంగా వుంటూ, తండ్రి, అత్త మామలకు సర్ది చెప్పింది లలిత.

సుధాకర్ లలితకు జాతీయ గౌరవం లభించిందనే తీపి కబురును అందజేయడానికి వచ్చిన వ్యక్తిని తనపై వున్న ప్రేమను గుర్తించి దగ్గరవుతుంది. లలిత ఒడిదుడుకులను ఎదిరించి జీవితాన్ని చక్కబెట్టు కొంటుంది.

**2.1.2. చావూ నీకెప్పుడు చావు?:**

మానవుడు జీవనాధారానికి కూడు, గూడు, గుడ్డ సంపాదించుకునే క్రమంలో కష్టనష్టాలను ఎదుర్కొని ఎలాగైన బతకాలని తపనతో జీవితం గడుపుతుంటాడు.

శివుడు తాగుడుకు బానిసగా బతుకుతూ కుటుంబ పోషణకు ఏ పని చేయక రోడ్డు మీద అభాగ్యులు శవం స్మశానానికి కూడ చేర్చలేని వారి దగ్గర చేరి నటించి మిగిలిన కార్యక్రమాలను చేస్తానని నమ్మించి తీసుకుని వెళ్ళి అమ్మిన డబ్బుతో తాగి తూగుతూ హొటల్ దగ్గర పారేసిన విస్తర్లో గబ్బు కూడు తెచ్చి పడేస్తాడు. తల్లి, భార్యాబిడ్డలు పరమానందంగా తింటారు.

పట్టణంలో రోగాలు, ఆకలితో చస్తున్న శవాలు దొరికేవి, ఒకరోజు శవాలు దొరకలేదు, స్మశానంలో కొత్తగా పూడ్చిన గుంటను తవ్వి శవాన్ని తీసి

అమ్ముకుంటాడు. తల్లి పిల్లలు గలవాడని ఆ పని చేయవద్దంటది, శివుడు భయపడమాకు నీవు మాయమ్మవు నిను నేను అమ్మను పూడ్చి వేస్తాలే అంటాడు.

తల్లి కన్ను మూస్తుంది. అప్పటి నుండి శవాల వ్యాపారం మానేసానని, దరిద్రమైన పనిచేయనని అంటాడు. వారు యిలా చేస్తే వ్యాపారం దెబ్బ తింటుంది. నీకు బతుకుండదు, నానా మాటలని వెళ్తారు.

శివుడు దిక్కు తోచక పట్టణంలో నడుస్తూ మూటలు మోస్తూ, చెప్పులు కుడుతూ, బండి లాగుతూ, రిక్ష లాగుతూ పని చేసే వారందరిని గమనిస్తూ నడుస్తుంటాడు. లీలా మహల్ సెంటర్ దగ్గర తాగుబోతు పెద్ద మనుషులు శవానికి అలంకరణ చేసి డబ్బులు అడుక్కుంటున్నా దృశ్యం చూసి వెళతాడు. శవం వంక చూసి అమ్మా అని కుమిలిపోవడం, చూసి ఆ డబ్బుల్లోంచి ఐదు రూపాయిలు శివుడు చేతిలో పెట్టి వెళ్ళిపోతారు. శివుడు నిశ్చేష్టుడై పోతాడు.

**2.1.3. ప్రేమో నీకు జోహారు!**:

ఉప్పెనలో కుటుంబం అంతా పోయి సుధీర్‌బాబు ఒక్కడే మిగలడం, చిన్న ఉద్యోగం చేస్తూ మనస్సు ప్రశాంతత కోసం రోజు సాయంకాలం పూట హుస్సేన్ సాగర్ దగ్గరకు వెళుతుంటాడు.

సాయి పెళ్లై భర్తను కోల్పోయి, చంటి బిడ్డను, తల్లిదండ్రుల సంసార భారాన్ని తన ఒంటి చేత్తో నడిపిస్తూ ప్రశాంతమైన గాలి కోసం హుస్సేన్ సాగర్ దగ్గరకు వస్తూ వుంటుంది. అలా వారిద్దరికీ పరిచయాలు పెరిగి మాట మాట కలిసి ప్రేమగా మారుతుంది.

ప్రేమికులిద్దరూ తమ కష్టాలను తెలుసుకునే క్రమంలో సాయి అంటుంది సుధీర్ నీ లానే చాలా మంది నన్ను అవకాశంగా భావించి ఏదో చెయ్యాలని నా చుట్టూ తిరిగారు నీ మాట ఎలా నమ్మాలి అంటుంది. సుధీర్‌బాబు పెళ్ళి చేసుకుంటానని మాట యిస్తాడు.

సుధీర్‌బాబు స్నేహితులు అది గమనించి ఆమె పై లేనిపోని మాటలు చెప్పి అతని మనస్సును కలత పెడ్తారు. ఆ మాటలకు దిక్కు తోచక రైలెక్కి వెళ్ళిపోతాడు. సగం దూరం వెళ్ళాక టిక్కెట్ లేదని టి.సి. దింపేయడం, అక్కడ నుంచి దారిలేక సత్రంకు వెళ్తాడు. ఆ సత్రంలో వృద్ధుడు తుంబుర వాయిస్తూ వుంటాడు. ఏమిటని సూధీర్ బాబు అడిగితే దానికి ఈ గ్రామంలో వారికి పులి వస్తుందనే భయం యిలా చేస్తే రాదని వారి

నమ్మకం అది ఒక అపోహ అంటాడు. ఆ మాటలకు జ్ఞానోదయం కలిగి సాయిని పెళ్లి చేసుకుంటాడు.

**2.1.4. "ముక్కుపుడక"**:

ముక్కుపుడక అంటే రజనీష్‌కు చాలా యిష్టం. భార్య రాజేశ్వరిని పుడక కుట్టించుకోమంటే నాకు చెడ్డ చిరాకు అంటుంది.

ముక్కుపుడక ధరించి వున్న అమ్మాయిని చూసి తను ఎక్కడకు వెళితే అక్కడకు వెళుతుంటారు. అదే ఆలోచనల్లో వెళుతూ రెండు మూడు సార్లు యాక్సిడెంట్స్ చేస్తాడు. ఆ అమ్మాయిని పలకరించి తన పేరు కీర్తి అని తెలుసుకుంటాడు. అనుకోకుండా ఒకరోజు ఎక్కడ కనిపించదు, ఆలోచిస్తూ యింటిని చేరుకుంటే రాజేశ్వరి ముక్కుపుడకతో దర్శనం యిస్తుంది.

రండి! రండి! మీ కోసమే ఎదురు చూస్తున్నాను అంటూ, నాకు ముక్కుపుడక వుంటే బాగుంటానని ఫోర్సు చేసి కుట్టించింది అని కీర్తిని పరిచయం చేస్తుంది రాజేశ్వరి.

**2.1.5. "దుంప రాష్ట్రం"**:

"1975లో మహాకవి శ్రీశ్రీగారితో నా పరిచయం కొన్నాళ్లు, ప్రతిరోజు అప్పుడప్పుడు శ్రీశ్రీగారిని అడుగుతుండే వాడిని, ఈ మధ్య కొత్తగా కథ ఏమైనా రాశారా? అని లేదు అనేవారు తన మార్కు ధోరణిలో సిగరెట్ తాగుతూ ఎక్కడో ఆలోచిస్తూ, ఒకరోజు వున్నట్లుండి కొత్త కథ మొదలు పెట్టాను – అంటూ చదివారు కథ పేరు "దుంప రాష్ట్రం" మొదలు పెట్టి నాలుగు వాక్యాలు చదివారు ఆ నాలుగు వాక్యాలే యిప్పుడు సరిగ్గా నా కథకు ప్రారంభ సరిగమలు. అంతే ఆ తరువాత వారు మళ్ళీ ముందుకు పోలేదు. ఏవండీ – అంటే? అంత వరకే రాశాను – ఆ తరువాత రాద్దామనుకుంటున్నాను – రాస్తానో, లేదో అన్నారు.  ఇంతలో చైనా పర్యటన వెళ్ళొచ్చారు. వచ్చిన కొత్తలో లూసన్ కథలు తెనిగించాలనుకుంటున్నట్లు చెప్పారు.

"దుంప రాష్ట్రం" ఏమైంది? అని అడిగాను దాని దుంప తెగ అలానే వుంది అన్నారు. సిగరెట్టు పొగల మధ్య సింహంలా తల విదిలిస్తూ ఆ కథను నా కోసం మిగిల్చారేమో! అన్న భావం నాలో తళుక్కుమంది. ఎలక్ట్రోమోటివ్ ఫోర్స్ సంతరించుకుని అప్పటి నుండి వారి మూసలో ఆ కథను రాయాలని

ఆరాటం అందుకే ఇన్నాళ్ళకు మళ్ళీ ఆ అక్షరాలతో ఈ పోరాటం? (పుట:101).

పుల్లయ్యది మధ్య తరగతి కుటుంబం. భార్య బిందెమ్మ, యిద్దరు పిల్లలు. లవంగి శొంఠొడు చదువుకుంటున్నాడు. అక్క లవంగి పెద్దల యిళ్ళల్లో పాచి పని చేస్తుంటుంది. పట్నాల్లో చదువుకుంటూ సెలవులకు యిళ్ళకొచ్చి, తాగి, కామంతో దిక్కు తోచక లవంగిని పాడుచేసి చంపేస్తారు. పుల్లయ్య పార్టీలకు ఆ గ్రామ పెద్దలకు భయపడి ఏం చేయలేక నిరాశగా కూర్చొని బాధపడుతుంటాడు.

శొంఠొడు అటు తండ్రిని యిటు అక్కని తలచుకుని రోదిస్తూ ఏమి జరుగుతుందో చూద్దాం అని కావాలనే, ఆ గ్రామ పెద్ద మనిషి కూతురిని చెయ్యి పట్టి లాగుతాడు. దానికి కారణంగా ఒంటరిగా చూసి శొంఠొడుని కొడతారు. పంచాయితీ పెడతారు. పంచాయితీలో పుల్లయ్య, బిందెమ్మ, శొంఠొడిని నిలబెట్టి నానా మాటలు కూస్తారు. శొంఠొడు ఎలైనా మట్టుబెట్టాలని పథకంతో వస్తాడు. ఆ మాటలకు కోపంతో ఎదిరించి మాట్లాడతాడు. మమ్మల్ని ఎదిరిస్తావా? అని కొట్టడానికి ముందుకు దూకే వారిని తుపాకితో కాలుస్తుంటే ప్రాణ భయంతో పరుగులు తీస్తున్నా వారిని చూస్తూ నవ్వుతూ తనకు తానుగా కాల్చుకుని ప్రాణం విడుస్తాడు.

**2.2. ఆర్థిక సంబంధ కథలు**:

ఆధునిక కాలంలో అన్ని సమస్యలకు ధనమే ప్రధాన కారణం అవుతుంది. వ్యక్తి ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా ఆలోచించడం వలన సాధారణంగా మనిషిలో వుండే ప్రేమ, కరుణ, జాలి, బంధం అనేటువంటి క్రమక్రమంగా మరుగున పడుతున్నాయి.

ప్రతి మనిషికి సమాజంలో జీవించడానికి డబ్బు అవసరం. కానీ ఆ డబ్బు సమాజంలో కొంత మంది దగ్గర మాత్రమే కేంద్రీకృతమై ఉండడం వలన ఉన్నత వర్గాల తమ అవసరాల కోసం పేదవారిని నిత్యం మానసికంగా శారీరకంగా వేధించడం జరుగుతుంది. కారల్ మార్క్స అన్నట్లు "మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే". అయితే సమాజంలో నేడు మనుషులు తమ కనీస అవసరాలు తీర్చుకోవడానికి ఎంతటి నీచమైన క్రూరమైన పనులకైనా ఒడిగడుతున్నారు. ఇలాంటివి పరిస్థితులను దృష్టిలో వుంచుకొని జయంపు కృష్ణగారు కథలు రచించారు.

**2.2.1. "ప్రాణం ఖరీదు"**:

మన దేశంలో అన్ని రంగాల్లో ముందున్నాడు మానవుడు, కాని ఎన్ని మారిన మధ్య తరగతి జీవితం మారటం లేదు. రిక్షావాడు ఎక్కిన మనిషిని దించితే త్వరగా తన జేబులోకి చిల్లర వస్తుందని, రైలు వచ్చేది, గేటు వేసేది కూడ పట్టించుకోకుండా గేటు దూరి మధ్యలో ఆగిపోతాడు.

రైలు వస్తువుంటుంది, దానిని పట్టించుకోకుండా దిగిపోతున్న వ్యక్తిని చిల్లర అడుగుతాడు. అతను యిచ్చే సమయంలో రూపాయి జారి పట్టాల మధ్యన పడుతుంది. దానిని గమనించిన బిచ్చగాడు తనకీ దక్కాలని రైలు వచ్చి వెళ్ళే లోపల తీసుకోవాలని తొందరపడి ప్రాణం విడుస్తాడు. బిచ్చగాడి ముక్కలైన శరీరావయాల మధ్య వున్న రూపాయిని తీసుకుని వెళ్తాడు మరొక అభాగ్యుడు.

**2.2.2. "చివరకు మిగిలేది"**:

పొట్ట కూటి కోసం తన శరీరాన్ని అమ్ముకుంటూ బతుకుతూ వుంటుంది రాజి. ఒకరోజు వర్షం పడి ఆగిపోయింది. అప్పటికి మూడు రోజులనుండి ఏం తినకపోవడంతో కష్టమర్స్‌ను వెతుక్కుంటూ ప్లాట్‌ఫాం దగ్గరకు వెళుతుంది. టీ నీరుకైనా సంపాదించుకోవాలనే ఆశతో అందరి వైపు చూస్తూ వుంటుంది. ఆమెను ఎవరు పట్టించుకోరు అప్పటికే అర్ధరాత్రి దాటింది. యింతకు మునుపు రాజి వైపు ఆశగా చూసేవాడు ముష్టివాడు, ఈ రోజు తనే ఆధారం అనుకుంటుంది.

ముష్టివాడి కోసం అంతా గాలిస్తుంది. బిర్జి కింద మూలన వున్న వాడిని పిలిచి అడుగుతుంది. వాడు నా దగ్గర పావలే వుందంటాడు. టీ కైనా సరిపోతుందనే ఆశతో ముష్టివాడి కోరికను తీర్చి తన ఆకలిని తీర్చుకోవడం కోసం ముందుకు నడుస్తుంది. ఆమె వెళ్ళడం గమనించిన కానిస్టేబుల్ అడ్డుపడి బలవంతంగా ఒళ్ళంతా తవిడి పైట కొంగున మూటగట్టి వున్న పావలాను తీసుకుని వెళ్తుంటే, మరొక హెడ్ కానిస్టేబుల్ వచ్చి ఈ స్టేషన్ పరిధి నాది నాకే దక్కలంటాడు. అలాగైతే యిద్దరం పంచుకుందాం అనుకుంటూ వెళ్తారు.

**2.2.3. ఆపరేషన్**:

కోటిగాడు గర్భ దరిద్రుడు. అప్పటికే పది మంది పిల్లలు. పన్నెండో కాన్పులో మళ్ళీ ఆడ పిల్ల పుట్టడం, కుటుంబ నియంత్రణ ఆపరేషన్

చేసుకుంటే గవర్నమెంట్ హాస్పిటల్లో వంద రూపాయలు యిస్తారనే ఆశతో భార్యను ఒప్పిస్తాడు.

పక్కింటి అయ్య నడిగి గింజలు అప్పు తీసుకుని హాస్పిటల్‌కు వెళ్తే అక్కడ రాసిచ్చే, మంచం పట్టిన, చిమ్మిన, వాచ్‌మెన్, నర్సులకు వారి స్థాయిల్లో పంచగా కోటిగాడికి యిచ్చిన వంద రూపాయల్లో చిల్లి గవ్వ కూడా మిగలదు, చివరకు దొంగ బండెక్కి యిల్లు చేరి, పోకపోయినా బావుణ్ణు అప్పుల్లో కూరుకుపోయేవాడిని కాదని అనుకుంటాడు కోటిగాడు.

**2.2.4. "ఈస్ట్‌మన్ కలర్ ప్రేమ"**:

మధుసూదనరావుది మధ్య తరగతి కుటుంబం. శేఖర్ బాబు వాళ్ళ వూరికి వచ్చిన సినిమాల్లో నటించే గిరిలక్ష్మిని చూసి ఆకర్షితుడై తండ్రి మాట లెక్కచేయక మదరాసు చేరుకుంటాడు. అక్కడ కొత్త కొత్త అందాలకు ఆకర్షితుడై సినిమా తీయాలని డబ్బు కోసం తండ్రికి ఉత్తరం రాస్తాడు.

ఉత్తరం అందిన వెంటనే మధుసూదనరావు పొలం అమ్మి డబ్బులు పంపిస్తాడు. కొద్ది రోజుల తరువాత సినిమా సగం పూర్తయింది. మిగిలిన సగం పూర్తవ్వాలంటే యింకా డబ్బులు కావాలంటాడు. మధుసూదనరావు బిడ్డ బాగుపడతాడని ఆశతో మిగిలిన పొలం అమ్మి డబ్బులు పంపుతాడు. సినిమా పూర్తయిన వెంటనే ఎంతో ఆనందంతో రిలీజ్ చేయడం తరువాత సినిమా ఫ్లాప్ అవుతుంది. నష్టాలను భరించలేక గిరిలక్ష్మి ఆత్మహత్య చేసుకుంటుంది. ఏమి చేయలేక కనీసం యిల్లైన మిగిలిందని తల్లిదండ్రుల దగ్గరకు చేరుతాడు.

**2.2.5. "గబ్బు సంవురు"**:

అవ్వ గుడిసెలో నాలుగు రోజుల నుండి గబ్బు సమురు లేక దీపానికి వెలుగు లేదు పసిగుడ్డుకు కూడా వెలుతురు లేదు, కూతురు మంచాన పడి వుంది. అల్లుడు తాగుబోతు ఏం పట్టించుకోడు, గబ్బు సమురు కోసం కొట్లో అడిగితే నీ దగ్గర వున్న డబ్బులకు రాదంటారు.

జనాన్ని చూసి అవ్వ అడిగింది. శివసాగర్ ఈ దేశానికి రాష్ట్రపతి వస్తున్నాడని చెప్తాడు. చూద్దామని అక్కడే వుంటుంది అవ్వ. రాష్ట్రపతి రానే వచ్చాడు, జనమంతా గోలపెడుతున్నారు, కారు అవ్వ దగ్గరకు వచ్చి ఆగింది. రాష్ట్రపతి కారు దిగి ఏమిటవ్వా అంటాడు. అవ్వ గబ్బు సమురు మాకు దొరకడం లేదయ్యా! అంటుంది. అవ్వా మేము పంపేది మీలాంటి వాళ్ళ కోసమే అంటూ వెళ్ళిపోతాడు. జరిగిన విషయం శివసాగర్ గుర్తు

చేసుకుంటూ అవ్వకు ఎలాగైనా కిరసనాయిల్ యివ్వాలని అమ్మ వారి సత్రంకు నడకతో సాగుతాడు. కొంత దూరం నడచి ఎవరో వున్నట్లు గమనించి, పరిగెత్తుతూ అవ్వ పడి వున్న దగ్గరకెళ్ళి చూస్తే అప్పటికే ప్రాణం పోయి వుంటుంది.

**2.2.6. "ఓ టెర్రరిస్ట్ కథ"**:

సమాజంలో చాటుగా బతుకుతూ అవసరమైతే ఎవరి రక్తం తాగేందుకైనా వెనుకాడడు. నాయకుడు సూర్యచంద్రరావును హత మార్చడానికి రంగా, రాజాకు ప్లాన్ చెప్తాడు గజేంద్ర.

రంగా, రాజా అనాథ శరణాలయంలో మీటింగు పూర్తయిన వెంటనే రంగా తుపాకితో కాల్చాడు గురి తప్పింది. రాజా వెంటనే బాంబు విసిరి అల్లకల్లోలం సృష్టించి బైక్‌ల మీద పారిపోవడం, మధ్యాహ్నం పుష్టిగా తిని, చేతి నిండా డబ్బుతో యిల్లు చేరుకుంటారు. రాజా భార్య ఏడుస్తూ ఎదురొచ్చి ఉదయం శరణాలయం వద్ద ఉగ్రవాద దాడిలో మన అమూల్య చనిపోయిందండి అని అంటుంది.

**2.2.7. "నేను బతకొద్దా?"**:

పుల్లయ్య బాగలేక దగ్గరలో వున్న డాక్టర్ దగ్గరకెళితే అన్ని పరీక్షలు చేసి పెద్ద చీటి రాసిస్తే తీసుకుని మందులు కొని బావిలో పడేసి వెళుతుంటాడు.

అది గమనించిన ఎదురింటి ఎల్లయ్య అడిగితే డాక్టర్ బతకాలి, మందుల షాపోడు బతకాలి, చివరిదాకా నేను బతకొద్దా? అంటాడు.

**2.3. మనోవిశ్లేషణాత్మక కథలు:**

బాల్యంలో మనసుపై వేసిన ముద్రలు కొన్ని అనుభవపూర్వకంగా ఏర్పడిన సంఘటనల రూపంలో ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగాగానీ స్థిర రూపాన్ని ధరించి వ్యక్తి మనసులో ముద్రితమవుతాయి. ఈ స్మృతులు గతానుభవస్మృతి, వర్తమాన స్మృతి రూపంలో ఉండవచ్చు. ఇది పునరావృత్తం అవుతూ అనుకూల సంఘటనలు ఆనందాన్ని, ప్రతికూల సంఘటనలు విషాదాన్ని కలుగజేస్తాయి. మనసు లోపలి పొరల్లో అవి నిబిడీకృతమై ఉంటాయి.

**2.3.1. భయం**:

సత్యం చదువుకని పట్నంకు పోవడం, ప్రేమలో పడడం, అది గమనించిన తండ్రి గౌరితో వివాహం చేసి పొలం పని చేసుకోమని చెప్పడం జరుగుతుంది.

చదువుకు వ్యవసాయానికి న్యాయం చేయలేక అటు తండ్రి, ఇటు భార్య అతనిని అసమర్థునిగా చూస్తున్నారు, తప్పించుకుని పట్నం పోదామంటే నడిస్తే రెండు మైళ్ళు, బస్సు ప్రయాణం ఆరు మైళ్ళు అది చుట్టు అవుతుందని చెరువుకు అడ్డం నడచి పోతాడు. పట్నం వెళ్ళి వస్తూ చెర్లో పామును చూడడం, స్నేహితులకు చెప్తే వారంతా వారికి తెలిసిన పుక్కిట పాము కథలు చెప్పి మరింతగా భయపెడతారు.

పట్టణం వెళ్ళడం మానేసి పిచ్చివాడిలా తిరుగుతూ వుంటూ శర్మ అనే స్నేహితుడికి చెప్తాడు. అతను అంతా విని చెప్పుడు మాటలు వినకు అని ధైర్యం చెప్తాడు. శర్మ మాటలు విని వారంతా పట్నం వెళ్ళి సెకండ్ షో సినిమా చూసి వచ్చే దారిలో ఆ విషయం గుర్తుకు వచ్చి మెల్లగా లైట్లు వేసుకుని నడుస్తుంటారు. సత్యం కాలికి ఏదో అంటుకున్నట్టుందనిపించి భయంతో పడిపోతాడు, అది గమనించి చూస్తే కాలికి మామిడి ముట్టు పొప్ప అత్తుకుని వుంటుంది.

"ఈ కథ ద్వారా భయం అంటుకుని అనే ఆలోచనలో వుంటే మానవున్ని పీడిస్తుందని నిరూపించాడు రచయిత".

**2.3.2. "యనీ బ్యూటిపుల్ గర్ల్ కెన్ రీడ్ దిస్"**:

పార్టీలంటూ వారి భర్తలు సమయం లేకుండా తిరుగుతూ వుంటారు. యింట్లో ఏమి తోచక సరదాగా గడపటానికి శశి, విజిత, విమల నెహ్రూ జులాజికల్ గార్డెన్స్‌కు వెళ్ళడం, సెలవులు కావడం వలన జన సంచారం నిండుగా వుండడం, ఆ ముగ్గురు మిరపకాయ బజ్జీలు కట్టించుకుని తిందామని గట్టు మీదకు వెళ్తారు.

విజితకు ఒక చీటి కనిపించి దానిని తీసి చూస్తే దాంట్లో "యనీ బ్యూటిపుల్ గర్ల్ కెన్ రీడ్ దిస్" అని రాసి వుంటుంది. చదివి పెళ్ళైయిపోయింది కానీ అంటుంది, మిగిలినవారు ఏమి మనం అమ్మాయిలం కాదా అందంగా లేమా! వారికి వారే అనుకుంటారు.

విజితకు అతని గురించి ఎలాగైనా తెలుసుకోవాలని, భర్త శ్రీనివాసరావుని అడుగుతుంది. అతను పార్టీ వుందంటూ వెళ్ళిపోతాడు. ఆ

ఆరాధన మూర్తిని మరిచి పోదామంటే మనసు ఒప్పుకోవడం లేదు, ఎలైనా అడ్రసుకు వెళ్ళి తలుపు తడుతుంది. శ్రీనివాసరావు తలుపు తీసి ఎదురుగా నిలబడ్డాడు. అతనిని చూసి చొక్క పట్టుకుని గుండె మీద గుద్దుతూ నేను బ్యూటిఫుల్‌గా లేనా! అంటూ ఏడుస్తుంది.

**2.4. విజ్ఞాన శాస్త్ర సంబంధ కథలు (సైన్స్ ఫిక్షన్ కథలు)**:

మానవుడు సృష్టిలో కొత్త కొత్త వింతలను, మార్పులను సైన్స్ ద్వారానే సృష్టించుకున్నాడు. అలానే ఆధునిక కాలంలో జరుగుతున్న "టెస్ట్ ట్యూబ్ బేబీ" వంటి కథలను జయంపు కృష్ణగారు చాలా చక్కగా మలిచారు.

**2.4.1. "ఓ టెస్ట్ ట్యూబ్ బాబీ కథ"**:

టెస్ట్ ట్యూబ్ బేబికి ల్యాబొరేటరీలో వున్నప్పుడు జరిగిన కెమికల్ జీవద్రవం (లైఫ్ ఫ్లూయిడ్) లోపం ఆమె వయోజన దశకు వచ్చినప్పుడు కనబడుతుంది.

జరిగిన లోపం సరిచేయడానికి ల్యాబొరేటరీలో వున్నా అమ్మాయి, అక్కడ నుండి తప్పిపోయి హోటల్లో కూర్చొని వుంటుంది. ఆ అమ్మాయి అందం చూసి, దగ్గర కూర్చొని శృంగార గుణాలను ప్రేరేపించి ఆలింగనం చేస్తాడు. ఆమె శరీరం ఉద్రిక్తమై అదుపు తప్పి అతనికి ఊపిరాడకుండా చేస్తుంది. వెంటనే డాక్టర్ వచ్చి ఇంజక్షన్ చేసి ఆ ప్రమాదం నుండి తప్పిస్తాడు.

**2.5. ఇతరాలు**:

**2.5.1. ప్రేమ మందిరం**:

చదువుకుంటున్న రోజుల్లో లక్ష్మిని, యువ శిల్పి ప్రేమించడం, కొద్ది రోజుల తరువాత లక్ష్మి చనిపోవడం జరుగుతుంది. ఆమె ప్రేమకు గుర్తుగా నమూనా గీసుకుని దానినే చూస్తూ కాలం గడుపుతుంటాడు.

ప్రేయసిని కోల్పోయిన రాజు ఆ రాజ్యంలో ఆమెకు గుర్తుగా అందమైన శిల్పాన్ని నిర్మించాలి అనుకుంటాడు. దేశ దేశాలు తిరిగి ఆ యువ శిల్పి గీసిన బొమ్మను చూసి ఇటువంటి శిల్పాన్ని నేనెక్కడ చూడలేదు దీనిని యిస్తావా అంటాడు. యువ శిల్పి నేను యివ్వలేను అంటాడు. రాజు మీరు శిల్ప నైపుణ్యం గలవారు, నమూనా నీతరం దాటితే శిథిలం అవుతుంది. నేను ఈ ప్రపంచమంతా తెలిసేలాగా శిల్పం చెక్కిస్తానని తీసుకుంటాడు.

నమూనా తన దగ్గర నుండి దూరమైన మరుసటి రోజు ప్రాణం విడుస్తాడు యువ శిల్పి.

**2.5.2. ఆడవాళ్ళు! మీరు గులాబీలు!!**:

సమాజంలో తెలియని వయస్సులో ప్రేమ ప్రయాణం ఆకర్షించి తప్పులు చేసి ఎంతో మంది శిథిలం అవుతుంటారు.

ఒక జంట ప్రేమలో మునిగి తొందరపడి చేసిన తప్పుకు డాక్టర్ (విశ్వమోహన్) దగ్గరకు వెళ్ళి అబార్షన్ చేయమంటారు. ఆ డాక్టర్ సమాధానం తెలియక మరుసటి రోజుకు వాయిదా వేసి, తన స్నేహితుడైన రాజశేఖరుతో మాట్లాడం, అతను మనం టీనేజర్స్‌ను ప్రోత్సహించకూడదు ఒకవేళ చేసిన సమస్యలను మనమే ఎదుర్కోవాలి అంటాడు.

డాక్టర్ పనిమీద వేరే ఊరు వెళ్ళడం, వారికి తెలియక రెండు, మూడు రోజులు తిరిగి డాక్టర్ లేడని వెళ్ళడం జరుగుతుంది. జిగీషను మరో డాక్టరు దగ్గరకు వెళతామంటే రానంటుంది. స్నేహితుల మాటలు విని నాటు వైద్యం చేయించుకుంటుంది. అతి రక్త స్రావం జరిగి నీరసంగా వున్నా ఆమెను ఆ ప్రేమికుడు డాక్టర్ దగ్గరకు తీసుకుని వెళ్ళినా ప్రయోజనం వుండదు. విశ్వమోహన్ తన స్నేహితుడైన డాక్టర్ రాజశేఖరుని పిలిచిన వెంటనే వచ్చి జరిగిన సన్నివేశాన్ని చూసి కుమిలిపోతాడు. చివరకు ఆ అమ్మాయి రాజశేఖరుని కూతురని తెలుస్తుంది.

**2.5.3. ఉద్యోగం కథ**:

"నేటి కాలం యువకులకు ఉద్యోగావకాశాలు లేక ఎలా దిగజారి పోయారో దానికి సమాజానికి వ్యంగ్యాస్త్రం జోడించాడు".

శక్తి సామర్థ్యాలు, అర్హత వుండి కూడా స్వతంత్ర వృత్తిని సంపాదించే క్రమంలో బుచ్చిబాబు సర్కస్ కంపెనీలో ఖాళీలు వున్నాయని తెలిసి దరఖాస్తు చేసుకుని, రాత్రంతా పడిపడి చదివి, ఇంటర్వ్యూకి వెళ్తే, మేనేజర్ అనుకోకుండా పులి చనిపోయింది, దాని వేషం మీరు వేయాలి అంటాడు.

పులి వేషంతో బోన్లో బుచ్చిబాబు, ఎదురుగా వున్నా బోనులో సింహం కనిపించింది. బుచ్చిబాబు భయంతో గజగజ వణకడం ప్రారంభించాడు. అది గమనించిన సింహం వేషంలో వున్న వ్యక్తి దగ్గరగా వచ్చి మిత్రమా భయపడకు యిద్దరం ఉద్యోగస్తులమే నువ్వు బి.ఏ., నేను ఎం.ఏ. అంటాడు.

**2.5.4. టౌన్ బస్సుల జన్మకథ**:

"మన పట్టణాల్లో టౌను బస్సులు నిద్ర లేచిన దగ్గర నుండి పడుకోబోయే వరకు సందు లేకుండా వున్న జనాలను దృష్టిలో వుంచుకుని ఆ అంశానికి హాస్య కల్పన చేశాడు రచయిత".

యమలోకంలో యమరాజు నిబంధనల ప్రకారం శిక్షలు అమలు చేయాలి. యిద్దరు భటులను నియమిస్తే వారం రోజులు, రోజుకు నాలుగు అండాల బెల్లం పూసి ఎండోలో ఆరబెట్టి చెట్టుకు కట్టి వేయాలి, శిక్ష ప్రకారం కాని ఆ మానవుడు భటులను మిత్రమా! మీ రాజ్యంలో మీరు గొడ్డు చాకిరి చేస్తున్నారు. మీకు టి.ఏ., డి.ఏ.లు వున్నాయా? ఇంక్రిమెంట్ వుందా? అని మాయ మాటలతో, నేను చెప్పేది వినండి రోజుకు నాలుగు అండాలు చొప్పున ఏడు రోజులకు ఇరవై ఎనిమిది అండాలు అవుతాయి, అవి మీరు తీసుకుని నన్ను చెట్టు కింద నిలబెట్టండి చాలు అంటాడు. వారు నిజంగా నమ్మి ఆశపడి మోసపోతారు. ఆ విషయం యమ ధర్మరాజుకు తెలిసి అడుగుతాడు. దానికి వారు ప్రభూ మా యిద్దరిని మోసం చేశాడని జరిగినదంతా చెప్తారు.

యమరాజుకు కోపం వచ్చి ఆ భటులను టౌను బస్సులు, లారీలుగా అవతరించమని శపించడం. దానికి ఆనాటి నుండి ఈనాటి వరకు నరులను మోస్తూ, వీలైనంత వరకు యాక్సిడెంట్స్ చేసి చంపుతూ వున్నారని చెప్పడం జరుగుతుంది.

**2.5.5. "కన్నీటి ముత్యాలు"**:

తండ్రి అప్పు చేసి తాగి తాగి యిల్లు గుల్ల చేసిపోయాడు. తల్లి జబ్బుచేసి మంచాన పడింది. ముత్యాలు తండ్రిగారి అప్పును వడ్డీతో సహా చెల్లించాలని, భూస్వామి యింట్లో ముత్యాలని పనిమనిషిగా పెట్టుకుంటారు.

పొలం పనికి వెళ్తే ఎవరివంతు వారు కలుపు తీసుకుని వెళ్తారు. ముత్యాలు వెనుకబడుతుంది. యిదే సమయం చూసి పొద్దు గూట్లో పడ్డాక భూస్వామి కొడుకు ముత్యాలను బలవంతం చేస్తాడు.

అది గమనించిన మురళీధర్ ముత్యాలను కాపాడి వారింట్లో దించుతాడు. మురళీధర్ బాగా చదువుకున్న వ్యక్తి. భూస్వామి యింటికి పెళ్ళి సంబంధాల కొరకు వచ్చాడు. భూస్వామి కొడుకుని ఎదిరించి అడుగుతాడు. దానికి కుమార్ బాబు దానబ్బ మాదగ్గర పెళ్ళికి బాకీ చేసి వడ్డీ యిప్పటికి వెయ్యి రూపాయిలయింది, అప్పు ఎవరు తీర్చుతారని అంటాడు.

వెట్టిచాకిరి విధానం ప్రభుత్వం రద్దు చేసింది అంటాడు మురళీధర్. తల్లి చివరి శ్వాస విడిచింది. ముత్యాలు బిక్కు బిక్కుమంటూ అంధకారంలో భయంగా పడి వుంది. మురళీధర్ గుడిసె దగ్గరకు వెళ్తే ఆకారాన్ని చూసి స్పృహ తప్పిపోతుంది ముత్యాలు.

**2.5.6. ఓ అందమైన అమ్మాయి కథ**:

ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ ముఖ్యమైన పని మీద గ్రామంలోకి రావడం, వూరికి దూరంగా వున్న బంగ్లాలో దిగడం, ఆ రోజు రాత్రి బాగా వర్షం, గాలి దెబ్బకు చంద్రశేఖరుకు నిద్ర పట్టకుండా వుంటుంది.

అందమైన అమ్మాయి తడిసి తన గదికి రావడం, తన బట్టలు యిచ్చి ఎవరంటే ఈ బంగ్లా వాచ్ మాన్ కూతురని చెప్తుంది. ఆమె అందంను పొగుడుతూ మోహిస్తాడు. కొత్తదనం శరీరానికి తగలగానే నిద్రలోకి జారిపోతాడు.

మర్నాడు వాచ్ మెన్‌ను పిలిపించి అడుగుతాడు, అతను నాకు ఒకే కూతురు వాళ్ళమ్మా నా మాట వినకుండా వయస్సు మీరిన తమ్ముడికిచ్చి యిష్టం లేని పెళ్ళి చేసిందని, ఆ బాధతో బావిలో దూకి చనిపోయింది అంటాడు. ఆ మాటకు చంద్రశేఖర్ అలానే మంచం మీద పడిపోతాడు.

**2.5.7. చామంతి**:

శ్రీరామ నవమి ఉత్సవాలకు ఆ గ్రామ పెద్దలు నాద స్వరం కచేరి పెట్టించాలని అంటారు. యూత్ లీడర్లు గోపయ్యతో ఈ సారి చామంతి కూడా రావాలని పట్టు పడ్డారు. గోపయ్య తప్పుకోలేక వాయిద్య గాళ్లతో పాటు చామంతిని కూడ తీసుకొస్తాడు.

ఆ గ్రామంలో శ్రీరామ నవమి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. వరుసగా మూడు రోజుల నుండి జరుగుతున్నాయి. చివరి రోజు శ్రీరామ కళ్యాణం, పట్టాభిషేకం జరిగాక అందరూ కలిసి ఊరేగింపు జరుపుతారు. గ్రామంలోని కుర్రకారుకు ఊరేగింపంటే మహా సరదా ఎందుకంటే వరసైన వారిని యిష్టంగా రంగు నీళ్లతో తడిపి, తాగి తూగొచ్చని వారి ఉత్సాహం.

ఊరేగింపు జరుగుతూ వుంది. కుర్రకారంతా పనిగట్టి చామంతిని పైట లాగి, నీళ్లతో చప్పగా తడిపేశారు, అది చూసి గోపుకు కోపం వచ్చి క్షమాపణ చెప్పమంటాడు. వారందరూ గోపుని కొడతారు. అతనిని రక్షించి తన తల్లికి

అప్పుజెప్పి మంచితనానికి చోటు లేదని చామంతి మిగిలిన వాయిద్య బృందం ఆ గ్రామం విడిచి వెళ్ళిపోతారు.

**2.5.8. ప్రేమకు మెట్లు ఎన్ని?**:

"ఒక గొప్ప కవి దగ్గరకు వెళ్ళే ముందు బాగా ఆలోచించి అడుగు ముందుకు వెయ్యాలి. ఈ మధ్య శరత్ బాబు "దేవదాసు" మీద ఒక కెరటం విరుచుకు పడింది – అందులో రచన వుంది, సినిమా వుంది, దానిమీద అనేక చర్చలు, విమర్శలు "తంబు" గారి ఆవేదన అన్నీను జరిగాక, మళ్లీ మనిషి మేధస్సు మధన పడుతూనే వుంటుంది. అది చైతన్యానికి ప్రతీక. అందుకే "ఆ దేవదాసు" మీద ఈ రచన అయితే శరత్‌బాబు రాసిన దేవదాసు నవల ప్రింటుకు ముందు విశ్వకవి టాగూర్‌కు రీడింగ్‌కు గాను యిచ్చివుంటే – ముగింపుపై గురుదేవ్ భావాలు ఎలా వుండేవి అన్న వారిద్దరి సాన్నిహిత్యంలో నలిగిన ఆలోచనే ఈ రచనకు ఇన్స్పిరేషన్ (పుట:85).

పార్వతి, దేవదాసు చిన్ననాటి నుండి ప్రేమికులు, కుటుంబ కలహాల వల్ల పార్వతిని పక్క గ్రామం చౌదరీ గారైన మహేంద్రకు యిచ్చి వివాహం చేస్తారు.

పార్వతి తన నుండి విడిపోయిందనే బాధతో దేవదాసు తాగి తాగి ఆరోగ్యం క్షీణించి పోయింది. చివరగా పార్వతిని చూడాలని వెళ్ళి నడవలేని స్థితిలో ఆ గ్రామ సత్రం దగ్గర పడిపోతాడు. దేవదాసు, పారుని చూడాలని మీ ఊరు వచ్చానని ఉత్తరం రాసి పంపుతాడు. అది చదివి పార్వతి పరిగెత్తుకుంటు వచ్చి, ఎలైనా బతికించాలనే తపనతో భర్త సహాయంతో కారులో కలకత్తాకు వైద్యం చేయించడానికి తీసుకుని పోతుంది.

డాక్టర్లు దేవదాసు బతకరని చెప్తారు. పార్వతి ఏడుస్తూ వాళ్ళని వేడుకుంటుంది. ఆ డాక్టర్లు టాగూర్ ఒక్కరే దీనికి సరియైన మార్గ దర్శకుడు అని కబురు పంపుతారు. టాగూర్ ఆపరేషన్ చేసి దేవదాసుకు ప్రాణం పోస్తాడు. పార్వతి మోహం ఆనందంతో నిండిపోతుంది.

**2.5.9. "నా పెళ్ళాం నాకే సొంతం!"**:

వంశీ కృష్ణ ఎక్స్‌ప్రెస్ ఎక్కి ఖాళీగా వున్నా బెర్త్ మీద కూర్చున్నాడు. ఎదురు బెర్తు మీద అమ్మాయి పక్కన వృద్ధురాలు, మరొక వ్యక్తి న్యూస్ పేపర్ చదువుకుంటున్నాడు. ఆ అమ్మాయి భంగిమల్ని గమనిస్తూ

పలకరించాలని, మ్యాగజైన్ ఆఫర్ చేశాడు. ఆమె తీసుకోవడానికి అంగీకరించలేదు.

ఆమెతో మాట్లాడాలని తపన పడడం, పేపరు చదివే వ్యక్తి గమనించి, బాబు మీకు పెళ్ళైందా? అంటాడు, వంశీ వెంటనే ఎందుకలా? ఏమి లేదు యిదే బండిలో మీ భార్య ఒంటరిగా ప్రయాణం చేస్తుంటే నేను సిగ్గు విడిచి ఆత్రంగా చూస్తే మీరు సహిస్తారా! అంటాడు. వంశీ దెబ్బకు బండి దిగి తిరిగి చూడకుండా వెళ్తాడు.

**2.5.10. "పువ్వులన్నీ పూజకే"**:

జగన్నాథ్ చదువుకుని ఉద్యోగం లేక వీధుల వెంట తిరుగుతూ దారిన పోయే ఆడ పిల్లలను ఆట పట్టిస్తూ గడుపుతుంటాడు. ఈవినింగ్ సినిమా నుంచి వస్తూ రిక్షాలో ఎక్కి వున్నా అమ్మాయిని చూసి కావాలనే తన సైకిల్‌తో గుద్ధి, కింద పడుతున్నా అమ్మాయిని పట్టుకోబోతాడు తప్పుకుని నిలబడి కోపంతో చెప్పు చూపిస్తుంది.

జగన్నాథ్‌కు కోపం వచ్చి ఎలానైనా ఈ అమ్మాయిని ఏదైనా చేయాలని, అడ్రసు తెలుసుకుని కాలేజీకి వెళుతున్నా అరుణను రోడ్డుపై తన సైకిల్‌తో గుద్ధితే, ఆ అమ్మాయి కింద పడుతుంది. చుట్టూ వున్న జనం పెద్ద గొడవ చేస్తారు. తప్పించుకుని వెళ్ళి పోతాడు.

ఇంటికి వెళ్ళి మందు మైకంతో నిద్ర పోతాడు. ఎవరో తన చెల్లిని రోడ్డు మీద గుద్దినట్టు, దెబ్బలు తగిలి, గొడవ జరుగుతూ, ఏడుస్తున్నట్టు కల వస్తుంది. ఉలిక్కిపడి నిద్ర లేస్తాడు. అమ్మ ఆ సమయంలో ఏమైందని అడుగుతుంది. ఏమి లేదని పక్కనే వున్న చెల్లిని చూసి జ్ఞానోదయం కలిగి అరుణ దగ్గరకు వెళ్ళి క్షమాపణ చెప్పుకుంటాడు జగన్నాథ్.

**2.5.11. మగవాళ్ళు! మారాలి**:

మిత్రులతో కలిసి పెళ్ళి చూపులకు బయలుదేరి సెంటర్లో బస్సు కోసం ఎదురు చూస్తుంటారు. మిత్రులు కారు, బీరు లేకుండా ఏమి పెళ్ళి చూపులంటూ హేళన చేస్తారు. వారిని టౌన్ బస్ ప్రయాణం మజా మీకు ఏమి తెలియదంటాడు సందీప్.

బస్సెక్కి అమ్మాయి వెనక జేరి బ్రేక్ వేసినప్పుడల్లా కావాలని తగులుతూ యిబ్బంది కలిగిస్తాడు. దిగవలసిన బస్సు స్టాపులో దిగి ఒకరి మోహాలు ఒకరు చూసుకుంటూ వెళ్తారు. పెళ్లి చూపుల్లో సందీప్ సభ్యతగా

కూర్చొని వున్నాడు. శైలజ డ్రింక్ తీసుకుని వస్తూ వుంటుంది. అది గమనించిన నెమలి కన్ను శైలజను ఆపి సందీప్‌ని గెట్‌అప్ అండ్ గెట్‌అవుట్ అని చదువుకుంటే సరిపోదు సంస్కారం వుండాలి అంటుంది.

**2.5.12. "ఓ పూచిన పువ్వు"**:

"కళాసాగర్ సావనీరుకు కథ రాయడమంటే బాగా ఆలోచించి రాయాలి కారణం అది మేధావుల పీఠం. అయితే ఈ మారు మామూలు కథ ధోరణి మార్చి కథ రాశాను. నామీద ప్రభావం చూపిన వారిలో మహా రచయిత శ్రీగుడిపాటి వెంకట చలంగారు ఒకరు. వారి ముద్ర నాలో వుంది. కొన్ని నెలల క్రితం వారితో నేను ఉత్తరాలు నడిపాను వారి ఆశీస్సులు నాకు లభించాయ్" (పుట:167).

ఆకుల్లోపలి నుంచి అందంగా నవ్వుతూ వున్నా పూవుకు ప్రసవ వేదనతో జన్మనిచ్చింది, జోల పాడింది, అలా ఆమని ఆహ్లాదంలో పెరుగుతూ సిగ్గుతో తన అందాన్ని లోకానికి చూపిస్తుంది. మరో నిమిషంలో పక్కన రొద చేస్తూ అంటే? తేనెటీగ నవ్వుతూ తన దగ్గరకు రావడం గమనించి, ఆకుల్లో దాక్కోవాలని చూసింది.

తేనెటీగ మంత్రం జపిస్తూ పువ్వు చుట్టూ గిరగిర తిరుగుతూ పైట లాగబోయింది. దాన్ని చూసి పూవు గిజ గిజలాడుతోంది. తన హృదయంలో ఏడుస్తుంది. అయిన వదలకుండా ఉయ్యాల ఊపినట్టు ఊపి పక్క పూవు మీదకు వెళుతుంది. పూవు కన్నీళ్ళ ద్వారా చెక్కిళ్ళను తడుపుకుంది, బాధతో తనలో భావం ఆ ఈశ్వరుని పాదాల పూజకు అర్పణ కావాలి, అదే తన ఆశ, శ్వాస. నా జీవితం వ్యర్థం కాదు, జన్మ చరితార్థం కావాలి అందుకోసమే పుట్టాను అనుకుంది. పెనుగాలికి పట్టు తప్పి కిందపడి భగవాన్‌ను పలకరిస్తూ ప్రాణం విడుస్తుంది.

**2.5.13. "ఈ వీధిలో"**:

ఉద్యోగం నిమిత్తం కోసం భార్య, భర్త పక్క గ్రామంలో కొత్తగా యింట్లో అద్దెకు వుంటూ అన్యోన్యంగా జరుగుతుంది వారి కాపురం. భర్త పగలంతా ఉద్యోగం పనిమీద బయటకు వెళ్తాడు. ఆమె ఆ సమయంలో పుస్తకాలు చదువుతూ గడుపుతుంది.

ఆమె చేసే ప్రతి పనిని గమనిస్తూ తిరుగుతుంటాడు ఒక నడి వయస్కుడు అది చూసి భర్తతో చెప్పాలనుకున్నది కానీ ఎందుకో చెప్పలేక

పోవడం, ఒంటరిగా వున్న ఆమెను ఎవరో యువకుడు యింట్లో దూరి కత్తితో భయపెడుతుంటాడు. అది గమనించి యింతలో గోడ దూకి లోనికొచ్చి ఆమెను నడి వయస్కుడు కాపాడుతాడు. అతనిని అడుగుతుంది ఆమె నీ అంత వయసున్న కూతురు యిలాగే చంపేశారమ్మ అంటాడు.

**2.5.14. ఈ దారి ఎక్కడికి?**:

రాజు, గిరి, అశోక్, వెంకట్ యూనివర్సిటీలో స్నేహితులు. ఆదివారం తాగి రోడ్డు వెమ్మట తిరుగుతూ ఏదో ఒక పిల్లను గేలి చేయాలి అనుకుంటూ తిరుగుతూ పందెం వేసుకున్నారు. రోడ్డుకు ఆవల నలుగురు అమ్మాయిలు రిక్షా ఎక్కుతూ కనిపించారు. గిరి వెళ్ళి ఒక అమ్మాయిని జడ పట్టి లాగాడు, ఆ అమ్మాయి కింద పడి తిరిగి చూసి అన్నయ్య అంటూ నిలబడుతుంది.

**2.5.15. అంకితం**:

ప్రతి కవికి ఒక ప్రేరణ అవసరం. అలానే ఈ పుస్తకం రాసేందుకు ప్రేరణ నిచ్చిన నాయికకు నేను అంకితమిచ్చాను సార్ అని ప్రిన్సిపాల్ ముందు నిజం చెప్పాడు వంశీ.

ప్రేమను తెలియజేయడానికి ప్రేమ కావ్యం రాసి అందంగా ఆమె కళ్ళను చిత్రించి పుస్తకంను అంకితం యిచ్చాడు వంశీ. దానిని చూసి ప్రిన్సిపాల్‌కు కంప్లయింట్ యిస్తుంది ఆ అమ్మాయి. వంశీ ప్రిన్సిపాల్ దగ్గరకు వెళ్ళి ప్రతి కవికి ఒక ప్రేరణ అవసరం, అలానే ఈ పుస్తకం రాశానంటారు, కానీ ప్రిన్సిపాల్ క్షమాపణ పత్రం రాయమంటాడు.

ప్రతిమ దగ్గరకు వెళ్ళి అవసరం అయితే ఈ కాలేజి వదిలేస్తాను నేను ప్రేమిస్తున్నానని నిజం చెప్పాను. క్షమాపణ పత్రం రాయను అంటాడు. వంశీ ప్రేమను అర్థం చేసుకుని ప్రతిమ తన ప్రేమను అంకితం చేస్తుంది.

**2.5.16. ఈ సమాజం చిగిర్చేదెప్పుడు?**:

గ్రామాల్లో అధికారం వున్నా పెద్ద కామాంధులు చిన్న కులాల వారిపై ఎలా పెత్తనాలు చెలాయించి బలి తీసుకొంటున్నారో విష్ణు, శారదల ద్వారా తెలుస్తుంది.

ఉద్యోగ రీత్యా విష్ణు, శారద ప్రేమించి పెళ్ళి చేసుకుని మరొక గ్రామానికి వెళ్ళడం, ప్రెసిడెంట్ గారి కుమారుడు విష్ణు లేని సమయం చూసి శారదను బలవంతం చేయాడానికి ప్రయత్నిస్తే ఎదిరించి పోరాడుతుంది. విష్ణుకు

విషయం తెలిసి ప్రెసిడెంట్ గారెని అడిగితే కొడుకుని వెంటేసుకుని వస్తాడు.

ఆ గ్రామంలో వీరికి సహాయం చేసే సాయి మీద కంప్లయింట్ యిచ్చి హాస్టల్ నుండి తరిమేస్తారు. మాలాంటి పెద్దలు ఏమి చేసిన మీ లాంటి వారు పడుండాలి అంటాడు ప్రెసిడెంట్. శారదను ఎలాగైనా నాశనం చేయాలని విష్ణును కరెంట్ లైను బాగు చేయడానికి పంపి పని చేస్తుంటే కరెంట్ వదిలి చంపేస్తారు. అది తెలిసి శారదను ఏమైనా చేస్తారని సాయి యింటికి వెళ్తాడు. అక్కడ చివర దశలో వుంటుంది శారద, సాయిని చూసి రెండు సార్లు నా శీలం కాపాడింది నువ్వే నీ ఋణం ఈ జన్మలో తీర్చుకోలేను అంటూ కన్ను మూస్తుంది.

**2.5.17. "ప్రేమ పూజ"**:

జ్యోత్స్నను వర్మ ఎంతో యిష్టంతో పెళ్లి చేసుకుంటాడు. వర్మ సైంటిస్టు కావడం చేత కాపురం ఢిల్లీలో పెట్టడం, గవర్నమెంట్ కొత్త జెనెటిక్ కోడ్‌ను కనుక్కోవడం కోసం పరదేశానికి పంపడం జరుగుతుంది. జ్యోత్స్నకు ఒంటరిగా ఏమి తోచక తెలుగువారని పక్కింటికి వెళ్ళి లక్ష్మి, భానుమూర్తుల మమకారాలను చూసి ఎంతో మురిసిపోయేది. కొద్దికాలం తరువాత లక్ష్మి చనిపోవడం, భానుమూర్తితో జ్యోత్స్న ప్రేమలో పడుతుంది.

వర్మ సైంటిస్టుగా కొత్త జెనెటిక్ కోడ్‌ను కనుగొని, అక్కడ జరిగిన విషయాలన్ని జ్యోత్స్నతో చెప్పాలని ఆనందంతో యిల్లు చేరుకుంటాడు. జ్యోత్స్న భానుమూర్తుల ప్రణయ సన్నివేశాన్ని చూసి నిశ్చేష్టుడై భరించలేక అక్కడే కొద్ది సేపు కూర్చుంటాడు. తరువాత జ్యోత్స్న వచ్చి ధైర్యంగా జరిగిన విషయం చెప్తుంది. వర్మ కనీసం పల్లెత్తు మాట కూడ అనలేదు, నాకు కొన్ని పనులున్నాయి మరో మూడు రోజుల్లో వస్తాను, నీకు ఎలా యిష్టమైతే అలానే చెయ్యి అని వర్మ వెళ్ళిపోతాడు. మూడు రోజుల తరువాత యిల్లు చేరుకుంటాడు. జ్యోత్స్న ఎంతో ఆనందంతో పలకరించి, స్నానం చేసి రండని పంపి, తను విషం తాగి చనిపోతుంది. వర్మ వచ్చి చూసి బాధతో కుమిలిపోతాడు.

***

# అధ్యాయం – 3
# జయంపు కృష్ణ కథలు – విశ్లేషణ

## 3.1. వస్తువు:

"వస్తువుని ఆంగ్లంలో "context" అంటారు. ఒకానొక దృగ్విషయంలో ప్రత్యేకంగా, నియమబద్ధంగా వున్న మూలకాల క్రమ విధానాల మొత్తమే వస్తువు, మనిషి, మానవ సంబంధాలు, సామాజిక జీవితం, దానిలోని సమస్త వైరుధ్యాలు వీటన్నింటి యొక్క కళాత్మక ప్రతిఫలం సాహిత్యంలో వస్తువు అవుతుంది" (స్వాతంత్ర్యానంతర తెలుగు కవిత – శరత్ జ్యోత్స్నారాణి:2009:25).

"కథా వస్తువు రచయిత జీవితంలోనుంచి కానీ లేదా రచయితకు తెలిసిన ఇతరుల జీవితంలో నుంచి కానీ పుట్టవచ్చు" (వెంకటసుబ్బయ్య, వల్లంపాటి:1995:21).

"రచయిత తానెన్నుకొన్న వస్తువులోనుంచి ఒక ప్రణాళికను రూపొందించుకొని, తదనుసారంగా వివిధ అంశాలను పొందుపరచి కథా శరీరానికొక సౌష్టవం, సౌందర్యం సంతరించడమే వస్తు విన్యాస శిల్పం" (దక్షిణామూర్తి, పోరంకి:2009:307).

ముడి సరుకు ఒక వస్తువుగా మారడంలో జరిగిన పరిణామం వస్తు విన్యాస శిల్పంలో కనిపిస్తుంది. దీని ద్వారా మనం ముడి సరుకును అంచనా వేయాలంటే ఖచ్చితంగా వస్తువు లోతుల్ని దాని ఫలితంగా అవసరాన్ని గుర్తించాలి. అప్పుడే ముడి సరుకు ఎలా వున్నది? ఏ విధంగా రూపొందింది అనేది అర్థమవుతుంది.

జయంపు కృష్ణగారి కథా సంపుటంలో "నంది వర్ధనం" కథలో లలితకు జీవితంలో ఎన్ని కష్టాలొచ్చిన ఎదుర్కొని తనకు తానుగా సమాజంలో నిలబడుతుంది. ఈ సమస్య పరిష్కారం కథలో ఏ విధంగా ప్రతిబించింది అనేది "వస్తువు" అవుతుంది. కథా లక్ష్యానికి అనుగుణంగా రచయిత కథలో లలిత శోభనం నాటి రాత్రి భర్త తాగుడు, తిరుగుడు అలవాట్లను గమనించి దగ్గరకు రానించదు, హస్తకళా నైపుణ్యంతో జాతీయ గౌరవం పొందుతుంది. భర్త చనిపోయినా ఇటు తండ్రిని అటు అత్తమామలను సర్ది చెప్పి తనకు జీవితంలో తోడు కోసం తనను ప్రేమించే వ్యక్తికి దగ్గరవుతుంది.

సైన్స్ సంబంధించిన టెస్ట్ ట్యూబ్ బేబీ ప్రయోగంలో లేబొరేటరీ డిష్‌లోని ఫ్లూయిడ్‌లో బేబీ ఎనిమిది కణాల స్థితిలో వున్నప్పుడు ఆ ఫ్లూయిడ్‌లో పొరపాటు జరిగినప్పుడు జరిగే లోపాలు, ప్రేమకు పేదవాడైనా చక్రవర్తి అయినా వారి మధ్య వుండేది ప్రేమించే హృదయం ఒకటేనని, తెలిసి తెలియని వయస్సుల్లో ప్రేమ అనే దానికి ఆకర్షణకు లోనై తన జీవితాలకు సరియైన అవగాహన లేక నూరేళ్ళ జీవితం సగం సగంగా ముగుస్తుంది.

పట్నాల్లో హోటల్లో మిగిలిన అన్నాన్ని రంగులు వేసి అమ్మడం, పల్లెల్లో శ్రీరాముని ఉత్సవాలు జరుగుతూ వున్న సమయంలో ఎలా వుంటుంది. తల్లిదండ్రులు చేసిన అప్పులు తీర్చకుండా చనిపోతే వయస్సులో వున్న ఆడపిల్లలను డబ్బున్న మారాజులు చిత్రహింసలు పెట్టడం. రైల్వే స్టేషన్ దాపులో పొట్ట కూటి కోసం రాత్రిపూట పడుపు వృత్తి సాగించే స్త్రీల మీద పోలీసులు దోపిడి చేయడం, కుటుంబ నియంత్రణ కోసం హాస్పిటల్‌కు వెళితే అక్కడ జరిగే అక్రమాలను మానవ సంబంధాలు మొదలైన విభిన్న అంశాలతో కూడిన వస్తువులను స్వీకరించి కథలుగా తీర్చిదిద్దారు. వీటిలో దేనికదే ప్రత్యేకతను సంతరించుకొని ఉన్నాయి.

**3.2. పాత్ర చిత్రణ**:

కథను సమర్థవంతంగా నడిపించడానికి రచయితకు పాత్రలను కల్పించవలసి వస్తుంది. కథలోని పాత్రలన్నీ రచయిత ఆలోచనలకు లోబడి మెదులుతాయి. వస్తువు స్వభావాన్ని బట్టి లేదా రచయిత మనోభావాలను బట్టి అనుగుణమైన పాత్రలు మలచడం జరుగుతుంది.

"కథలోని రెండవ అంశం పాత్రలు, కథను నడిపించేవారు, కథా వస్తువును భరించేవారు, కథాంశాన్ని సూచించేవారు పాత్రలు" (వెంకట సుబ్బయ్య, వల్లంపాటి:1995:24).

"పాత్ర చిత్రణ అంటే ఒక పాత్ర యొక్క జీవితంలో ఒక హఠాత్పరివర్తనం సంక్షిప్తంగానూ, నాటకీయంగానూ చెక్కడం చెప్పడం" జేమ్స్ జాయిస్ అభిప్రాయం అని ఇంగువల్లి సుబ్బలక్ష్మిగారు తెలియజేశారు" (సుబ్బలక్ష్మి, ఇంగువల్లి:2002:67).

పై విధమైన పాత్ర చిత్రణలో రచయిత చూపించే నైపుణ్యమే పాత్ర చిత్రణా శిల్పం. ఒక పాత్రను సంక్షిప్తంగా, సహజంగా నాటకీయంగా తీర్చిదిద్దడమే పాత్ర చిత్రణా శిల్పం.

"పాత్ర చిత్రణా శిల్పం గురించి జి. ఆంజనేయులు గారు యిలా అభిప్రాయపడ్డారు. తెలివి, చాకచక్యం, చొరవ, చురుకుదనం, సాత్విక, రాజస, తామస గుణాలు, హృదయ సౌందర్యం, తిరుగులేని తెగువ మొదలైన లక్షణాలు ఆయా పాత్రల్లో తీరు తీరులుగా వ్యక్తమవుతూ ఉంటాయి. చైతన్యంతో జీవిస్తూ ఉంటాయి. ఈ మాదిరి రూపకల్పనా శిల్ప సామర్థ్యం వెల్లడవుతూ ఉంటుంది. కాబట్టి పాత్ర చిత్రణ అనేది కూడా "శిల్పం"లో భాగమవుతుంది" (ఆంజనేయులు, గుడుగుండ్ల:2009:75).

"జయంపు కృష్ణ కథల" సంపుటిలో ముప్పై రెండు కథలున్నాయి. మన చుట్టూ వున్న సమాజంలో జరుగుతున్న ప్రజల జీవితాలని రచయిత ఎంతో సహజంగా చిత్రించాడు. "నంది వర్ధనం" కథలో తులసి హస్తకళా నైపుణ్యంతో జాతీయ గుర్తింపు పొందడం, భర్తను ఎదిరించి తనకి తానుగా సమాజంలో నిలబడుతుంది. "చావు నీకెప్పుడు చావు"లో కుటుంబ జీవనం కోసం శివుడు శవాలు అమ్ముతూ హోటల్లో మిగిలివున్న అన్నం తిని, తాగుడికి బానిసై చివరకు తన తల్లి శవం దగ్గర డబ్బులు తీసుకున్నంత పనికి పాల్పడుతాడు. "భయం" కథలో సత్యం పాముకు భయపడి, స్నేహితులు చెప్పిన మాటలు విని, నడిచే క్రమంలో మామిడి ముట్టి కరుచుకుని వుంటే దానికి భయపడి పడిపోతాడు. ఈ పాత్ర ద్వారా జీవితంలో భయపడితే ఏమి సాధించలేమని స్పష్టంగా తెలుస్తుంది.

"ప్రేమకు మెట్లు ఎన్ని?" కథలో పార్వతి చిన్ననాటి ప్రేమికుడు దేవదాసు తనని చూడాలని చివర దశలో వాళ్ళ ఊరు వెళ్ళడం, అది తెలిసి కలకత్తాలో వైద్యం చేయించి దేవదాసును బతికిస్తుంది. "దుంప రాష్ట్రం" లో సొంబొడు అక్కని ఆ గ్రామ పెద్దల కొడుకులు పాడుచేసి చంపితే దానికి ప్రతీకారంగా ఆ గ్రామ పెద్దలను ఎదిరించి వారిని చంపే వరకు నిద్రపోలేదు. "చివరకు మిగిలేది" లో రాజి పొట్ట కూటి కోసం రైల్వే స్టేషన్ దాపుల్లో రాత్రిపూట పడుపు వృత్తి సాగించి బతుకుతుంది. "పువ్వులన్నీ పూజకీ" లో జగన్నాథ్ లాంటి వాళ్ళకు అమ్మాయిలను ఏడిపించి సరదాగా

గడుపుతుంటాడు. ఒకరోజు కలలో వాళ్ళ చెల్లిని అలాగే ఏడిపించినట్లు కల రావడం, వెంటనే వెళ్ళి ఆ అమ్మాయికి సారీ చెప్తాడు.

"ఓ పూచిన పువ్వు" ఈ కథలో పువ్వు స్త్రీకి ప్రతీక. ఒక ఉషోదయాన పుట్టడం, క్రమంగా యవ్వనాన్ని పొందడం, పురుషం (తుమ్మెద) ఆకర్షణకు లోనుకావడం, మరొక జీవిని ఈ లోకంలోకి తీసుకురావడం. ఒకనాడు తనకున్న అందచందాలను, ఆకర్షణను పోగొట్టుకోవడం, ఈ సృష్టి ఉత్సవంలో తన బాధ్యతను నిర్వహించిన సంతృప్తితో "తన బాల్యం, యవ్వనం, బలం, సంతోషం, ప్రేమ మాతృత్వం" మృత్యువుకు అప్పగించడం – ఇవి ప్రతీక రూపంలో స్త్రీ జీవితంలోని ముఖ్య ఘట్టాలను చూయించారు.

ఈ విధంగా విభిన్నమైన పాత్రలు, వాళ్ళ మనస్తత్వాలు ఈ కథల్లో చోటు చేసుకున్నాయి. రచయిత ఈ పాత్రల్ని సహజంగా తీర్చి దిద్దడం, సంక్షిప్తంగా వర్ణించడం కనిపిస్తుంది.

**3.3. కథా కథనం**:

కథా కథన శిల్పం అంటే ఏమిటో ఈ కింది నిర్వచనాలను బట్టి అర్థం చేసుకోవచ్చును. అనేక విషయాలను, సంఘటనలను కార్య కారణ సంబంధం ఉండేట్టుగా చూసుకొని యిమిడించడమే దీంట్లో ముఖ్యమైనది. ఈ సందర్భంగా రచయిత సూచించే విషయాలు ప్రత్యక్షంగా (వాచ్యంగా) ఉంటాయి. కొన్ని చోట్ల పరోక్షంగా, వ్యంగ్యంగా (ధనాత్మకంగా) వుంటాయి. కథలో మెలికలు పెట్టి రచించడం కూడా తగిన విధంగా ఔచిత్యంతో వుంటేనే, అది చక్కని శిల్పం అవుతుందంటారు. ఇలాంటి కథల్లో అర్థం వెంటనే స్ఫురించని పదాలను వాడడం (ప్రసన్నత) అనేది లేకపోతే అది శిల్ప భంగానికి కారణమవుతుంది. ఇలా కథలోని మెలికలన్నీ కూడా వెంటనే అర్థాలు స్ఫురించే పదాల ద్వారా చెబుతూ, ఒకే విషయాన్ని స్ఫురింపచేస్తూ రాయడమే శిల్పం.

పై నిర్వచనాన్ని బట్టి కథలో అనేక ఇతర విషయాలను ప్రస్తావిస్తూనే కథను ఏక సూత్రంలో నడిపించడమే కథా కథన శిల్పం అని చెప్పవచ్చు. అనేక రకాల పూలతో దండ కట్టబడినా మధ్యలో దారం ఒక్కటే వున్నట్లు, కథలో అనేక పాత్రలు, సంఘటనలు ఉన్నప్పటికీ వస్తు నిర్వహణ ఏక సూత్రంలో నడవడమే కథా కథన శిల్పం. "జయంపు కృష్ణ కథలు"

సంపుటంలో యిలాంటి కథా కథన శిల్పం కనిపిస్తుంది. “నంది వర్ధనం”, “ప్రాణం ఖరీదు”, “కన్నీటి ముత్యాలు”, “దుంప రాష్ట్రం”, “గబ్బు సవురు”, “ఈ సమాజం చిగిర్చిదెప్పుడు”. కథల్లో మానవుని జీవన స్థితిగతులను, కష్టసుఖాలను, గ్రామ పెద్దల అధికారాలను చిత్రించబడ్డాయి.

**3.3.1. “దృష్టి కోణం”**:

కథా కథనంలో దృష్టి కోణం ప్రధానమైనది. కథను రచయిత ఏ దృష్టిలో రచన చేస్తున్నాడో తెలియజేసేదే దృష్టి కోణం అంటారు. దీని గురించి కింది వివరణ సమంజసంగా కనిపిస్తుంది. “పాఠకుని ప్రతిస్పందన రచయిత అభిప్రాయానికి అనుకూలంగా దిద్దుకోవటానికి దోహదం చేసే రెండంశాలలో మొదటిది దృష్టి కోణం రెండవది కంఠ స్వరం. కథ ఎవరు చెప్పారన్న దాన్ని బట్టి దృష్టి కోణం మూడు రకాలుగా వుంటుంది. అవి:

1. ప్రథమ పురుష
2. ఉత్తమ పురుష
3. నాటకీయ దృష్టి కోణాలు.

ప్రథమ పురుషలో రచయిత స్వయంగా తానే కథను చెప్తాడు. ఉత్తమ పురుషలో రచయిత కాక మరొకరు సాధారణంగా కథలో నేను అనే ఒక పాత్ర కథ చెప్తుంది. నాటకీయ దృష్టి కోణంలో కథను ఎవరు చెప్పరు, పాత్రలే తమ సంభాషణలలో కథను నడిపిస్తాడు (రాజారాం, మధురాంతకం, సింగమనేని నారాయణ:1998). పై అభిప్రాయాన్ని బట్టి రచయిత కథను చెప్పే తీరు లేదా వారి దృష్టి కోణం అవుతుందని తెలుస్తుంది.

కథల్లో సాధారణంగా ప్రథమ పురుష దృష్టికోణం ఎక్కువగా కనిపిస్తుంది. సంభాషణాత్మకంగా పాత్రలను తీర్చిదిద్దడం. శ్రీపాద వారి కథల్లో ఎక్కువగా జయంపు కృష్ణగారి కథల్లో ప్రథమ పురుష దృష్టి కోణంలో కథను చెప్తాడు. అయితే అక్కడక్కడ సంభాషణల్లో మాత్రం పాత్రలు నాటకీయంగా ప్రవర్తిస్తాయి. “జయంపు కృష్ణ కథలు” సంపుటిలో ప్రథమ పురుష దృష్టి కోణం కనిపిస్తుంది.

**3.3.1. (అ). ప్రథమ పురుష కథా కథనం**:

“రచయిత కథలోని అన్ని సంఘటనలను సాక్షి అంటే కథ జరిగే అన్ని స్థలాల్లోను తాను వున్నట్టుగా, పాత్రలు మాటల్ని వింటున్నట్టుగా ఊహించుకుంటాడు. అంతే కాదు పాత్రలు ఆలోచనల్ని తాను

ఊహించగలడు. పాత్రల భావోద్రేకాలను గురించి మనకు చెప్పగలడు కథకుడు పాత్రలను అతడు, ఆమె, వాళ్ళు అని ప్రథమ పురుషలో సంబోధిస్తూ ఉండడం చేత ఈ దృష్టి కోణాన్ని ప్రథమ పురుష దృష్టికోణం అంటారు" (వెంకటసుబ్బయ్య, వల్లంపాటి:1995:39).

"కథలో ప్రత్యక్ష ప్రమేయం లేకుండా కేవలం సాక్షిభూతుడుగా నిల్చి కథకుడు చెప్పేది ప్రథమ పురుష కథనం. ఇందులో వివిధ పాత్రలను ప్రస్తావించే సందర్భంలో కథకుడు, ఆయా పాత్రలను పేర్లతో చెప్పడం కాని, అతడు, ఆమె, వాళ్ళు మొదలైన సర్వనామాలతో చెప్పడం కాని జరుగుతుంది" (దక్షిణామూర్తి, పోరంకి:2009:282).

ఇందులో కథకుడు కథలోని పాత్రలను లేదా సంఘటనలకు సంబంధించిన తనకు తెలిసిన విషయాలను ఎవరికో (పాఠకులకు) చెప్పుతున్నట్లుగా ఉంటుంది. అతడు, ఆమె, అది వంటి సర్వనామ పదాలను ఉపయోగించి చెప్పే ఈ కథనానికి సాక్షిగా రచయిత కనిపిస్తాడు. కథకుడు తాను చెప్తుతున్న విషయాలు తనవిగాక, వేరొకరికి సంబంధించినవిగా చెప్పడమే ప్రథమ పురుష కథనం.

"జయంపు కృష్ణ కథలు" కథా సంపుటిలోని కథల్లో ఎక్కువగా ప్రథమ పురుషలో సాగిన కథలు నంది వర్ధనం, ఓ టెస్ట్ ట్యూబ్ బేబీ కథ, ఆడవాళ్ళు! మీరు గులాబీలు, చావు నీకెప్పుడు చావు?, భయం, ఉద్యోగం కథ, టౌన్ బస్సుల జన్మకథ, ప్రేమో నీకు జోహారు, ఓ అందమైన అమ్మాయి కథ, చామంతి, కన్నీటి ముత్యాలు, ప్రేమకు మెట్లు ఎన్ని?, దుంపరాష్ట్రం, చివరకు మిగిలేది, ఆపరేషన్, ప్రేమ పూజ, నా పెళ్ళాం నాకే సొంతం, పువ్వులన్నీ పూజకే, ముక్కుపుడక, మగవాళ్ళు మారాలి, ఈస్ట్మన్ కలర్ ప్రేమ, యనీ బ్యూటిపుల్ గర్ల్ కెన్ రీడ్ దిస్, ఓ పూచిన పువ్వు, గబ్బుసవురు, నేను బతకొద్దా!, ఈ వీధిలో, ఓ టెర్రరిస్ట్ కథ, ఈ దారి ఎక్కడికి?, అంకితం, ఈ సమాజం చిగిర్చేదెప్పుడు? కథలన్నీ ఈ కోణానికి చెందినవి.

ఉదాహరణకు "చివరకు మిగిలేది" కథను చూస్తే రాజి ఆమె పడుపు వృత్తి చేస్తూ జీవనం గడుపుతుంది. రైల్వే స్టేషన్ దాపుల్లో తన వృత్తిని చేసుకుంటుంది. రెండు మూడు రోజులు బేరాలు లేకపోవడం, ఆకలితో టీ కైనా డబ్బులు వస్తే చాలని స్టేషన్ మొత్తం గాలిస్తుంది. ఎవరు ఆ పూట రాకపోవడంతో, ముందు రోజుల్లో ఆమె వైపు ఆత్రంగా చూసే కుష్టు రోగి

గుర్తొచ్చి అతని దగ్గరకెళ్ళి వృత్తిని నిర్వహిస్తే పావలా వుందంటాడు. టీనీరు తాగుదామని తీసుకుని వెళ్తున్న రాజిని చూసి కానిస్టేబుల్ ఆ పావలాను బలవంతంగా లాక్కొని వెళ్తాడు.

"దేశ దేశాలలో నాయకులకు వచ్చే అనేక జటిల సమస్యల కంటే ఈ ఆకలి సమస్య అతి క్లిష్టమైంది రాజికి. ఈ కథలోని ప్రధాన పాత్ర రాజికు, పోలీసులకు మధ్య వున్న చిక్కు ముడిని ప్రథమ పురుష కథనంలో నడిపారు జయంపు కృష్ణగారు" (జయంపు కృష్ణ కథలు:పుట:112).

**3.3.1. (ఆ). "ఉత్తమ పురుష కథా కథనం"**:

"కథలో పాత్ర అయినవాడు తన ఉనికి తెలిసేటట్లుగా చెప్పే కథనం ఉత్తమ పురుష కథనం. దీంట్లో తరచుగా నేను, మేము అన్న ప్రస్తావన సాగుతూ వుంటుంది. ఆ పాత్ర భావాలు అతని మాటల్లోనే వెలువడుతూ వుంటాయి" (దక్షిణామూర్తి, పోరంకి:2009:28).

"ఉత్తమ పురుష దృష్టికోణం దీన్ని ఇంగ్లీషులో (ఫస్ట్ పర్సన్ పాయింట్ ఆఫ్ వ్యూ) అంటారు. ఈ కథనంలో రచయిత తానే కథను చెప్పడు. అంటే రచయిత కథకుడు కాడు. రచయిత కథను చెప్పడానికి ఒక కథకుణ్ణి సృష్టించుకుంటాడు. అతడు సాధారణంగా ఆ కథలోని ముఖ్యమైన పాత్రగా ఉంటాడు" (వెంకట సుబ్బయ్య, వల్లంపాటి:1995:168).

"కథను పాత్ర ద్వారా చెప్పించినప్పుడు ఆ పాత్ర ఆ కథలో ముఖ్య పాత్ర అవడం కానీ, లేక అది తన కథే కావడం జరుగుతుంది. అప్పుడు ఆ పాత్ర "నేను" అంటూ దిగుతుంది రంగంలోకి అటువంటి కథలను ఉత్తమ పురుష కథలనవచ్చు" (సుబ్బారావు, వావిలాల:1913:168).

రచయిత తాను చెప్పదలచుకున్న విషయాలు తన రచనలోని పాత్రల సొంత అనుభవాలుగా చెప్పించటమే ఉత్తమ పురుష కథనంగా చెప్పవచ్చును. నేను, మేము వంటి పదాల ద్వారా ఉత్తమ పురుష నడుస్తుంది. "జయంపు కృష్ణ కథలు" సంపుటంలో ప్రేమ మందిరం, ప్రాణం ఖరీదు ఉత్తమ పురుష కథనంలో నడిచాయి. ఉదాహరణకు "ప్రాణం ఖరీదు" కథలో రైల్వే గేటు దగ్గర జరిగినది తాను అక్కడే వుండి చూసినట్టు మన కంటికి కట్టినట్టు చిత్రం చూపాడు. కళ్ళు తెరిచే లోపల ఆ బాలుని శరీరం ముక్కలైపోయి పడి వుంది. రక్తంతో చెయ్యి తెగి దూరంగా పడి వుంది. అందులో రూపాయను చూసి చిద్విలాసంగా నవ్వుతూ, రౌడీ సాయి అది

మాత్రమే తీసుకుని ఏమి జరగనట్టు వెళ్ళి పోవడం చూశానంటూ ఉత్తమ పురుషలో కథను చెప్పారు.

పాత్రల అనుభూతులను తమ అనుభూతులతో సరి పోల్చుకోవడం పాఠకుల్లో కనిపిస్తుంది. కావున పాఠకులకు చేర్చాలనుకున్న కథ అంతిమ లక్ష్యం నెరవేర్చడానికి ఉత్తమ పురుష కథనం తోడ్పడుతుంది.

**3.4. సంఘటన ఘటన**:

"కథా శరీరంలో ఆకర్షణకు కేంద్రంగా భాసించేది బాహ్యంతర స్థితులను ప్రభావితం చేసేది. వాటిలో మార్పు తెచ్చేది, కథా గమనాన్ని మలుపు తిప్పేది సంఘటన" (దక్షిణామూర్తి, పోరంకి:1998:35) అని పోరంకి దక్షిణామూర్తి గారి అభిప్రాయం. అంటే కథా నిర్వహణలో ఏదైనా రెండు సన్నివేశాల మధ్య ఉండే మలుపును సంఘటనగా చెప్పవచ్చు. ఇది హఠాత్తుగా జరిగే ఒకానొక సన్నివేశం. ఒక్క మాటలో చెప్పాలంటే రెండు తరాల మధ్య కట్టబడిన వారధిలాంటిది సంఘటనా శిల్పం ఒక ఘటన నుంచి మరొక ఘటనలోకి తీసుకువెళ్లడమే ఇందులోని శిల్పం.

"కథ కాలక్రమంలో ఉన్న సంఘటనల వరసైతే కథ సంవిధానం కథ యొక్క పథకం. కథలోని సంఘటనల మధ్య ఉన్న సంబంధాన్నే కార్యాచరణ సంబంధాన్నీ సంవిధానం తెలియజేస్తుంది. ఏ సంఘటనకు కారణం ఏ సంఘటనో తెలియజేయడమే కథా సంవిధానం యొక్క ఉద్దేశం, లేదా ప్రయోజనం. సంవిధానం తర్కబద్ధంగా లేకపోతే కథాంశానికి అర్థస్ఫూర్తి వుండదు" (వెంకట సుబ్బయ్య, వల్లంపాటి:1995:23).

పై మాటల్ని బట్టి కథ కొనసాగింపులో ఒక ఘటనకు మరొక ఘటనతో గల కార్యకారణ సంబంధాన్ని తెలియజేస్తూ ఒక తీగలాగా సాగే కథ చాతుర్యమే సంఘటన ఘటనా శిల్పం.

"దుంప రాష్ట్రం" కథలో సొంఠోడు అక్క లవంగిని ఆ గ్రామ పెద్ద మనుషుల కుమారులు పాడుచేసి చంపడం తెలిసి తండ్రి ఏమి చేయలేక బాధతో నీరసించిపోతాడు. శొంఠోడు కామాంధులకు బుద్ధి చెప్పాలనే ఆలోచనే సంఘటన కథనంతటిని మలుపు తిప్పింది. అదే విధంగా "నంది వర్ధనం" కథలో శోభనం నాటి రాత్రి తులసి చెడు అలవాట్లను తెలుసుకుని భర్తను దగ్గరకు రానివ్వదు ఈ సంఘటన కథ మొత్తాన్ని మలుపు తిప్పింది. "ప్రేమ మందిరం" కథలో యువశిల్పి లక్ష్మిని చదువుకునే రోజుల్లో

ప్రేమించడం కొద్ది రోజుల తరువాత ఆమె చనిపోవడం, ఈ సంఘటన గుర్తై నమూనా గుర్తుగా గీసుకుని చూస్తూ కాలం గడపుతుంటాడు. ఆ నమూనాను రాజు తీసుకుని వెళ్తే సంఘటన గుర్తై ప్రాణం విడుస్తాడు.

**3.5. సంఘర్షణోత్పాదక:**

సంఘర్షణోత్పాదన అనేది కథా శిల్పంలో ఒక భాగం దీని గురించి దక్షిణామూర్తిగారు ఈ విధంగా చెప్పారు. పాత్రల మనస్సుల్లోగాని, బయటగాని, పాత్రకు, ప్రకృతి మధ్యగా సంఘర్షణను సార్థకంగా ఉత్పాదన చేయడమన్నది ఒక శిల్పం. దీనికి తోడ్పడేవి సంఘటనలు కావచ్చు. పాత్రల ఆలోచనలు కావచ్చు (దక్షిణామూర్తి, పోరంకి:2009:313). దీన్ని బట్టి ఒక పాత్ర మనస్సులో సంఘర్షణ పుట్టడానికి గల కారణాలని సార్థకంగా, అంటే దానికి తగిన విధంగా తెలియజేయడాన్ని సంఘర్షణోత్పాదక శిల్పం అనవచ్చు. అలంకార శాస్త్రంలో చెప్పినట్లు పాఠకుని మనస్సులో రసం జనించాలంటే దానికి తగిన ఆలంబన, ఉద్దీపన, విభావాలు అవసరం అవుతాయి. ఈ ఆలంబన, ఉద్దీపనలు సార్థకంగా ఉన్నప్పుడు రస నిర్వహణ సమగ్రంగా సాగుతుంది. అలానే కథలోను ఒక సంఘర్షణ పుట్టడానికి గల కారణాన్ని హేతుబద్ధంగా కార్య కారణ సంబంధంతో తీర్చిదిద్దడమే సంఘర్షణోత్పాదక శిల్పం.

"మంచి కథకు మూడవ లక్షణం సంఘర్షణ. సంఘర్షణ అనేక రకాలుగా వుండవచ్చు. ఇద్దరు వ్యక్తుల మధ్య, ఒకే వ్యక్తిలోని రెండు అంశాల మధ్య రెండు భావాల మధ్య, రెండు వర్గాల మధ్య, రెండు సిద్ధాంతాల మధ్య, రెండు జీవిత దృక్పథాల మధ్య యిలా ఎన్నిటి మధ్యనైనా ఉండవచ్చు. అంతే కాకుండా ఈ సంఘర్షణ భౌతికంగా కానీ, మానసికంగా కానీ వుండవచ్చు" (వెంకట సుబ్బయ్య, వల్లంపాటి:1995:15).

ఏదైనా రెండు విషయాలను గురించి ఆలోచించేటప్పుడు, ఏవైనా సమస్యలు ఒకేసారి ఎదురైనప్పుడు మనిషి తనలో తానే ఘర్షణ పడుతుంటాడు. ఎటూ తెల్చుకోలేక అయోమయ స్థితిలో ఉంటాడు. ఈ స్థితికి కారణాన్ని, దాని పుట్టుకకు గల కారణాన్ని సార్థకంగా చిత్రించడమే సంఘర్షణోత్పాదక శిల్పం.

"ప్రేమ పూజ" కథలో జ్యోత్స్నను వర్మ పెళ్ళి చేసుకుని ఢిల్లీలో ఉంచి తాను ఇతర దేశాలకు పరిశోధన పనిమీద వెళ్ళడం, జ్యోత్స్నకు

భానుమూర్తితో పరిచయం పెరిగి ప్రేమగా మారి అటు భర్తకు ఇటు ప్రేమికుడు న్యాయం చేయలేక సంఘర్షణకు గురి అవుతుంది. "ప్రేమో నీకు జోహారు" కథలో సుధీర్‌బాబు ఉప్పెనలో కుటుంబమంతా పోగొట్టుకుని, సూర్య పెళ్ళి చేసుకునే సమయంలో స్నేహితులు ఆమె పై చెడుగా చెప్పిన మాటలకు సుధీర్‌బాబు పడిన సంఘర్షణను అద్భుతంగా చిత్రించారు.

**3.6. సన్నివేశ కల్పన**:

కథానిక, నవల, నాటకం, చలన చిత్రం మొదలైన ప్రక్రియల్లో పాత్రల చుట్టూ ఉన్న స్థానిక పరిసరాలను, కాలాన్ని వాతావరణాన్ని, పరిస్థితిని సమష్టిగా "సన్నివేశం" (setting) అని వ్యవహరిస్తారు.

"ఇతివృత్తాన్ని పాత్రల మనస్తత్వానికు తగ్గట్టుగా కథా నిర్మాణానికి దోహదపడేటట్లుగా సన్నివేశాలను తీర్చిదిద్దడమే సన్నివేశ కల్పనా శిల్పం. భూక్యా విజయకుమార్ అభిప్రాయం ప్రకారం "కథలోని ఇతివృత్తం కథను చదువుతున్నట్లు కాక, తన చుట్టూ జరుగుతున్న వృత్తాంతంగా, పాఠకుడికి అనిపించడంలో సన్నివేశ వర్ణన తోడ్పడుతుంది" (విజయకుమార్, భూక్యా:2006:97).

కథలోని సన్నివేశ కల్పన పాఠకుడికి తన చుట్టూ వున్న పరిసరాలను తలపింప చేయాలి. ఆ పాత్రలు నిజంగా తన కళ్ళ ముందు కదులుతున్నాయా? అన్నట్లు అనిపించాలి. అంటే సన్నివేశ కల్పనలో సహజత్వం, నాటకీయత రెండూ అవసరమని తెలుస్తుంది.

"కథలో జరిగే వాటికి అనుగుణమైన పరిసరాలను, నేపథ్యాలను పరిస్థితులను అత్యంత సహజంగా చిత్రించడమన్నది సన్నివేశ కల్పనా శిల్పం" (దక్షిణామూర్తి, పోరంకి:2009:313).

"భర్త చనిపోయిన స్త్రీని ఈ సమాజం చూసే చిన్న చూపు ఇంకా అంతరించక పోనందుకు కందుకూరి వీరేశలింగం పంతులు, గురజాడ అప్పారావు, రాజారాం మోహన్‌రాయ్, మహాత్మా గాంధీ ఈ జనం అప్పుడే మరచిపోయినందుకు, ఆత్మ క్షోభ భరించలేక పోతున్నందుకు. కానీ అమ్మ, పాపా గుర్తొస్తారు. హృదయాన్ని పట్టుకుని వెనక్కు లాగుతారు అందుకే ఆ పని చేయలేక పోతున్నాను" (జయంపు కృష్ణ కథలు:పుట:147).

"బాబు! సంతోషాన్ని పంచుకోవడం కాదు, బాధను పంచుకోవడంలోనే నిజమైన జీవితం వుంది. మనిషిని ప్రేమించలేని ఈ సమాజం దేవుణ్ణి

ప్రేమించడం విచిత్రం. పులిని ఎవరూ ఖచ్చితంగా చూడలేదు కానీ ఆది వస్తుందన్న భ్రమతో, భీతితో ఎలా తప్పెటు వాయిస్తున్నారో చూస్తున్నావుగా? పులి సంగతి ఎలా వున్న రోజూ సాగే ఈ తప్పెట్లు మోత జనంలో పులి భయాన్ని రోజు రోజుకు ఎక్కువగా చేస్తూ వుంది. మనిషి తనను చూసి తనే భయపడే రోజు ఆసన్నమయింది బాబు!" (జయంపు కృష్ణ కథలు:పుట:52).

"కన్నీటి ముత్యాలు అదే ముత్యం వాళ్ళ నాన్న మాయింట్లో ఏళ్ళ తరబడి వెట్టిచాకిరి చేసేవాడు. తాగి వాడు చచ్చాడు. దానిమ్మకు ఎప్పుడు జబ్బే, మంచాన వుంటుంది. చెప్పినా వినకుండా ఒక్క కూతురని అల్లారుముద్దుగా పెంచి, హైస్కూల్లో చదివించారు. ముత్యాన్ని, అది యింట్లో కులుకుతూ కూర్చొంటే దానబ్బ చేసిన మా బాకీ ఎవరు తీరుస్తారు? అది కూలికి రాకుంటే దానికి, మంచంలో వున్న దానిమ్మకి కూడెట్లా వస్తుంది? అందుకే కూలికి పిలిచాను" (జయంపు కృష్ణ కథలు:పుట:81).

"ఎక్కడికెళ్ళిన సమాజంలోనే బ్రతకాలి. అక్కడ మాత్రం ఇలాంటి వారు లేరని ఏమిటి నమ్మకం? భయపడి పారిపోయే కొద్దీ మరే తరుముతారు. ప్చ్! మనం వెళదాం. మరో మనలాంటి కుటుంబమే ఇక్కడికి రావాలిగా! వారికైనా ఇదే గతి. ఈ ఘోరం కలిగి యిలా సాగి పోవాల్సిందేనా?" (జయంపు కృష్ణ కథలు:పుట:198).

"నువ్వేం భయపడకు సత్యం, అవన్నీ నమ్మకు అసలు ఆ విషయాన్నే మరచిపో, జీవితంలో సంభవించే ప్రతి చిన్న సంఘటననూ అలా భూతద్దంలో పట్టి చూస్తూ మరి అంతగా సున్నితంగా, ఆలోచిస్తూ కూర్చొంటే ఇంకేం సాధించలేం మనం పొద్దు పోయింది లే ఇంటికి పోదాం శర్మ సత్యం భుజం తట్టాడు" (జయంపు కృష్ణ కథలు:పుట:31).

"నా పెళ్ళాం నాకే సొంతం" కథలో రైలు ప్రయాణంలో వంశీ ఎదురుగా కూర్చొన్న అమ్మాయి అందానికి ముగ్ధుడై ఆమెని పలకరించాలని తపన పడడం గమనించి, ఆమె భర్త వంశీని నీకు పెళ్ళైందా అంటాడు. వంశీ ఎందుకంటాడు. ఏమి లేదు మీ ఆవిడ యిదే రైల్లో ఒంటరిగా ప్రయాణం చేస్తుంటే, నేను ఆత్రంగా చూస్తే నీవు వూరుకుంటావా అంటాడు. ఆ మాటకి వంశీ మారు మాట్లాడకుండా వెళ్ళిపోతాడు.

పైన తెలిపిన కథలలో సన్నివేశ కల్పనా శిల్పం గమనించవచ్చు అంతే గాకుండా జయంపు కృష్ణగారు రాసిన కథలన్నింటిలోని సన్నివేశాలు అన్ని దాదాపు సహజ సిద్ధంగా కళ్ళకు కట్టినట్లు అమరావతి శిల్పంలా చిత్రించారు.

**3.7. వర్ణన**:

ఏదైనా ఒక పాత్ర రూపు దాల్చాలంటే వర్ణన అవసరం. ఈ వర్ణన యొక్క ఆకారాన్నే  కాకుండా, ఆలోచనలను కూడా తెలియజేస్తుంది. కథలోని పాత్ర స్వరూప స్వభావాలను తెలుసుకోవడానికి ఉపయోగపడే రచనా నైపుణ్యమే వర్ణన అని చెప్పవచ్చు.

"ఉద్దిష్ట విషయాన్ని కాని, వ్యక్తుల ఆకార వికాసాలను కాని, మానసిక స్థితిని కాని, జరిగే సంఘటనను కాని, ఏర్పడే సన్నివేశాన్ని గాని, కనబడే దృశ్యాన్ని కాని ఇంద్రియ గోచరమయ్యే విధంగా చిత్రించడం వర్ణన" (దక్షిణామూర్తి, పోరంకి:2009:290).

అంటే పాత్ర వర్ణన పాఠకుడికి అనుభవ స్ఫూర్తిని కలిగించాలి. పాత్ర అతని కళ్ళ ముందు కనిపించాలి. ఈ వర్ణన ప్రబంధాలలో, కావ్యాల్లో ఎక్కువగా వుంటాయి. వస్తు నిర్మాణం కన్నా వర్ణనలకే ప్రాధాన్యం కనిపిస్తుంది. కానీ కథల్లో వర్ణనలు పాత్ర పోషణకు అవసరమైనంత వరకే వుంటాయి. అయితే కొన్ని కథల్లో అర్ధ స్ఫూర్తి లేని వర్ణనలు, వ్యంగ్య ప్రధానమైన వర్ణన ఉంటాయి. వాటిని సందర్భాన్ని బట్టి పాఠకుడు అర్థం చేసుకోవాల్సి వుంటుంది.

"నవ్వుతూ వుంది, కవ్విస్తూ వుంది, తెల్లని, నున్నని ఆమె శరీరంపై జాలువారుతున్న నీరు పన్నీరు ఆమె అందాల్ని అర్చిస్తున్నట్లు ఆరాధిస్తున్నట్టు, ప్రదక్షిణలు చేస్తున్నట్టు, ఓహ్ చేతులు పైకెత్తి, తలమీద శిరోజాలను ముడి విప్పుతూంటే ఆకాశంలో మీదికి వస్తున్న శత్రు విమానాలను కాల్చి పారేయాలని సూటిగా పైపైకి గురిపెడుతూ లేస్తున్న విమాన విధ్వంసక శత్రుఘ్నుల్లా ఆమె రొమ్ములు" (జయంపు కృష్ణ కథలు:పుట:148).

"మేరీనా బీచ్‌లో సూర్య భగవానుడు మార్నింగ్ వాక్ చేస్తున్నాడు. మధుసూదనరావు వళ్ళు విరుచుకొని, కళ్ళు తెరవగానే అభ్యంగన స్నానమాచరించి, ధవళ వస్త్రధారణై అప్పుడే వికసించిన మల్లె పువ్వులా

పరిమళం వెదజల్లుతూ వచ్చి గిరిలక్ష్మి టీ అందించింది" (జయంపు కృష్ణ కథలు:పుట:156).

"టౌన్ బస్ పగ్గాలు తెంచుకుని, భూలోకం మీదికి దూరిన యమ ధర్మరాజు వాహనంగా పరిగెత్తు కోస్తుంది. సైకిళ్ళూ, రిక్షాలు భీతావహంగా అటూ, యిటూ బెదిరి పారిపోతున్నాయి" (జయంపు కృష్ణ కథలు:పుట:144).

"అంత జనంలోనూ చింకి బట్టలతో మడతలు పడ్డ చర్మంతో, చీకేసిన తాటి మట్టలావున్నా తలతో, ఊతకర్ర సాయంతో జనాన్ని తోసుకుని ముందుకోచ్చిన ముసలమ్మ" (పుట:173).

"గాలికి పాల భాగం మీద సుతారంగా నృత్యం చేస్తున్నట్టు ముంగురులు బంగారు గనుల్లో దేదీప్యమానంగా కాగడాలు వెలిగించినట్టున్న కళ్ళు: మధువుల తడి అరుణిమతో మృదువుగా వున్న అధరాలు నిక్కి, దైవసాన్ని ధ్యానానికి దారి చూపుతున్నట్లున్న గాలి గోపుర శిఖరాల్లాంటి చనుదోయి ప్రపంచంలోని అద్భుత సౌందర్యం ఒకే చోట విరబూసినట్టు, ఆకసంలోని నక్షత్రాలన్నీ ఒకే చోట తళుక్కుమన్నట్టు" (జయంపు కృష్ణ కథలు:పుట:131).

"జయంపు కృష్ణ కథలు" కథా సంపుటిలో పల్లెటూరి వర్ణన ఎక్కువగా వుంటుంది. పల్లె ప్రజల వాడుక పదాల యాస కనిపిస్తుంది. వృత్తి జీవుల కష్ట సుఖాలను చాలా సహజంగా, కరుణ రస ప్రధానంగా వర్ణించారు. సాహస మూర్తులైన కొందరు యువకులు, యువతుల్ని కూడా ఈ కథల్లో వర్ణించారు. ఈ రచయిత స్వరూపం వర్ణనకన్నా, స్వభావ వర్ణనకి ప్రాధాన్యతనివ్వడం ఈ కథల్లో కనిపిస్తుంది.

**3.8. శీర్షిక**:

"శీర్షిక" కథకు మకుటం లాంటిది. శీర్షికను చదివిన వెంటనే పాఠకునికి కథలోని విషయం స్ఫురించాలి. ఈ శీర్షికలు కథను సార్థకం చేసే విధంగా ఉండాలి.

"కథకు పేరు పెట్టేటప్పుడు ఆలోచించి పెట్టాలి. అది కథ పట్ల కుతూహలాన్ని కలిగించాలి. చదివేలోగా పేరులోనే కథ ఏమిటో తెలిసిపోకూడదు. విలక్షణమైన పేరు ఆ కథకు అవసరమైతే ఫరవాలేదు కాని ఆకర్షణకోసం పెడితే బెడిసి కొట్టవచ్చు. మన అభిరుచుల దృష్ట్యా కాకుండా పాత్రలకు తగ్గ పేర్లుండాలి" (రామారావు, కాళీపట్నం:1999:36).

"సుందరమైన విగ్రహానికి నొసటి తిలకంలాగే చక్కటి కథకు మరింత చక్కదనం చేకూర్చేది పేరు" (దక్షిణమూర్తి, పోరంకి:2009:317).

వీరి అభిప్రాయాన్ని బట్టి కథకు పెట్టిన పేరు కథలోని విషయాన్ని సూచించేదిగా ఉండాలి. అంతేగాని ఆకర్షణ కోసం రకరకాల పేర్లు పెట్టడంలో అర్థం వుండదు. "ఓ టెస్ట్ ట్యూబ్ బాబీ కథ" లో టెస్ట్ ట్యూబ్ బేబి పెరిగే క్రమంలో విటమిన్ లోపం జరగడం, ఆమె వయోజన దశకు వచ్చాక ఆ లోపం కనిపిస్తుంది.

"భయం" కథలో సత్యం ఒకరోజు పాముని చూసి భయపడి ఆ విషయాన్ని స్నేహితులకు చెప్పడం, వారు పుక్కిట కథలన్నీ చెప్పడం. వాటిని నిరూపించాలని సెకండ్ షోకు పోవడం, వచ్చే సమయంలో కాలుని పాము పట్టుకుందని భయంతో కింద పడ్డాడు.

"ఆపరేషన్" కోటిగాడు గర్భ దరిద్రుడు. సంతానం ఎక్కువై కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకుంటే వంద రూపాయలు కూడా యిస్తారని ఆశపడి వెళ్తాడు. హాస్పిటల్లో ఆపరేషన్ చేసిన తరువాత అక్కడ వున్నందుకు, ఓ.పి. రాసినందుకు చిమ్మినవాడికి, వాచ్‌మెన్, నర్సులకు వారి స్థాయిల్లో పంచితే ఏమి మిగలక దొంగబండెక్కి యిల్లు చేరుకుంటాడు.

"టౌన్ బస్సుల జన్మకథ" లో యమ లోకంలో నరుడికి శిక్షలు అమలు చేయమంటే, యమ భటులకు మాయ మాటలు చెప్పి, యిచ్చిన బెల్లం సమ భాగాలు చేసుకుని యింటికి తీసుకోమని చెప్పడం, వారు అలానే చేయడం, మరుసటి రోజు యముడొచ్చి అడిగితే యమభటులు భయపడి జరిగిన విషయాన్ని వివరిస్తారు. యముడికి కోపం వచ్చి వారిద్దరిని భూలోకంలో బస్సులుగా, లారీలుగా పుట్టండి అని శాపం పెడ్తాడు యమధర్మరాజు.

"జయంపు కృష్ణ కథలు" కథా సంపుటిలో శీర్షికలు పాత్రల మనస్తత్వాలని ప్రతిబింబించేవిగా, వారి జీవన స్థితిగతుల్ని సూచించేవిగా ఉన్నాయి. ఈ కథా సంపుటిలో శిల్పం అనేక రకాలుగా తీర్చిదిద్దబడింది. అయితే ఇవన్నీ వేరు వేరుగా కాకుండా కలిసి వున్నప్పుడే కథకు నిండుదనం చేకూరుతుంది. కథలో అన్ని శిల్పాలు ఉండకపోయినా కొన్ని తప్పక ఉండాలి. అప్పుడే కథకు బలం చేకూరుతుందని చెప్పవచ్చు.

**3.9. ఎత్తుగడ**:

రచయిత మనసులో కథకు బీజం ఏర్పడి, కథకు సంబంధించిన విశ్లేషణ అతని మనసులో జరిగాక అతనికి ఎదురయ్యే సమస్య కథను ఎలా మొదలు పెట్టాలి? కథను మొదలుపెట్టే విధానాన్ని "ఆరంభం" లేక "ఎత్తుగడ" అంటారు. కథా ఎత్తుగడ అనేక విధాలుగా ఉండవచ్చు. అయితే ఈ ఎత్తుగడ కథను నడిపించేందుకు ఆసక్తిని కలిగించేందుకు ఉపకరించే విధంగా ఉంటుంది. పాఠకుడిలో ఉత్సుకత కలిగించి ముందుకు పోవడానికి ఇది ముఖ్యం.

సాధారణంగా కథ ఎత్తుగడలో రెండు మూడు పాత్రలను ప్రవేశపెట్టి వాటి మధ్య సంవాద రూపంలో కథను ప్రారంభించవచ్చు. దీనిని నాటకీయ ఎత్తుగడ అంటారు. అలా కాకుండా ఏదో ఒక వస్తువునో, అంశాన్నో, పాత్రనో, పాత్ర మనసులో వర్ణించడం ద్వారా కథను ప్రారంభించిన యెడల దానిని వర్ణనాత్మక ఎత్తుగడ అంటారు. యిలా కాకుండా రచయిత కథలో చెప్పదలిచిన అంశం పట్ల ఆసక్తి కలిగే విధంగా కథను ప్రారంభించిన కుతూహల ఎత్తుగడ అని చెప్పవచ్చు. ఒకవేళ కథలోని ఇతివృత్తాన్ని నేరుగా ఎత్తుగడలో చెపుతూ ప్రారంభిస్తే ఇతివృత్తాత్మక ఎత్తుగడ అంటారు. ఈ విధంగా భిన్న రకాల ఎత్తుగడలతో కథను ప్రారంభించవచ్చు.

**3.10. శైలి**:

ఒక రచయిత శైలి అతని ఆలోచనలతో దృక్పథాలతో సంబంధాన్ని కలిగి ఉంటుంది. రచయిత వ్యక్తిత్వాన్ని శైలి ప్రతిబింబిస్తుంది. శైలిని గురించి చెప్పిన వారిలో పోరంకి దక్షిణామూర్తిగారు ప్రముఖులు. ఈయన శైలిని గురించి వివరించారు "కవి లేక రచయిత తనలో అంతర్లీనమైన భావాలను క్రమబద్ధంగా, సుస్పష్టంగా, శబ్దమైత్రి ద్వారా అభివ్యక్తీకరించేదే శైలి" (దక్షిణామూర్తి, పోరంకి:2009:298). "నిర్వచనం ప్రకారం కవి లేదా రచయిత తన మనస్సులోని భావాలను అభివ్యక్తీకరించే లయాత్మక వాక్య విన్యాసాన్ని లేదా శబ్ద మైత్రిని "శైలి"గా చెప్పవచ్చు. వీరి అభిప్రాయాన్ని సమర్థించే విధంగా వుంది". "తాను స్వీకరించిన వస్తువుకు, విషయానికి దాన్ని స్పష్టంగా తెలియజెప్పే రూపానికి సమన్వయం కల్పించుకొని తన భావాల స్పష్టీకరణ కోసం రచయిత వాడే పదాల, వాక్యాల నిర్దిష్ట రూప కల్పనే శైలి అని చెప్పవచ్చు" (విజయకుమార్, వై:2003:62). రచయిత ఎంచుకున్న వస్తువుకు బలాన్ని యిచ్చే విధంగా, ఆయా పాత్రల

మనస్తత్వాన్ని చిత్రించే విధంగా రచయిత పదాలను, వాక్యాలను ప్రయోగించడాన్ని శైలిగా చెప్పవచ్చు.

వల్లంపాటి వెంకటసుబ్బయ్యగారు "నవలా శిల్పం"లో శైలిని గురించి లూకాస్ అభిప్రాయాన్ని ఉటంకించారు. ఒక రచయిత శైలి అతని ఆలోచనలతో, దృక్పథాలతో సంబంధం కలిగి వుంటుంది. రచయిత వ్యక్తిత్వాన్ని శైలి ప్రతిబింబిస్తుంది. రచనలలో రచయిత తన ఆలోచనలను క్రమానుగతంగా ఏర్పరచడం ద్వారా శైలి ఏర్పడుతుంది (వెంకట సుబ్బయ్య, వల్లంపాటి:1995:78). రచయిత అభిరుచిని అంతరాత్మను తెలుసుకోవడానికి శైలి ఉపయోగపడుతుందని వీరి అభిప్రాయం. అందుకే వల్లంపాటి వారు ఈ విధంగా శైలి వైశిష్ట్యాన్ని కీర్తించారు. "శైలిలో భాషా వ్యవస్థ నుంచి గ్రహించిన సూత్రాలతో పాటు రచయిత వ్యక్తిత్వం కూడా వుంటుంది. ఆలోచనా విధానంలో మాత్రమే కాకుండా, అభివ్యక్తీకరణలో కూడా బయటపడుతూ వుంటుంది. అందుచేతనే నాలుగు వాక్యాలు చదవగానే కొందరి శైలిని గుర్తు పట్టగలుగుతుంటాం" (వెంకట సుబ్బయ్య, వల్లంపాటి:1995:79). అభిప్రాయాలను బట్టి, వాక్యాలను బట్టి అతని ఆత్మీయతని అంచనా వేయవచ్చని తెలుస్తున్నది. అందుకే నన్నయది ప్రధానంగా "కథా కథన శైలి" అని తిక్కనది "నాటకీయ శైలి" అని ఎర్రనది "వర్ణనాత్మక శైలి" అని చెప్పారు. ఇవి ఆయా రచయితల, కవుల మనస్తత్వాన్ని, ఆత్మీయతను సూచిస్తాయి. అదే విధంగా పోతన శైలి మధురమైన పదాలతో, సరళమైన వాక్యాలతో "ప్రసాద గుణాన్ని" కలిగి ఉంటుంది.

ప్రబంధ కవులది ప్రధానంగా నారికేళ పాకంతో కూడిన శైలి, "ఆంధ్ర మహా భారతం – శైలీ శాస్త్రం" అనే గ్రంథాన్ని రచించిన ఆచార్య పరిమి రామనరసింహంగారు ఈ విషయాలను ధ్రువపరుస్తూ ఈ విధంగా అన్నారు. ఒక కవితలోని అంతర్గత శక్తి, చైతన్య శైలి, ఆది కవి యొక్క సాహితీ దర్శనాన్ని, వ్యక్తిత్వాన్ని అభివ్యక్తీకరిస్తుంటుంది. శైలిని నిరూపించడమే ఒక కళ. అది ఒక శాస్త్రం (రామనరసింహం, పరిమి:1996:111). కవితా శైలి కేవలం కవి ఆత్మీయతను మాత్రమే తెలియజేయదని, అది అతని సాహిత్య దృక్పథాన్ని తెలియజేస్తుందని వీరి మాటలని బట్టి తెలుసుకోవచ్చు.

"ఈ దశాబ్దపు తెలుగు నవల" అనే వ్యాసంలో ఆచార్య కాత్యాయనీ విద్మహే గారు పాశ్చాత్యుల నిర్వచనాన్ని ఈ విధంగా ("Style means that personal idiosyncrasy of expression by which we recognize a writer, whatever goes to make a man's writing recognizable is included in his style") మన భారతీయ విమర్శకులు చెప్పిన అభిప్రాయాన్ని యిందులో మనం గుర్తించవచ్చు. కవి ఆత్మీయతను, అనుభూతిని బట్టి యిచ్చే సాధారణంగా శైలి ఉపయోగపడుతుంది.

మొత్తం మీద "శైలి" అనేది రచనా విన్యాసమని, అది శిల్పం కంటే భిన్నమైనది తెలుస్తుంది. శిల్పానికి, శైలికి కొంత తేడా వుంది. శైలి, శిల్పానికి ఒక అంగం ఈ రెండింటికి మధ్య వున్న సంబంధాన్ని భూక్యా విజయకుమార్ ఈ విధంగా విశ్లేషించారు. "శైలి అనేది ఒక రచయితను బట్టి ఇవ్వగలుగుతుంది. అంటే శైలి నిర్వహణ ద్వారా రచయితలకు గుర్తింపు తెచ్చే అవకాశంగా ఉపయోగపడుతుంది. కానీ శిల్ప నిర్వహణ మాత్రం రచయితకు గుర్తింపుగా యిచ్చే అవకాశం ఇవ్వకపోవచ్చు. ఎందుకంటే శిల్పం సార్వజనీనమైంది. ఇంకా స్థూలంగా చెప్పాలంటే శిల్పంలో శైలి ఒక భాగం. కాని శైలిలో శిల్పం ఒక భాగం కాదు. ఒక రచనలో శైలి ఎన్ని రకాలుగానైనా గుర్తించవచ్చు. ప్రధానంగా భాషను బట్టి శైలిని పరిశీలించడం ఎక్కువగా జరుగుతుంది (విజయకుమార్, భూక్యా:2006:111). దీన్ని బట్టి శిల్పానికి, శైలికి ఎంతో సన్నిహిత సంబంధం వుందని తెలుస్తుంది. శైలి అనేది ప్రధానంగా భాషకు సంబంధించిన, వస్తు నిర్వహణకు శైలి సహాయపడుతుంది. కానీ వస్తువులో సంబంధం లేకపోయినా శైలిని గుర్తు పట్టవచ్చు. పైన చెప్పినట్లుగా శిల్పం సార్వజనీనమైనది శైలి అందులో ఒక ప్రధాన భాగం. అది రచయిత సాహిత్య దృక్పథాన్ని అభిరుచిని పాఠకులకు పట్టి యిస్తుంది.

**3.11. భాష**:

కథాంగాలలో అత్యంత ప్రధానమైన అంశం భాష రచయిత ఆలోచనలను కథ రూపంలో, భాషలోనే చెప్పాలి. పాఠకుడు ఆ భాషను చదివే కథలోని అంశాలను తెలుసుకుని కథను అర్థం చేసుకోవాలి. కథలోని భాష ఎప్పుడు దేశ, కాల, సాహిత్య స్థితిపై ఆధారపడి వుంటుంది. రచయితకు భాషపై పట్టు వుండాలి. ఆ భాషకు సంబంధించిన జాతీయాలు,

నుడికారాలు, అన్వయ శిల్పం బాగా వచ్చి వుండాలి. అప్పుడే కథకు అనుకూలంగా అవి ప్రతిఫలించి కథోన్నతికి దోహదం చేస్తాయి.

సమకాలీన సమాజంలో వున్న భాషలో కథ ఉన్నప్పుడే అది ఎక్కువ మందికి చేరుతుంది. అందుకే భాషకు దేశ కాలపరిమితి వుంటుంది. కథా వస్తువు నేపథ్యానికి అనుకూలమైన భాష కథలో ఉండాలి. ఉదాహరణకు భూస్వామ్య సంస్కృతికి చెందిన కూలీ పాత్రచే ఆంగ్ల భాష మాట్లాడించకూడదు. అదే విధంగా సాహిత్యంలోని భాషకు రచనా కాలం నాటి, మిగిలిన ప్రక్రియల భాష నిర్దేశిస్తుంది. కథకు వ్యవహారిక భాష ప్రధానమైనప్పటికి నేడు వివిధ మాండలిక భాషలలో కథలు వస్తున్నాయి. “అవ్వని చూసి అరే సచ్చిపోనాది ముసల్ది మమ్మల్ని మంచి నీళ్ళు అడిగింది మద్దాణం, మాకాడలేవు, అట్టే పోయింది. నాలిక పిడచకట్టుకుపోనాది కాలాల్ని దప్పికతో సచ్చిపోనాది” (జయంపు కృష్ణ కథలు:పుట:177).

కథలోని భాష యొక్క వస్తు అవసరాన్ని బట్టి గ్రాంధికానికో, మాండలికానికో మారి, అలా కాకుండా కథ కొంత మాండలికంలో, కొంత వ్యవహారికంలో మరికొంత ఆంగ్ల పద విన్యాసాలతో సాగకూడదు. కథ ప్రారంభం నుండి ముగింపు వరకు భాష ఒకే విధంగా ఉండాలి. అదే విధంగా భాషలో పదాలు, వాక్యాలు వాటి నిర్మాణ విధానం కూడా చాలా అవసరం.

**3.12. కథల్లో ముగింపు**:

కథలోని చివరి అంశం ముగింపు. కథా ప్రక్రియ చిన్నది. కాబట్టి సాధారణంగా ఎత్తుగడను బట్టి ముగింపు, ముగింపును బట్టి ఎత్తుగడ ఉంటాయి. కథ మొత్తం ఒక మార్గాన్వేషణలో జరిగాక ముగింపు ఫలితాన్ని తెలియజేసేదిగా ఉంటుంది. ముగింపు పాఠకుడిలో ఆలోచనను రేకెత్తించేదిగా లేదా కథా వస్తువు సమస్య పరిష్కార మార్గాన్ని చూపి ఆనందాన్నిచ్చేదిగా ఉంటుంది. కథ ముగింపు అప్పటి వరకు కథలో జరిగిన అంశాలన్నీ మారిపోయి, ఒక నిశ్చితమైన కొత్త విషయం లేదా పాతాంశాలే కొత్త కోణం అర్థమయ్యే విధంగా ముగియవచ్చు. దీని వలన ఒక నిశ్చితాభిప్రాయం కథా వస్తువు పట్ల ఏర్పడుతుంది.

కథ ముగింపు పాఠకుడి ఊహకు, ఆలోచనా శక్తికి ఏమాత్రం అందకుండా, కథాంశానికి పూర్తి భిన్నంగా ఉండవచ్చు. ఏది ఏమైనా కథ ముగింపు పాఠకుడికి ఆశ్చర్యాన్ని కలిగిస్తూ సంతృప్తికరంగా ఉండాలనేది అందరికీ ఆమోదయోగ్యమైన విషయం. అయితే కథాంగాల పరంగా ఈ ముగింపు వర్ణనతో, పాత్రల సంవాదంతో, సన్నివేశ, సంఘటనలతో ఎలాగైనా ఉండవచ్చు. అది కథా వస్తువు, రచయిత ప్రతిభను బట్టి ఉంటుంది.

***

# అధ్యాయం – 4
# భాషా విశేషాలు

## 4.1. భాష మాండలికం:

మానవ జాతి మనుగడలో భావ వినిమయానికి వినియోగపడు ప్రధాన సాధనం భాష. ఒక జాతి జనుల కార్యకలాపాల నిర్వహణకు వినియోగించేడి వాగ్రూప వ్యవహారం భాష.

భాష సార్వజనీనమైంది. విస్తృతి ప్రయోజనాలపై విస్తృత పరిధిలో ఒక జాతినంతటిని ఏకీకృతం చేసి ప్రాతినిధ్యం వహిస్తుంది. అంటే ఒక్కొక్క భాష ఒక్కొక్క జాతి జనులకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ జాతి జనులు ప్రపంచ వ్యాప్తంగా ఏ ప్రాంతంలో నివసించినా వారిని ఆ భాష జాతికి చెందినవారుగా పరిగణిస్తారు. ఈ భాష ఆయా వర్గ ప్రజల వినియోగంతో దినదినాభివృద్ధి చెందుతూ వుంటుంది. ఇది కాలగతిలో అనేకమైన మార్పులకు, చేర్పులకు, కూర్పులకు, వార్పులకు లోనవుతూ వుంటుంది. కాలానుగుణంలో సాహిత్యాన్ని సంతరించుకుంటూ వుంటుంది. వివిధ రంగాలలో వినియోగింపబడుతూ వుంటుంది. ఈ విధంగా తన స్థితిని అస్థిత్వాన్ని కాపాడుకుంటూ కొన్ని భాషలు అభివృద్ధి మార్గంలో పయనిస్తుంటాయి. అటువంటి భాషలను నాగరిక భాషలని, అభివృద్ధి చెందిన భాషలని అంటారు. మరికొన్ని భాషలు కారణాంతరాల వల్ల కాలక్రమంలో భాషా వ్యవహర్తలు అంతరించడం వల్ల తనదైన అస్తిత్వం కోల్పోతుంటాయి. వీటిని అనాగరిక భాషలు/అంతరిస్తున్న భాషలు అంటారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భాషలు ఈ రెండు స్థితులలో ఏదో ఒకదానికి చెందినవిగానే ఉంటాయి.

అభివృద్ధి చెందుతున్న భాషల వినియోగ విస్తృతి, వినియోగ పరిధి వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో భాషలో అనేక రకాలు ఏర్పడుతుంటాయి. అవి సాహిత్య భాష, పరిపాలనా భాష, రచనా భాష, వ్యవహార భాష, జన మాధ్యమ భాష మొదలైనవి ఇవన్నీ భాషా వినియోగంలో భాగస్వామ్యం వహిస్తాయి. ఈ విధంగానే ఏదైనా ఒక భాష వినియోగ ప్రదేశం, వినియోగ జనాభా విస్తృతం కావడం వల్ల ఆ భాషా వ్యవహర్తల భాషా వ్యవహారంలో అంతర భేదాలు కనబడుతుంటాయి. వీటినే ప్రమాణ భాష, వ్యవహార భాష, మాండలిక భాష అని అంటారు. భాష ప్రయోగ విస్తృతి, ప్రాంతపు భౌగోళిక నిర్మాణం, కాలానుగుణ శీతోష్ణస్థితి, ఆర్థిక, రాజకీయ, సాంఘిక స్థితిగతులు వ్యవహార భాషలో అనేక అంతరాలు ఏర్పడడానికి కారణమౌతాయి. ప్రతి

ఒక్కరి భాషలో పద జాలం, ఉచ్చారణ, వ్యాకరణాంశాల వ్యవహార వైవిధ్యం వారి భౌగోళిక, సాంఘిక, ఆర్థిక నేపథ్యాలను పట్టి చూపుతుంది. ఇది ఇతరుల వ్యవహారిక శైలికి భిన్నంగా ఉంటుంది. ఇదంతా ప్రధాన భాషలో అంతర్భాగం ఏ జీవద్భాసలోనూ నూటికి నూరు పాళ్లు ఏక రూపత ఉండదు. ఒకే భాషను వినియోగించు ప్రజల భాషా వ్యవహారంలోని అంతరాల తేడాలను యాస అంటారు. ఈ యాసలోని విలక్షణత మధ్య వున్న సారుప్యాన్ని బట్టి ఆ వినియోగ వ్యవహారం ఫలానా ప్రాంతానిదనో, ఫలానా కులానిదనో, చదువుకున్న వారిదనో, ఫలానా కాలానిదనో, స్త్రీలదనో, కాలేజి కుర్రాళ్లదనో, చిన్న పిల్లలదనో వేరు పరుస్తారు. ఈ రకంగా ఒకే భాషలో వేరు పడిన వ్యవహార వినియోగ అంతరాల వైవిధ్యాన్నే మాండలికం అంటారు. భాష జాతిగతమైంది. మాండలికం ఆ భాష జాతిలో భాగం అవుతుంది. భాష విస్తృత పరిధి కలిగినది. మాండలికం పరిమిత పరిధితో భాసిల్లుతుంది. ఒక భాషలోని వ్యవహార అంతర భేదాల మధ్య గల సమాస లక్షణాల స్వరూపమే మాండలికం. మాండలిక భాషకు విభాష, ఉపభాష, ప్రాదేశిక భాష, పల్లీయుల భాష అను పర్యాయ పదాలు వాడుకలో ఉన్నాయి.

సాంఘిక, భౌగోళిక, చారిత్రక వైవిధ్యాలతో కూడిన వ్యవహృత భాషే మాండలికం. ప్రతి ఒక్కరు మాండలికం వినియోగిస్తారు. మాండలిక భాష ప్రత్యేకమైంది కాదు, ప్రాచీనమైంది కాదు, అనాగరికమైంది కాదు. మాండలిక మంటే ఇద్దరి వ్యవహర్తల మధ్య జరిగే భాషా వ్యవహార వైవిధ్యం. ప్రతి ఒక్కరూ ఏదో ఒక సాంఘిక నేపథ్యం నుండి వచ్చిన వారే. మాండలికాలు మంచివి, చెడ్డవి లేవు. బాగుంటాయి, బాగుండవు అని లేదు. ఇది తప్పు ఇది ఒప్పు అనే చెప్పలేం. ఏ విషయంలోనూ దేనికి ఏదీ ఎక్కువ కాదు తక్కువ కాదు. ఇవన్నీ ఒకే భాషలో గల వైవిధ్య భరితమైన అంశాలు మాత్రమే (1) అవగాహనా క్షమత్వం కలిగి సాంఘిక/ప్రాంతీయ వైవిధ్యం మాత్రమే కలిగి ఉంటాయి. ఈ పరస్పర అవగాహన క్షమత్వం గల భిన్న రూపాలను మాండలికాలు అనవచ్చు.

బౌణ్య ఇంగ్లీషు–తెలుగు నిఘంటువులో Dialect పదానికి (The term of idiom of a language) భాషా భేదం, రీతి, వైఖరి, సరళి సమానార్థకాలుగా ఉన్నాయి. 1) ఆచార్య జి.ఎన్. రెడ్డిగారి 'ఇంగ్లీషు–తెలుగు' నిఘంటువులో Dialect అనే పదానికి "మండల, వృత్తి వర్గాదుల ప్రత్యేకమగు పదజాలం, ఉచ్చారణ, జాతీయంగల భాష, భాషా ప్రభేదం, మాండలిక భాష"లు అని చెప్పారు. 2) ఇంగ్లీషులో Dialect అనే పదానికి సమానార్థకంగా తెలుగులో

మాండలికం అనే పదం వ్యవహారంలో స్థిరపడింది. Encyclopedia Britannicaలో మాండలికం అంటే "A Dialect is a variety of language. The word came from the ancient Greek 'dialekto' discourse, language, dialect which is derived from dialegesthat, 'to discourse talk'. Dialect అనే పదం గ్రీకు పదమైన "డైలెక్టా" నుంచి తీసుకోబడింది. గ్రీకు భాషలో మాండలికమంటే ప్రాంతీయ భాష భేదం మాత్రమే. కానీ ఫ్రెంచి, ఇంగ్లీషు భాషల్లో దానికి అర్థ విస్తృతి కలిగింది. ప్రాంతీయ భేదాలనే కాకుండా సామాజిక వైరుధ్యాల వల్ల ఏర్పడ్డ భాషా వైవిధ్యాన్ని కూడా మాండలికంగానే భావించడం జరిగింది. 3) Dialect అనగా "A regionally or socially distinctive variety of language, identified by a particular set of words and grammatical structures. Any language with a reasonably large number of speakers will develop dialects – especially if there are geographic barriers separating groups at people from each other or if there are divisions at social class".

ఒక ప్రాంతంలో లేదా భిన్న సామాజిక వర్గాల మధ్యపద స్థాయిలోని ఉచ్చారణలోగాని, వ్యాకరణంలోగాని వినియోగ వైవిధ్యం కనిపిస్తే ఆ వర్గాలు మాండలికం వినియోగిస్తున్నట్లు చెప్పవచ్చు. ఏ భాషా సమాజంలోనైనా అధిక సంఖ్యాకులైన వ్యవహర్తలున్నప్పుడు మాండలికం వృద్ధి చెందుతుంది. ప్రత్యేకంగా చెప్పాలంటే భౌగోళికంగా కారణాల వల్ల ఇవి ఏర్పడుతుంటాయి. అంతేగాక ఒకే భాషా జాతికి చెందిన ప్రజల మధ్య సాంఘిక వైవిధ్యం ఉంటే మాండలికానికి అవకాశం ఎక్కువ.

"Variety of a language spoken by a group of people and having features of vocabulary, grammar, and/or pronunciation that distinguish it from other varieties at the same language. Dialects usually develop as a result of geographic, social political or economic barriers between groups of people who speak the same language. When dialects diverse to the point that they are mutually incomprehensible, they become language in their own right".

ఒక భాషకు చెందిన కొన్ని సమూహాల పదజాలం, వ్యాకరణం ఉచ్చారణలో వైవిధ్యాన్ని కలిగి భేదిస్తున్నప్పుడు దానిని మాండలికం అంటారు. దీనికి అనేక కారణాలుంటాయి. ఒకే భాషను మాట్లాడే భిన్న సమాజాల మధ్య ప్రాంతం, రాజకీయం, ఆర్థికం అనే అసమానతలు మాండలికం ఏర్పడడానికి కారణం కావచ్చు. ఒక స్థాయిలో సమూహాల

వినియోగ భాషలో పరస్పర అర్థావగతి సాధ్యం కానప్పుడు అవి ప్రత్యేక భాషలుగా రూపొందుతాయి.

"A form of a language distinguished from other forms at the same language by pronunciation, grammar or vocabulary. It may be regional, social or occupational (a regional form of a language especially as distinguished from the standard or literary language) a language in relation to the family to which it belongs".

ఒక భాషలోని ఉచ్చారణ, వ్యాకరణాంశాలు లేదా పదజాలంలోని భిన్న రూపాల మధ్యగల విలక్షణతే మాండలికం. ఈ విలక్షణత ప్రాంతీయంగా గానీ, సాంఘికంగా గాని, వృత్తిపరంగా గాని ఉండవచ్చు. (ప్రాదేశిక వ్యవహారం లిఖిత సాహిత్య భాషని లేదా ప్రమాణ భాషని వేరుచేసేలా ఉంటుంది). ఒకే భాషలో అంతర్భాగంగా ఉంటూ మూల భాష కుటుంబంతో దగ్గరి బంధం కలిగి ఉంటుంది.

"మండలమనగా గుంపు లేక రాశి, ఒక జాతి జనులకు గాని ఒక సంఘం యొక్క విభాగాన్ని మండలం అంటారు. అట్టి మండలంలో ఉన్నదే మాండలికం. అట్టి భాషా విశేషాన్ని మాండలిక భాష అంటారు. ఒక తల్లి కడుపున పుట్టిన బిడ్డలలోనే ఒక్కొక్కరి వ్యవహారంలో ఒక్కొక్క వైయక్తిక పద్ధతి గోచరించవచ్చు. అటువంటి వైయక్తిక పద్ధతుల్లో సామాన్య లక్షణాలు కొన్ని ఒక వర్గంలోనో, ప్రాంతంలోనో గరిష్టంగా ఉండే వాటినన్నింటిని కలిపి మాండలికం" అంటారు. "ఒక్కొక్కరు మాట్లాడే తీరులో ఒక్కొక్క విలక్షణత కన్పిస్తుంది. ధ్వనుల ఉచ్చారణలోను, పదాల ఎంపికలోను, పదబంధ నిర్మాణంలోను, వాక్య స్వరూపంలోను, ఊనికలోను, కాకువులోను, అర్థ స్ఫూర్తిలోను, ఒక్కొక్కరిలో ఒక్కొక్క ప్రత్యేకత కనిపిస్తుంది. ఈ విధంగా భిన్న రూపాల్లో భిన్న స్థాయిల్లో ఉన్న వాడుకలను "మాండలికాలు" అని అంటారు. ప్రాంతీయతతో పాటు వర్గాన్నిబట్టి, వృత్తినిబట్టి, విద్య సంస్కారాదులను బట్టి ఏర్పడ్డ వ్యవహార భేదాలన్నిటినీ "మాండలికాలు" అంటారు. "స్థూల దర్శనానికి ఏ భాషైనా సమ రూపంలో భాషిస్తుంది. సూక్ష్మంగా వివేచిస్తే అందులో అత్యల్పమైన అవాంతర భేదాలు గోచరించబోవు ఈ అవాంతర భేదాలను ఆశ్రయమైనవే మాండలిక భాష". ఒకే భాషకు ప్రజల వ్యవహారంలో పదాలలోను, వాటి ఉచ్చారణలోను, ప్రత్యయాలలోను, పదాల అర్థాలలోను భేదాలు ఉండి ఆ భాషలో రకాలు ఉంటాయి. ఒకే భాషకున్న ఇటువంటి రకాలని మాండలికం అంటారు. పదజాలంలో గాని, ఉచ్చారణలోగాని, కొంత విలక్షణంగల ఒక

మాండలికానికి చెందిన భాషనుగాని, ఒక భాష శాఖనుగాని, లేక ఒక మూల భాషకు చెందిన భాషనుగాని, ఒక వృత్తికో, వ్యాపారానికో చెందిన పరిమిత భాషనుగాని మాండలికం" అంటారు. "ఉచ్చారణలో వాడే పదాల్లో జాతీయాల్లో, సామెతల్లో, వ్యాకరణ రూపాల్లో వ్యవహార వైవిధ్యం కనిపిస్తుంది. ఈ వైవిధ్యాన్ని మాండలికం అంటారు (మాండలిక శైలిలో భేదాలు – తెలుగు మౌళికాంశాలు). "ఒక భాష సమాజంలో ఒకరి వ్యవహారం మరొకరు వ్యవహారానికి భేదం ఉంటుంది. ఈ భేదం చారిత్రకం, ప్రాంతీయం, సాంఘికం, జన్య సంబంధంగా ఉంటుంది. ఇలాంటి వ్యవహార వైవిధ్యాలనే భాషలో మాండలికాలు అంటారు.

ప్రమాణ భాష వ్యాకరణ నియమ నిబంధనలకు లోబడి ఉంటుంది వ్యవహార భాష ప్రమాణ భాషకు సమీపంగా ఉండి సార్వజనీనమౌతూ వుంటుంది. మాండలిక భాష చారిత్రక, ప్రాంతీయ, వర్గ వైవిధ్యం కలిగినదై ఉంటుంది. ఇంగ్లీషులో 'Dialect' అన్న పదానికి సమానార్థకంగా "మాండలికం" అన్న పదం వ్యవహారంలో స్థిరపడింది.

**తెలుగు భాష – మాండలిక విభజన**:

ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి, ఒక వర్గం నుంచి మరో వర్గానికి, ఒక కాలం నుంచి మరో కాలానికి భాష వినియోగ వైవిధ్యాన్ని పొందుతుంటుంది. ఈ వినియోగ వైవిధ్యమే మాండలికం ఇక్కడ వైవిధ్యం అను మాటకు పదోచ్చారణలో వైవిధ్యం, వ్యాకరణాంశాలలో వైవిధ్యం, పద రూపాల వైవిధ్యం, అర్థంలో వైవిధ్యం అని వింగడించి చూపవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా మూడు వేలకు పై చిలుకు భాషల్ని వినియోగిస్తున్నారు. ప్రతి భాషకు ప్రత్యేక చరిత్ర ఉంది. అంటే ప్రతి భాషకు ఆ భాషను వ్యవహరించు వ్యవహర్తలు, వ్యవహార ప్రాంతం, సమాజం, సంస్కృతి ఉన్నాయి. ఇవి అన్ని కలగలసి భాషా వినియోగ జాతి ప్రత్యేకంగా ఆయా భాషలకు ఏర్పడుతుంది. అటువంటి అనేక భాషా జాతుల మధ్య సారూప్య వైరుధ్య సంబంధాలు నిర్మాణ పరంగాను, సమాజ పరంగాను, సాంస్కృతి పరంగాను, పరిశీలనకు అందుతున్నాయి. ఈ రకమైన పరిశీలనా పరిశోధనల ఫలితంగా ప్రపంచ భాషలకు కొన్ని కుటుంబాలుగా వర్గీకరించారు. వీనిలో ద్రావిడ భాషా కుటుంబం ఒకటి. ప్రస్తుతం ఈ కుటుంబ భాషలు భారత దేశంలో వినియోగంలో ఉన్నాయి. ఈ భాషా కుటుంబంలోని ప్రధాన నాగరిక భాషలు దక్షిణ భారతదేశంలో భారత రాజ్యాంగ గౌరవం పొంది ఉన్నాయి. వానిలో తెలుగు భాష ఒకటి. తెలుగు

భాషకు ప్రత్యేకమైన రాష్ట్రాలు ఉన్నాయి. అవి ఆంధ్ర రాష్ట్రం, తెలంగాణలో అధికారికంగా 23 జిల్లాలున్నాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు అధికార భాష తెలుగు, విద్య పాలన, న్యాయం, జన మాధ్యమ రంగాలలో తెలుగు భాష అమలులో ఉంది. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు మాతృ భాషగా కలిగిన వారి సంఖ్య 11 కోట్లకు మించినది. తెలుగు భాషకు తెలంగాణ, ఆంధ్రేతర ప్రాంతాలలో సుమారు నాలుగు కోట్లకు పైబడిన మాతృ భాషా వ్యవహర్తలున్నారు. తెలుగు భాషకున్న విస్తృత పరిధిని దృష్టిలో ఉంచుకొని ఆ భాష వ్యవహారంలోని అంతర భేదాలను పరిశీలించినప్పుడు కొన్ని వ్యవహార మండలాలుగా ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తిగారు నాలుగు భాష మండలాలుగా, మాండలికాలుగా వర్గీకరించారు.

**మాండలిక – లక్షణాలు**:

గంటి జోగి సోమయాజి "ప్రధాన భాషాంతర్గతమై పరిమిత ప్రదేశాన్ని బట్టిగాని ఉపయోగిస్తున్న వర్గాన్ని బట్టిగాని, ఏర్పడిన ప్రధాన భాషతో సామీప్యాన్ని నిరూపిస్తూ స్వతంత్రమైన సారస్వతంగానే నాగరికత గాని లేకపోవడం మాండలికం ముఖ్య లక్షణం" అన్నారు. మాండలిక భాష ఒక ప్రాంతానికి/వర్గానికి మాత్రమే పరిమితమై భాషలో అంతర్భాగంగా ఉంటుంది. భాషా స్వరూపాన్ని బట్టి ఒక ప్రదేశంనందుండే జనుల భాషను మాత్రమే గాక ఒక జాతి/వర్గ జనులు వాడే భాషను లేక ఒక కాలమందు సమాన లక్షణాలతో ఒప్పుచున్న భాషాంతర్భేదాలను సూచిస్తాయి. మాండలిక భాష ప్రమాణ భాషలో అంతర్భాగంగా ఉంటుంది. మాండలిక భాష వ్యాకరణ స్థాయిలోను, పదస్థాయిలోను, సామూహిక విలక్షణతను కలిగి ఉంటుంది. మాండలిక భాష ప్రాంతీయ యాసను కలిగి ఉండి వ్యవహర్త ఏ ప్రాంతానికి చెందినవాడూ తెలుసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ప్రమాణ భాషకు విలక్షణంగా ఉంటూ తనదైన ప్రత్యేక సలక్షణత కలిగి ఉండడం ప్రధాన భాషలో అంతర్భాగమై విరాజిల్లడం ప్రధాన భాషకి మాండలిక భాషకి మధ్య స్పష్టమైన అంతర్భేదం ఉచ్చారణలో కనిపించడం మాండలికాల స్వరూపాన్ని బట్టి భాషలోని అంతర్భేదాలను గుర్తించడానికి వీలుగా ఉండడం, ఒకే కాలంలో సమాన లక్షణాలతో ఒప్పుకున్న అంతర్భేదాల మాండలికాన్ని గుర్తించే వీలు కలిగించడం.

| | | |
|---|---|---|
| మగ్గం | మోజు | కసి |
| గిట్టదు | జుర్రుకుంటూ | మోటు |
| కరుగ్గా | గౌను | టంచన్ |

| | | |
|---|---|---|
| పుట్టెడు | మంకు | పొక్కి |
| రవ్వంత | మూగి | కంచం |
| అల్లంత | కబుర్లు | బిక్కు బిక్కు |
| వాంతి | యింత | గోనె సంచి |
| కంపు | మసి | చీకిపోయిన |
| చెంగు | పీట | రోదన |
| జబ్బు | మసక | బాలింత |
| గండు | నక్కి | చిప్ప |
| గబ్బు కూడు | కలుక్కు | పాచి |
| ఆవురావురుమంటూ | పుటుక్కుమన | చెడ తిట్టారు |
| గోల | జాడ | కుమిలి |
| సల్లగా | ముట్టె | గద్దించారు |
| కుక్కి మంచం | చార | బూతులు |
| దిగులు | కుబుసము | గింగురు |
| సుడులు | తొంగున్నాడు | కెవ్వన |
| కొంపలు | తిండి | కిమ్మన |
| పలాయనం | దులిపి | గజగజ |
| గటుక్కుంది | తోపు | కడ్డీ |
| పగ | నులక | బుడ్డి |
| పెందరాళే | కుచ్చెళ్ళు | తెగ |
| ఒడ్డు | పూడ్చి | అర |
| కొక్కేలు | కాలువ | లడ్డీ |
| మైకం | తందనాలు | గొడ్డు |

| | | |
|---|---|---|
| చివుక్కున | నాయాల్ది | బిత్తర |
| గిలి | గండు | రంకె |
| వెనుకంజు | బిగ్గర | గుక్క |
| పిలకాయలు | దట్టం | చుర్ |
| గుట్టు | వాకిట | దుప్పటి |
| బుస | కూజా | మేళం |
| గుత్తి | దద్దమ్మ | పెళ్ళాం |
| అలికిడి | దబ్ | తస్సదియ్యా |
| ఒలక | లుంగీ | చిందుల |
| వత్తి | బొత్తిగా | ఆదరాబాదరా |
| పొంగు | గంపెడు | బిళ్ళ |
| ఉప్పెన | పొలిమేర్ల | బండ |
| చింకి చాప | తళుక్కు | కొట్టేసి |
| జంకి | నూకలు | బిక్క |
| చిట్టి | వరండా | రంకె |
| సేద్యం | విలవిల | మునుపు |
| గదమాయిస్తే | ఉబికాయి | కరణం |
| గొల్లుమన్న | చమక్కు | ఎంచక్కా |
| కొంగు | చిరాగ్గా | మారు మూల |
| పీడ కల | కంచే | బెంబేలు |
| గుమిగూడి | చెళ్ | మాగాణి |
| జేవుడు | నిక్కి | చివాట్లు |
| హడావుడి | చీదరింపు | మెలి |

| | | |
|---|---|---|
| ముసుగు | వెగటు | ఈల |
| దుంప తెగ | చీకాకు | మంతనాలు |
| దుంప | దిగులు/దిగాలు | కాపలా |
| గంప | ఆత్రంగా | బొర్లా |
| కుందినట్టు | టక్కున | చటుక్కున |
| ఉలిక్కి పడ్డట్టు | ఉరికి | బజ్జీ |
| పోగయ్యారు | తుర్రున | కుళాయి |
| ఎగబాకి | బిర్రుగా | దాపు |
| గుంజుతున్నాడు | అరుపు | అలుపు |
| పంచ | గావు కేక | జోడైంది |
| బేరమాడ | ఒంటి రాయి | గొళ్ళెం |
| బెదిరి | మురిపెంగా | గబగబ |
| తడిమాడు | నచ్చ జెప్ప | భళ్ళున |
| పేచి | అవతల | వెక్కిళ్లు |
| పిల్లాజెల్లా | రవ్వ | కలత |
| అబ్బి | పగ్గాలు | నలత |
| పాకివానికి | బిత్తర | బిందె |
| మగత | దప్పిక | కత్తిపీట |
| చింకి బట్టలు | చిట్టా | నాయాళ్ళు |
| ఊత కర్ర | అద్దె | కొడవలి |
| ఆవలి వైపు | రౌడి | కుక్కి |
| ఈడకి | గలభా | గుంజ |
| ఈ మారు | గడియ | గూటి |

| | | |
|---|---|---|
| తేరిపారా | జాలీ | ఒడిసి |
| సచ్చినోడు | పొంగు | అలికిడి |
| సప్రున | బిరబిర | నేస్తాలు |
| తొక్కిసలాట | గుసగుస | వెల్లకిలా |
| గుడ్లు | ఒగ్గువలసి | దప్పిక |
| గుడ్లు | వెల్లకిలా | |

**4.2. అన్యదేశాలు**:

ఏ భాషలోనైనా పదాలు దేశ్యాలు (Indigenous), అన్యదేశాలు (Foreign) అని రెండు రకాలుగా ఉంటాయి. మూల భాషల నుంచి సంక్రమించినవి దేశ్యాలు, తదితరాలు అన్యదేశాలు. భాషలో కొత్త పదాలు చేరడానికి ముఖ్యమైన కారణం ఆదానం (Borrowing). సాధారణంగా ఒక భాషను మాట్లాడే ప్రజలు భౌగోళికంగా సమీపవర్తి భాషలనుంచి గాని, సాంఘిక, రాజకీయ, మత, సాంస్కృతిక, వాణిజ్య సంబంధాలవల్ల దూరవర్తి భాషలనుంచి గాని కొత్త పదజాలాన్ని గ్రహిస్తారు. ఒక భాషా వ్యవహర్త ఒక వస్తువుగాని, ఒక భావాన్ని గాని సూచించడానికి తగిన పదం తన భాషలో లేనప్పుడు తనకు సన్నిహిత సంబంధం గల వ్యవహర్త భాషలో ఆ పదం ఉంటే దాన్ని స్వీకరిస్తాడు. పరిపాలనా వ్యవస్థలో పర పాలకుల భాషలోని పదజాలం పరిపాలితుల భాషలో చేరే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వాణిజ్య సంబంధాలవల్ల భాషలు పదాలను పరస్పరం ఇచ్చి పుచ్చుకుంటాయి. ఇలాంటి పదాలను బట్టి భాషా వ్యవహర్తల సంబంధ స్వభావాన్ని ఊహించవచ్చు (తెలుగు భాష చరిత్ర:2014:313).

ద్రావిడ భాషా కుటుంబానికి చెందిన తెలుగును చారిత్రకంగా పరిశీలిస్తే ప్రాచీన దశలో తత్సమ తద్భవ పదజాలం ఎక్కువగా చేరినట్లు చెప్పవచ్చు. మహమ్మదీయుల పరిపాలన కాలంలో అరబిక్, పర్షియన్ భాషా పదాలు తెలుగు వారి రాజకీయ, సాంఘిక రంగాలలో వ్యవహారంలోకి వచ్చాయి. ఆ తరువాత వరుసగా పోర్చుగీసు, ఇంగ్లీషు మొదలైన యూరోపియన్ భాషల ప్రభావం తెలుగు పైన ఎక్కువగా కనిపిస్తుంది (తెలుగు భాష చరిత్ర:2014:314).

| | | |
|---|---|---|
| జిల్లా | డిమ్ | యువర్ |

| | | |
|---|---|---|
| ఢిల్లీ | మ్యూజిక్ | కేర్ |
| బస్ | లైట్లు | సూప్ |
| రోడ్డు | హెల్ప్ | సిన్ |
| హోటల్ | లాంగ్ | టెబిక్స్ |
| ఇంటర్నేషనల్ | మెడికల్ | యాక్షన్ |
| టేబుల్ | కిట్ | ట్రాన్స్‌ఫార్మేషన్ |
| ఎక్స్‌క్యూజుమి | ఇంజక్షన్ | సెల్స్ |
| డోంట్ | టెస్ట్ ట్యూబ్ బేబీ | వరల్డ్ |
| మైండ్ | క్రియేట్ | చీప్ |
| చైర్ | కారు | తాజ్‌మహల్ |
| థ్యాంక్యూ | ట్రైమివన్స్ బ్యాగ్ | ఆగ్రా |
| కెమికల్ | ఐయామ్ | మొగల్ |
| మెడిసిన్స్ | నేచర్ | పాదుషా |
| వెయిటర్ | నేమ్ | జహాపనా |
| హలో | రెలిజియస్ | జోహారు |
| కార్డ్ | వాట్ | యూనివర్సిటీ |
| ఆర్డర్ | కెన్ | ఎడ్యుకేషనల్ |
| జోక్ | సర్వ్ | టూర్ |
| ఫుడ్ | మెనూ | మోడల్స్ |
| ఫస్ట్ | బ్రింగ్ | అడ్వాన్స్‌మెంట్ |
| చెంబర్ | డిష్ | ట్రాన్స్‌ఫర్ |
| ల్యాబొరేటరీ | తమాషా | బిజీ |
| సెక్సీ | పెన్సిలిన్ జెల్లీ | ప్రయివేట్ |

| | | |
|---|---|---|
| రియాక్ట్ | నైస్ గర్ల్ | డాక్టర్ |
| ఫిక్స్ | వెన్ | జల్సా |
| ప్రాక్టీసు | ప్లీజ్ | మున్సిపాలిటీ |
| ఫాడర్ | ప్రామిస్ | షాడో |
| హాస్పిటల్ | అఫ్‌కోర్స్ | సెంటర్ |
| కారిడార్ | టేకప్ | టౌన్ |
| టీ | డిస్కస్ | బ్యాటరీలైట్ |
| ప్రెగ్నెంట్ | సెంట్ పర్సెంట్ | రాకెట్ |
| అబార్షన్ | ఆఫ్ట్రాల్ | ఇంజన్ |
| కప్ | కిడ్స్ | ఫెయిల్ |
| టైమ్ | సైన్స్ | మజా |
| ఆల్‌రైట్ | ఆపరేషన్ | కిలోమీటరు |
| స్టెతస్కోపు | సీరియస్ | జాకెట్టు |
| సిగరెట్ | బొంబాయి | పంచాయితీ |
| ఎస్కరేజ్ | నర్స్ | హిందూ |
| బాక్‌గ్రౌండ్ | పేమెంట్ | పబ్లిక్ |
| కేస్ | చెక్ | పేక |
| పర్సెంట్ | నిమిషం | ఇంటర్నేషనల్ |
| డిసిప్లిన్ | నాట్ | ప్రోగ్రామ్ |
| రాంగ్ | నెగ్లిజెన్స్ | హోల్‌సెల్ |
| ఆర్గ్యుమెంట్ | వోసర్ | సర్కస్ కంపెనీ |
| ఫోన్ కాల్ | బ్లీడింగ్ | ఇంటర్వ్యూ |
| లవర్ | ఫాలోమి | కార్డు |

| | | |
|---|---|---|
| బెడ్ | డాటర్ | సీక్రెట్ |
| లేట్ | రైల్వే స్టేషన్ | అపాయింట్ |
| టీనేజర్స్ | బస్టాండు | డ్యూటీ |
| టీపాయ్ | హాల్ | జాయిన్ |
| ప్రాబ్లమ్ | మార్కెట్టు | గెట్అప్ |
| ఫైనల్ | టిక్కెట్ | క్లాస్మెట్ |
| చెక్అప్ | పాంట్ | పిస్టల్ |
| మేనేజర్ | క్రాసింగ్ | ప్లీజ్ |
| దరఖాస్తు | డ్రస్ | సూట్కేస్ |
| సీనియర్ | పైసా | కుర్చీ |
| కాగడా | కిరోసిన్ | కారియర్ |
| బోనస్ | మూడ్ | కచ్చేరీ |
| ప్రమోషన్ | ఆఫీసర్ | మాష్టరు |
| ఫిట్టింగ్ | హూస్సేన్ సాగర్ | బక్కెట్ |
| కోర్టు | నాంపల్లి | మ్యాడ్ |
| రికార్డ్ | కార్నర్ | డూయింగ్ |
| రూల్స్ | సీట్ | హియర్ |
| ఇంక్రిమెంట్ | కేస్ | నాన్సెన్స్ |
| డిమాండ్ | విత్డ్రా | హూమన్ బీయింగ్స్ |
| రైల్ | టాక్సీ | బీస్ట్స్ |
| కిడ్నాప్ | మర్డర్ | నాప్కిన్ |
| యాక్సిడెంట్ | ఎంక్వయిరీ | ప్లాట్ ఫాం |
| కంపార్ట్మెంట్ | ఫైల్ | గార్డ్ విజిల్ |

| | | |
|---|---|---|
| కీస్ | రెస్పాన్సు | స్పీడ్ |
| బాయ్ | స్టార్టింగ్ | గేట్‌మాన్ |
| సెక్రెటెరియేట్ | క్రాప్ | ఫిట్ |
| ఎక్స్చేంజ్ | పోలీస్ | సౌత్ స్టేషన్ |
| పన్నీరు | వాచ్‌మెన్ | అండర్ బ్రిడ్జి |
| టాంక్ బండ్ | గ్లాస్ | ఎక్స్‌ప్రెస్ |
| షాపింగ్ | జేమ్స్‌బాండ్ | సడన్ బ్రేక్ |
| రూమ్ | డిస్ట్రబ్ | జీప్ |
| మిస్టర్ | కాలేజీ | టవర్ |
| టాప్ | వార్డ్ | పోస్టు |
| అర్జంట్ | డిస్చార్జ్ | గవర్నమెంట్ |
| ట్రబుల్ | రీడింగ్ | కెమికల్ |
| డిన్నర్ | అండర్ | యాక్షన్స్ |
| సోఫా | ఎగ్జామినేషన్ | సైంటిస్ట్ |
| గుడ్‌నైట్ | కండిషన్ | సాఫ్ట్ మెంటాలిటీ |
| డియ్ | రెడ్ బల్బ్ | ఉమెన్ |
| గేర్ | క్యాలెండర్ | షేవ్ |
| యాక్సిలేటర్ | స్పెషల్ వార్డ్ | ఇండియా |
| డ్రైవర్ | ఎలక్ట్రోమోటివ్ | జెనెటిక్ |
| లంగ్స్ | పోల్స్ | న్యూక్లిక్ యాసిడ్ |
| ఆపరేషన్ | ఎలక్షన్లు | గ్రాడ్యుయేట్ |
| సక్సెస్ | బులెట్ | కాన్ఫరెన్స్ |
| హర్ట్ | బెల్ట్ | పీల్ |

| | | |
|---|---|---|
| స్పెషలిస్ట్ | ట్రిగ్గర్ | లెక్చరర్ |
| స్టాండ్ | యార్ట్ | నెవర్ |
| స్టార్ట్ | గూడ్స్ షెడ్ | డిఫరెంట్ |
| ప్రాక్టికల్ | ప్యాసింజర్ | అప్లికేషన్ |
| బ్లెడ్ | బిజినెస్ | మాస్కో |
| రెడీ | పార్సల్ | సేఫ్ |
| కమాన్ | ఓవర్ బ్రిడ్జి | టేబుల్ కవర్ |
| క్విక్ | సెకండ్ షో | ఫోటో |
| గ్రూప్ | ఒలింపిక్స్ | కిచెన్ |
| ట్యూబ్ | డ్యూటీ | పాయిజన్ |
| జాబ్ | కానిస్టేబుల్ | సవాల్ |
| సిజర్స్ | స్టేషన్ | జెలసీ |
| థియేటర్ | టౌన్ | ఇంగ్లీష్ |
| అవాయిడబుల్ | సూపర్ మార్కెట్ | ట్రంగ్ రోడ్ |
| కమ్స్టన్ | బ్లడీ రోగ్ | రిలీఫ్ |
| జీన్ యాక్షన్ | కింగ్ సైజ్ | కూల్ డ్రింక్ |
| డియాకీస్ | నంబర్ | టిప్ టాప్ |
| రిబో న్యూక్లివ్ | టైం బాంబ్ | డోకు |
| ట్రాన్స్క్రిప్షన్ | రాస్కల్స్ | ముస్తాబు |
| అమనోయాసిడ్ | కాఫీ | క్లోజెస్ట్ |
| జీన్ హెతికల్ | హూపర్ | ప్రొడక్షన్స్ |
| స్ట్రక్చర్ | మైనర్ | షూటింగ్ |
| డెరివేషన్ | సెకన్ | కంట్రోలు |

| | | |
|---|---|---|
| పేపర్ | బ్యాంక్ | ఫైనల్ |
| బెర్త్ | నిప్పో ఫ్యాక్టరీ | హీరోయిన్ |
| సింగిల్ సీట్ | స్వారీ | రేస్ |
| సీరియస్ | సినీ కాంప్లెక్స్ | ప్రిస్టేజ్ |
| న్యూస్ | ఎయిర్ కండీషన్ | సెట్స్ |
| వరల్డ్ | ఆఫ్ | వాక్ |
| అడ్వాంటేజ్ | నోస్ | పైల్ స్టార్స్ |
| మాగజైన్ | షాప్ కీపర్ | డిస్ట్రిబ్యూటర్స్ |
| ఆఫర్ | ఆల్బమ్ | మిజరబుల్ |
| పోజ్ | సెలక్ట్ | ఈస్ట్మన్ |
| డెబోనీర్ | పినాకిని | అవుట్డోర్ |
| డిపార్ట్మెంట్ | ఫ్రెండ్స్ | వర్క్ |
| ఎబిలిటీ | బేర్ | మినిష్టర్ |
| హాబీ | పొజిషన్ | షెడ్యూల్ |
| ఈవినింగ్ | అడ్జస్ట్ | ఎగ్జామ్ |
| స్వీడు | డ్రైవర్ | మకాం |
| యూబ్రూట్ | రష్ | పోస్ట్పోన్ |
| డైలాగ్ | సెంట్రల్ | పిక్చర్ |
| షాట్ | రిసీవ్ | ఎక్స్ప్రెషన్ |
| ప్రొడ్యూసర్ | కాంపౌండ్ | ప్రెష్ మూడ్ |
| గార్డెన్ | బాత్రూమ్ | చాన్స్ |
| రిలాక్స్ | డైనింగ్ రూమ్ | ఆర్టిస్ట్ |
| కర్టెన్ | బెడ్ రూమ్ | కాల్ షీట్ |

| | | |
|---|---|---|
| ఆటోమాటిక్ | ఇంటరెస్ట్ | రిలీజు |
| ట్రాన్స్‌పరెంట్ | కాస్ట్లీ | మేరీనా బీచ్ |
| బ్లాక్ అండ్ వైట్ | లైఫ్ | మార్నింగ్ |
| కలర్ | ఫారిన్ | ప్లాటినం |
| డిస్కషన్ | ఎడిటింగ్ | జోక్ |
| టెలిగ్రాం | లక్ష్మీసన్స్ | సెక్రటరీ |
| పబ్లిసిటీ | స్టూడియో | క్రెడిట్స్ |
| ఇంటర్వెల్ | షెడ్యూల్ | ప్లాస్ |
| ఆలేస్పియర్ | డోన్ట్ తింక్ | బ్యూటిఫుల్ |
| డాగ్స్ | అదర్వైజ్ | మై డియర్ |
| డబ్బా | ఎఫెక్టు | అడ్రస్ |
| ఫిక్స్ | జులాజికల్ | క్లారిఫై |
| ఐస్ క్రీమ్ | గార్డెన్స్ | ఎంజలా డేవిస్ |
| మిలటరీ | | |

**4.3. జాతీయాలు – పరిచయం**:

చమత్కారం, నుడికట్టు, భాషీయం, నానుడి అనే పదాలను జాతీయానికి పర్యాయంగా వాడుతారు. జాతీయాల వాడకం భాషకు చక్కదనాన్ని, భావానికి చిక్కదనాన్ని, తేలికగా అర్థమయ్యే తీరును అందిస్తుంది. "అన్య భాషను నేర్చుకోవడం సులభం కాని, ఆ భాషలోని జాతీయాలను అవగాహన చేసుకోవడం గగనం" (విజయలక్ష్మి, మూలె:1991:1).

**జాతీయాలు – నిర్వచనాలు**:

జాతీయాలకు సాహితీ వేత్తలు, నిఘంటువులు ఇచ్చిన నిర్వచనాల ద్వారా వాటి స్వరూపాన్ని కొంత వరకు అర్థం చేసుకోవచ్చు.

(i) "సామాన్యంగా విడివిడిగా పొడి మాటలుగా ఉన్నవే అపూర్వ సమ్మేళనంలో ఆ మాటలకు విడివిడిగా దేనికి లేని ఏదో ఒక అపూర్వ భావ

వ్యక్తీకరణకు మూలమై విశిష్ట పదబంధాలుగా భాషలో నిలిచిపోతున్నాయి" (పదబంధ పారిజాం:1963:05).

(ii) "స్థూలంగా చెప్పాలంటే రెండు పదాలకు రెండు అర్థాలు వేరు వేరుగా ఉంటాయి. కాని రెండు పదాలు కలిస్తే మరో అర్థం వస్తుంది. అదే జాతీయాల ప్రత్యేకం" (వెంకటప్పయ్య, వెలగా:2013:07).

(iii) "Idiom – A phrase which means something different from the meaning of the separate words from which it is formed" (ఒక పదబంధంలోని విడివిడి పదాల అర్థాల కంటే వేరైన అర్థన్నిచ్చే దానిని జాతీయం అంటారు) (Longman Dictionary:1995).

(iv) "An expression established in the usage of a language that is peculiar to itself either in grammatical construction or in having a meaning that can't be derived as a whole from the conjoined meanings at it elements" (భాషా వ్యవహారంలో వ్యాకరణ నిర్మాణ పరంగాను లేదా దానిలోని విడివిడి పదాల అర్థాలను కలిపితే వచ్చే మొత్తం అర్థం కంటే వేరైన అర్థాన్నివ్వగలిగే ప్రత్యేకత కలిగిన అభివ్యక్తిని జాతీయం అంటారు (Websters Dictionary:2003:412).

(v) "An idiom is an expression whose meaning cannot be deduced from the literal definitions and the arrangement at its parts, but refers instead to a figurative meaning that is known only through common use" (సాధారణ నిర్వచనాల ద్వారా, దానిలోని విడివిడి పదాల అమరిక ద్వారా జాతీయం అర్థాన్ని గుర్తించలేం. జాతీయం అనేది ఆలంకారికార్థం కలిగిన ఒక అభివ్యక్తి. ఈ అర్థాన్ని రోజువారే వాడకం ద్వారా మాత్రమే తెలుసుకోగలం (Mohammad Reza Bateni:2010:05).

1. పడుగు పేకలోనే (పుట:1)
2. కడుపు తరుక్కుపోవడం (పుట:4)
3. గుండె చెరువయిపోవడం (పుట:4)
4. కాటికి కాళ్ళు చాచిన (పుట:5)
5. గుండె భారమవడం (పుట:14)
6. కట్టలు తెంచుకున్న కోపం (పుట:21)

7. యమధర్మరాజులా (పుట:24)

8. కొంపలు మునిగినట్లు (పుట:27)

9. ఆవురావురుమంటూ (పుట:25)

10. కొట్టు మిట్టాడుతుంటే (పుట:29)

11. తోక తొక్కిన నాగు (పుట:29)

12. గొడ్డు చాకిరి (పుట:40)

13. గుట్టు చప్పుడు కాకుండా (పుట:40)

14. మంత్ర ముగ్ధుడివలె (పుట:60)

15. గుండె బరువెక్కడం (పుట:74)

16. మనసు ముక్కలు చేయడం (పుట:87)

17. కుప్ప కూలిపోవడం (పుట:102)

18. చెంప లేసుకున్నాడు (పుట:105)

19. కోరలు పీకెయ్యాలి (పుట:106)

20. పోగయ్యారు (పుట:106)

21. కీలు బొమ్మలు (పుట:108)

22. కడుపు మంట (పుట:108)

23. నిప్పులు కక్కడం (పుట:108)

24. గంపల ఉపన్యాసాలు (పుట:102)

25. ముక్కుపచ్చలారని (పుట:105)

26. కుండ పోతగా వర్షం (పుట:110)

27. గర్భ దరిద్రుడు (పుట:116)

28. చిల్లిగవ్వ మిగలకుండా (పుట:117)

29. నోళ్ళు తెరచుకున్నాయి (పుట:117)

30. నీళ్ళు నమలడం (పుట:117)

31. కుందనపు బొమ్మలా (పుట:129)

32. పాలరాతి శిల్పం (పుట:129)

33. కొంప దీయడం (పుట:132)

34. దబాయించడం (పుట:132)

35. గుండె గొంతులోకి వచ్చింది (పుట:138)

36. అడ్డగాడిదల్లా (పుట:138)

37. కళ్ళకు కొవ్వెక్కి (పుట:138)

38. గుండెలు పిండేశాయి (పుట:138)

39. కొండను పిండి చేయడం (పుట:138)

40. భీష్మించడం (పుట:141)

41. పెదవి విరవడం (పుట:144)

42. శుద్ధ బుద్ధవతారం (పుట:144)

43. లెక్క చేయలేదు (పుట:144)

44. పేగులన్న చుట్ట బెట్టుకొని

45. రేసు గుర్రంలా (పుట:147)

46. కుంగి పోవడం (పుట:151)

47. పచ్చిగంగ కూడా ముట్టకుండా (పుట:155)

48. చెవిన పెట్టు (పుట:157)
49. మాటలు లెక్క పెట్టకుండా (పుట:159)
50. బావిలో కప్ప (పుట:149)
51. నోరూ కొట్టుకోవడం (పుట:152)
52. తేనెలో పడ్డ ఈగ (పుట:153)
53. గూబ గుయ్యిమనాలి (పుట:164)
54. పిడచ కట్టుకుపోవడం (పుట:177)
55. కొయ్యబారి పోవడం (పుట:201)
56. పుస్తకాల పురుగు (పుట:189)
57. కాకుల్లా పొడవడం (పుట:198)
58. మానోట మట్టికొట్టావ్ (పుట:25)

### 4.4. సామెతలు – పరిచయం:

సామ్యం అనే పదం నుండి సామెత అనే పదం ఏర్పడిందని చెబుతారు. సామెతలు ఒక జాతి జీవన విధానాన్ని తెలిపే వ్యాఖ్యానాల వంటివని చెప్పవచ్చు. భాషలోని సామెతలను అర్థం చేసుకోవాలంటే ఆ భాషా సంస్కృతులతో, జీవన విధానంతో, చారిత్రక అంశాలతో పరిచయం ఉండాలి.

### 4.4.1. సామెతలు – నిర్వచనాలు:

సామెత గురించి వివిధ సాహితీవేత్తల అభిప్రాయాలను చూద్దాం. సామెతకు సరియైన నిర్వచనం ఇవ్వడం సాధ్యం కాదనేది దివాకర్ల వెంకటావధాని గారి అభిప్రాయం. అతి వ్యాప్తి, అవ్యాప్తి దోషాలు లేకుండా సామెతను నిర్వచించడం కష్టం అని చెప్తూ వారు సామెతను ఈ విధంగా నిర్వచించారు.

(i) "సామెత అనగా జన వ్యవహారక్షుణ్ణమైన ఉక్తి అనే ఇప్పటికి తృప్తి పడవచ్చును. అనగా నలుగురి నోట పడగలిగిన మాట అని అర్థం" (వెంకటావధాని, దివాకర్ల:2007:03).

(ii) "విశ్వనాథ సత్యనారాయణగారు" ఒక పిండితార్థాన్ని కొద్ది మాటలతో చెబుతుంది సామెత" అన్నారు (వెంకటావధాని, దివాకర్ల:2007:31).

(iii) "ఉపదేశాత్మకంగాను, సందేశాత్మకంగాను మాత్రమే కాక, నిశిత విమర్శలు బాణంగాను ఉపయోగింప బడుతుంది సామెత. సామెతలో స్థూలమైన అర్థ నిర్ణయం వెనుక గంభీరమైన జీవన మధుర దర్శనం అవుతుంది. అందుకే సామెత చతురోక్తి అయింది! చమత్కారోక్తి అయింది! (వేదవతి, సి:1983:నుడి–నానుడినుండి).

(iv) "A short, generally known sentence of the folk which contains wisdom, truth, morals, and traditional views in a metaphorical, fixed and memorizable form and which is handed down from generation to generation" (సామాన్య జన వ్యవహారంలోని ఒక చిన్న వాక్యం జ్ఞానం, సత్యం, నియతి సంప్రదాయ భావనలు, ఆలంకారికత వంటి లక్షణాలు కలిగి, స్థిరమైన, గుర్తుండిపోయే రూపంతో తరాల తరబడి వ్యాప్తిలో ఉన్నప్పుడు దానిని సామెత చెప్పవచ్చు (Meider:1985:119).

(v) "A unit of meaning in a specific context through which the speaker and hearer arrives at the same meaning" (సందర్భానికి సరిపోయే అర్థాన్ని అందించే ప్రత్యేకమైన భాషా విభాగం. దీని ద్వారా మాట్లాడేవారు, వినేవారు ఒకే అర్థాన్ని గ్రహిస్తారు (2001:51).

(vi) "The proverb is a traditional, conversational, didactic genre with general meaning, a potential free conversational turn, preferable with figurative meaning" (సామెత అనేది సంప్రదాయకమైన, సంభాషణాత్మకమైన, సందేశాత్మకమైన ప్రక్రియ. చాలా వరకూ ఆలంకారిక శైలిలో, సులభంగా సమాచారాన్ని అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది (Norrick:1985:78).

(vii) "A short popular saying that expresses effectively some complete truth or useful thought" (పరిపూర్ణమైన సత్యాన్ని లేదా మంచి ఆలోచనను చెప్పే చిన్నదైన, బాగా వ్యాప్తిలో ఉన్న మాట) (Random House Dictionary).

(viii) "The Arabs say – A proverb is to speech what salt is to food" (సామెత అనేది భోజనంలో ఉప్పు లాంటిది) (Burton Egbert Stevenson:1948:1905).

సామెతల పుట్టుకను నిర్ణయించడం అసాధ్యం. ఎవరి అనుభవంలో నుండో వచ్చిన ఒక వాక్యం జనవ్యవహారంలో వ్యాప్తిని పొంది సామెతగా స్థిరపడుతుంది. జీవితంలోని అనేక సందర్భాలు, సంఘటనలు, సామెతల పుట్టుకకు కారణమౌతాయి. అందువల్ల సామెతల పుట్టుకను నిర్ధారించి చెప్పడమూ కష్టమే, ఒకవేళ చెప్పినా నమ్మడమూ కష్టమే.

| | | |
|---|---|---|
| 1. | పాత చెప్పు కంటే హీనం | (పుట:50) |
| 2. | ప్రతి బిడ్డ ఒక దీపం | (పుట:24) |
| 3. | ఆకలెత్తిన జంతువులు శవాన్ని పీక్కుతిన్నట్లు | (పుట:25) |
| 4. | పాత గుడ్డమీద అతుకులాగా | (పుట:50) |
| 5. | దరిద్రానికి మకుటం | (పుట:101) |
| 6. | పడగెత్తిన పామును పాపం అనకూడదు | (పుట:105) |
| 7. | పిల్ల కాకికేం తెలుసు ఉండేలు దెబ్బ | (పుట:105) |
| 8. | ఉడుంకెందుకు ఊళ్ళో పెత్తనం | (పుట:105) |
| 9. | పెద్దోళ్ళ మాట పెడ చెవిని పెట్టు | (పుట:105) |
| 10. | గద్దను చూచిన కోడిపిల్లలా | (పుట:114) |
| 11. | బలి చక్రవర్తి కండలు కోసి ఇచ్చినట్లు | (పుట:114) |
| 12. | వెయ్యి ఏనుగుల బలం | (పుట:127) |
| 13. | వెన్నతో బెట్టిన విద్య | (పుట:129) |
| 14. | తోక తొక్కిన త్రాచు | (పుట:136) |
| 15. | కొరడా దెబ్బలాంటి మాట | (పుట:134) |

16. పొగరు పట్టిన గుర్రంలా (పుట:135)
17. బురదలో పురుగుల్లా (పుట:147)
18. భర్త చనిపోయిన ఆవిడ మొహమాటానికి పోతే ఏదో అయినట్టు (పుట:145)
19. పచ్చి వెలక్కాయ పడ్డట్టయింది (పుట:154)
20. వెయ్యి కళ్ళతో ఎదురు చూడడం (పుట:163)

**4.5. తిట్లు**:

తిట్లు ఎందుకు తిడతారు అని ఎవర్ని అడిగినా సందేహాలు లేకుండా సమాధానం స్పష్టంగా చెప్తారు. "ఒళ్ళు మండితే" అని అంతటితో ఆ మనిషి తప్పుకొంటే సరి అలాగాక "ఎందుకు ఒళ్ళు మండుతుంది" అని మారు ప్రశ్న జోడిస్తే సమాధానం తిట్టు రూపంలో ఉంటుంది. ఈ సమయంలో కోపంతో ప్రేరేపించే తిట్టు అని చెప్పవచ్చు. నోరున్న ప్రతివారు తమ జీవితంలో ఏదో ఒక సందర్భంలో తిట్టుని అస్త్రంగా ప్రయోగిస్తారు, కొందరు సభ్యంగా తిడితే మరికొందరు అసభ్యంగా ఇంకా కొందరు అశ్లీలంగా తిట్టడం, తిట్టవలసిన సందర్భం వస్తే మానవ మర్యాదల్ని లెక్క చేయక తిట్లను ఉచ్చరించడం తిట్టేవారికున్న అలవాటు అని చెప్పవచ్చు.

1. ఛూ! నీయమ్మ (పుట:24)
2. నాయాల్ది (పుట:24)
3. దద్దమ్మ (పుట:56)
4. యదవ సచ్చినోడు (పుట:174)
5. ఊర కుక్క (పుట:107)
6. వొళ్ళు కొవ్వెక్కింది (పుట:103)
7. తిన్నదరగడంలేదా (పుట:107)
8. దొంగ నా కొడక (పుట:107)
9. ఈడెమ్మ (పుట:108)

10. దరిద్రుడు (పుట:101)
11. ఇడియట్స్ (పుట:144)
12. వెధవ (పుట:163)
13. రాస్కెల్ (పుట:164)
14. దుర్మార్గులు (పుట:202)
15. నాయాళ్ళు (పుట:200)

**4.6. ధ్వన్యనుకరణ పదాలు**:

భాషా నిర్మాణంలో శబ్దార్థ సంబంధం యాదృచ్ఛికం. నిర్హేతుకం. ఒకే వస్తువును తెలపడానికి వివిధ భాషా సమాజాల్లో భిన్నాలైన శాబ్దిక సంకేతాలు (పదాలు) ఉండడం, ఒకే భాషలోనే ఒక వస్తువును లేదా భావాన్ని తెలపడానికి రెండు మూడు పదాలుండటం, శబ్దార్థ పరిణామం పరస్పరాశ్రయాలు కాకపోవడం మొదలైన లక్షణాలను బట్టి శబ్దార్థాల మధ్య అవినాభావ సంబంధం లేదని శబ్దార్థ సంబంధం కేవలం యాదృచ్ఛికమేనని స్పష్టమౌతుంది. ధ్వన్యనుకరణం లేదా శబ్దానుకృత (Onomatopoetic) తో ఏర్పడ్డ పదాలు (కాకి, కోకిల, మేక ఇత్యాది) కొన్ని శబ్దార్థ సంబంధం ఉన్న పదాలుగా తూచవచ్చు. కాని ఇటువంటి పదాలు ఏ భాషలోనైనా వేళ్ళ మీద లెక్కింపదగినంత మాత్రంగానే ఉంటాయి (తెలుగు భాషా చరిత్ర:2014:442).

అర్థవేది (Semanticist) ఒక భాషలోని పదాల అర్థాన్ని రెండు విధాల పరిశీలించవచ్చు: 1) వివరణాత్మక పద్ధతి, 2) చారిత్రక పద్ధతి. ఒక కాలానికి లేదా దశకు మాత్రమే భాషను పరిమితం చేసుకొని వాని పూర్వాపరావస్థలతో సంబంధం లేకుండా పదాల అర్థ స్వరూపాన్ని లక్షణాలను వర్గీకరించి వివరించి చెప్పునప్పుడది వివరణాత్మక అర్థ విజ్ఞానం (Synchronic or descriptive semantics) అవుతుంది. ఒక భాషలోని పదాలలో వివిధ కాలాల్లో లేదా వివిధ దశల్లో జరిగిన అర్థ పరిణామాన్ని కాలక్రమ పద్ధతిలో చారిత్రక దృష్టిలో పరిశీలించి వివరించినప్పుడది చారిత్రక అర్థ విజ్ఞానం (Diachronic or historical semantics) అవుతుంది (తెలుగు భాష చరిత్ర:2014:443).

1. వెల వెల బోవడం (పుట:28)

| | | |
|---|---|---|
| 2. | బిక్కు బిక్కుమంటూ | (పుట:35) |
| 3. | రింగు రింగు | (పుట:41) |
| 4. | బిల బిలమని లేవడం | (పుట:98) |
| 5. | కిలకిల నవ్వడం | (పుట:136) |
| 6. | బిర్రుగా మెక్కి | (పుట:137) |
| 7. | గుండె దడదడ లాడడం | (పుట:177) |
| 8. | గడగడలాడడం | (పుట:25) |
| 9. | మిసమిస | (పుట:33) |
| 10. | కుమిలి కుమిలి | (పుట:26) |
| 11. | గడగడలాడడం | (పుట:40) |
| 12. | దబదబ కొట్టడం | (పుట:55) |
| 13. | గంపల గంపల | (పుట:102) |
| 14. | విలవిలలాడి పోవడం | (పుట:118) |
| 15. | బిలబిలా | (పుట:144) |
| 16. | గిలగిల తన్నుకోవడం | (పుట:146) |
| 17. | గబగబ | (పుట:165) |
| 18. | వెక్కి వెక్కి ఏడుస్తోంది | (పుట:178) |
| 19. | గుసగుసలు | (పుట:189) |
| 20. | బిరబిర | (పుట:192) |
| 21. | పకపకా నవ్వడం | (పుట:108) |
| 22. | బీదాబిక్కి | (పుట:106) |
| 23. | నిగనిగ | (పుట:144) |

24. టకటకా (పుట:165)

# అధ్యాయం –5
# జయంప్పు కృష్ణ కథలు – సమీక్ష

## 5. 1. కథా రచయితగా జయంప్పు కృష్ణ:

జయంపు కృష్ణగారు ఆధునిక కథా రచయితల్లో ఒగరుగా చెప్పవచ్చు. వివిధ రకాల సాహిత్య ప్రక్రియల్లో ప్రవేశం వుంది. కవిగా, కథా రచయితగా, నవలాకారునిగా, సీరియల్, సినిమా రచయితగా, వ్యాస రచయితగా పేరు పొందారు. నిత్య జీవితంలో జరిగే విషయాలను వస్తువులుగా గ్రహించి చక్కని కథలకు ప్రాణం పోశారు.

తెలుగు కథకుల్లో యదార్థ జీవితంలోని కఠోర వాస్తవికతను జయంపు కృష్ణ చిత్రించినంత కళాత్మకంగా మరో రచయిత చిత్రించలేదనుకుంటాను. తెలుగు వాళ్ళ జీవితంలో అట్టడుగున మసలే వివిధ అనుభూతుల ఆవిష్కరణ ఆయన కథల్లో చాలా సమర్థవంతంగా, శక్తివంతంగా జరుగుతుంది. జయంపు కృష్ణగారు చాలా కథలకు వస్తువు ఆర్థికంగా వెనుకబడిన శ్రామిక జనుల బాధలు, గాథలు, కలలు, కన్నీళ్ళు, సభ్యత, సంస్కారం, నాగరికత మొదలైన కృత్రిమ విలువలను దూరంగా ఉన్న ఈ శ్రామిక జనులు కథలుగా మలచటంలో జయంపు కృష్ణగారి కలం అద్వితీయంగా చెప్పవచ్చు. పేదరికంలో నిరంతరం పోరాడుతున్న వాళ్ళకు నాగరికత, సంస్కారం మొదలైన విలువలు గగనకుసుమాలు. రెక్కలు విరుచుకొని, నాలుగు డబ్బులు సంపాదించుకొని పొట్ట పోషించు కోవడంలోనే తమ సర్వస్వాన్ని కోల్పోతున్న ఈ అభాగ్య జనావళికి సమాజంలో సరియైన రక్షణ లేదు. పోలీసులు, అధికారులు, అదృష్టవంతులు మొదలైన వాళ్ళంతా వీళ్ళ రక్తాన్ని యింకా పీల్చుతూ తినడానికే పాటుపడుతున్నారు. ఆర్థికంగా వెనుకబడడంవల్ల పతీతులుగా, భ్రష్టులుగా మారిన ఈ దీనుల పక్షాన నిల్చుని వాళ్ళ బాధల్ని, గాథల్ని, కలల్ని, కన్నీళ్ళను తన శక్తివంతమైన అక్షరాల రూపంలోకి అనువదించి సాహిత్యాన్ని రూపకల్పన చేసిన, చేస్తున్న ఈనాటి రచయిత జయంపు కృష్ణగారు.

"భయం" కథలో వంశీ త్రాచుపామును చూసి తన స్నేహితులకు చెప్పడం వారు లేని పురాణాలు చెప్పి మరింతగా ఎక్కువగా భయపెడతారు. ఈ కథలో పాఠకునికి మన విశ్లేషణా ధోరణి కనబడుతుంది.

"చివరకు మిగిలేది" కథలో రాజి పొట్టకూటి కోసం రాత్రి పూట పడుపు వృత్తి చేస్తూ గడుపుతూ వుంటుంది. ఒకరోజు తన దగ్గరకు ఎవరూ రారు, ఆకలితో కనీసం టీకైనా వస్తే చాలని అనుకుంటూ ముష్టివాడి దగ్గరకు వెళ్ళి వాడు ఆకలి తీర్చి, తన ఆకలి తీర్చుకోవడం కోసం వెళుతుంటే పోలీసు అనే గద్ధ వచ్చి పావలాను తన్నుకుపోతుంది.

ఈతరం అమ్మాయిలు, అబ్బాయిలు చాలా ఫాస్ట్. ప్రేమించుకొని కాలు జారి అబార్షన్ కోసం వచ్చిన అమ్మాయికి ఆ డాక్టర్ అబార్షన్ చెయ్యడు. ఆ అమ్మాయి నాటు పద్ధతిలో చేయించుకుని చనిపోతుంది. ఆ అమ్మాయి ఆ డాక్టర్ ఫ్రెండ్ కూతురని చివరకు తెలుస్తుంది.

ఇలా జయంపు కృష్ణగారు ప్రతి కథలోను ఓహెన్రీ, మపాసా కవులలాగా కొసమెరుపుతో జీవిత రహస్యాన్ని చెప్పడానికి చక్కగా ప్రయత్నించారు.

**5.2. జయంపు కృష్ణ కథలు – దృక్పథం**:

జయంపు కృష్ణగారు సామాజిక దృక్పథ నేపథ్యంగా మాట్లాడుతూ సాహిత్య ప్రక్రియలు అన్నింటిలోనూ సామాజిక సమస్యనే ప్రధాన వస్తువులే ఉండాలన్న అభిప్రాయాన్ని వ్యక్తపరిచాడు.

సాహిత్యం ప్రజల కోసం అని గుర్తిస్తే ప్రజా జీవితం సాహిత్యంలో ప్రతిఫలించాలి. సర్వజన సంక్షేమ కాంక్ష, సాహిత్య లక్షణం అని నేడు గుర్తిస్తున్నాం. సామాజిక సమస్యలు సాహిత్యంలోని అన్ని ప్రక్రియలలో నేడు ప్రతిఫలిస్తున్నాయి. అయితే నవల, కథ, కథానికలతో ప్రజా జీవితం ప్రస్ఫుటంగా కనిపించే అవకాశం ఎక్కువ. అందుకే రచయిత అయిన జయంపు కృష్ణ కవిత కన్నా కథకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సమాజ స్థితిగతులను కథలలో చర్చించాడు. తీరని తన కవితాకాంక్షను కథలో, వాక్య నిర్మాణ క్రమంలో అభివ్యక్తీకరించారు. సమాజ జీవితం పట్ల తీవ్రమైన సంఘర్షణ ఉన్న జయంపు కృష్ణగారి వాస్తవికతను వర్తమానానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ రచనలు చేశారు. ప్రతి కథకుడు ఏదో ఒక ప్రయోజనాన్ని ఆశించే కథ రాస్తారు. జయంపు కృష్ణ కథలకు కూడా ఒక ప్రయోజనం వుంది అనుకుంటే అది మొదటిగా కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, చలం వంటి కవులు స్త్రీలకు ఇచ్చిన స్త్రీ స్వేచ్ఛ తన కథల్లో కనిపిస్తుంది.

ప్రతి రచయిత ఏదో ఒక సంఘటనలో ప్రేరేపితుడవుతాడు. ఆ సంఘటన ద్వారా తన లక్ష్యాన్ని నిర్ణయించుకుంటారు. అనుభూతిని జోడిస్తాడు. కథ అల్లుకుంటూ పోతాడు. జయంపు కృష్ణగారు జీవితంలో అనుభవాలను జోడించి తన దృక్పథంతో అందంగా తీర్చిదిద్దారు.

**5.3. సందేశం**:

సమకాలీన కథలు మరింత పదును తేలాయి. చక్కని కథలు మరికొంత కొత్తగా రావడం గమనార్హం అంటే జయంపు కృష్ణగారి ప్రతి కథలో మనముందున్న సమాజానికి మంచి మార్గంలో నడిపే విధంగా వున్నాయి.

ఈ సమాజంలోని స్త్రీని తక్కువగా చూడవద్దని "నంది వర్ధనం" కథలో తులసి తన భర్త చెడు అలవాట్లను గమనించి శోభనం నాటి రాత్రి దగ్గరకు రానివ్వదు, గోవర్ధన్ ఆ విషయం మనస్సులో పెట్టుకుని తులసిని పుట్టింటికి తరిమేస్తాడు. ధైర్యంతో హస్తకళా నైపుణ్యంతో తనకు తానుగా సమాజంలో నిలబడుతుంది. "ఆడవాళ్ళూ! మీరు గులాబీలు" కథలో ప్రేమ అనే ఆకర్షణకు గురై తొందరపడి తప్పు చేస్తే ఏమవుతుందో ఈ కథ ద్వారా తెలియజేశారు.

మనిషికి ఉండకూడనిది భయం. భయానికి తర్కం ఉండదు. విచక్షణ ఉండదు. మనసు భయానికి లొంగిపోతే ఏమౌతుందన్నది "భయం" కథ. అలానే అధికారం చేతుల్లో వ్యక్తులు కింది తరగతి వర్గాలను ఎలా బెదిరించి బతుకుతారో "దుంప రాష్ట్రం" కథ ద్వారా చెప్పారు.

ప్రభుత్వ ఆఫీసుల్లో, హాస్పిటల్లో చిన్న పెద్ద తేడా లేకుండా లంచాలతో ఏ విధంగా దోచుకుంటున్నారో "ఆపరేషన్" కథలో అలానే రేషన్ డీలర్లు ప్రజలకు రేషన్ ఇవ్వకుండా మింగేస్తున్న విధానాలను "గబ్బు సవురు" లాంటి కథల ద్వారా ఎండగట్టారు.

మానవునికి ఆరోగ్యం సరిలేకపోతే డాక్టర్ దగ్గరకు వెళ్తాం. వారిని మనం దేవునిగా చెప్పుకుంటాం. వారు ఈరోజు డబ్బుకు ఆశపడి చిన్న రోగానికి కూడా పెద్ద మొత్తంలో పీడిస్తున్నటువంటి విధానాన్ని "నేను బతకొద్దా?" కథలో చెప్పారు. పెట్టుబడి వర్గం వెట్టిచాకిరి చేయించుకుంటున్న విధానం "కన్నీటి ముత్యాలు". అధికారాలను చెలాయించే గ్రామాధికారులు చిన్న వర్గం వారి మానాన్ని దోచుకోవడం, వారిని ఎదిరించి ఎలా నిలబడాలని అనేది "ఈ సమాజం చిగిర్చేదెప్పుడు" కథల్లో తెలిపారు.

ఈ విధంగా తన కథల ద్వారా నేటి సమాజానికి సందేశాలను అందించారు.

***

# ముగింపు

జయంపు కృష్ణగారు ఆధునిక కథా రచయితల్లో ఒకరుగా చెప్పవచ్చు. బహుముఖ ప్రజ్ఞాశాలి, వివిధ రకాల సాహిత్య ప్రక్రియల్లో ప్రవేశం ఉంది. కవిగా, కథా రచయితగా, నవలాకారునిగా, సీరియల్, సినిమా రచయితగా, వ్యాస రచయితగా పేరు పొందారు. నిత్య జీవితంలో జరిగే కుటుంబ, ఆర్థిక, రాజకీయ, సాంఘిక సమస్యలను తీసుకుని మన చుట్టూ ఉండే మనుషులను పాత్రలుగా మలిచారు. "జయంపు కృష్ణ కథలు" సంపుటంలో ముప్పై రెండు కథలున్నాయి. నెల్లూరు జిల్లాలో పుట్టి పెరిగినందున ఆ ప్రాంత ప్రజల జీవనం, సంస్కృతి, ఆచార వ్యవహారాల మాండలికాలు ప్రతిఫలించేటట్లు కథలను తీర్చిదిద్దారు. వీరి రచనలపై గుడిపాటి వెంకటచలం, కొడవటిగంటి కుటుంబరావు, శరత్ చంద్ర, ఠాగూర్, దేవులపల్లి కృష్ణశాస్త్రి, శ్రీరంగం శ్రీనివాసరావు వంటి కవుల ప్రభావం కనబడుతుంది. పాశ్చాత్య రచయితలైన మపాసా, ఓహెన్రీ కథల ప్రభావం వీరు రచించిన కథల్లో "కొసమెరుపు", "చమత్కృతి" కనిపిస్తుంది.

మొదటి అధ్యాయం "జయంపు కృష్ణ జీవిత రేఖలు"లో రచయిత బాల్యం, విద్యాభ్యాసం, కుటుంబ జీవితం, ఉద్యోగ జీవితం, రచనా నేపథ్యం, సాహిత్య పురస్కారాలు, అనువాదాలు, సినిమా, టి.వి. రంగ ప్రవేశాలను గురించి చెప్పాను.

రెండవ అధ్యాయం "జయంపు కృష్ణ కథలు – ఇతివృత్త పరిశీలన"లో సంపుటంలోని ఇతివృత్తాలను వాస్తవికతా దృక్కోణం నుండి విశ్లేషించే ప్రయత్నం చేశాను.

మూడవ అధ్యాయం "జయంపు కృష్ణ కథలు – విశ్లేషణ"లో వస్తువు, పాత్ర చిత్రణ, కథన శిల్పం, సంఘటన ఘటనా శిల్పం, సంఘర్షణోత్పాదక శిల్పం, సన్నివేశ కల్పనా శిల్పం, వర్ణనా శిల్పం, శీర్షికా శిల్పాల గురించి చర్చించాను. కథల్లోని భాష, శైలిలను రచయిత దృష్టిని, సంఘర్షణ, సన్నివేశ కల్పనలను కథల్లో రచయిత చెప్పిన ఉదాహరణలతో వివరించాను.

నాల్గవ అధ్యాయంలో "భాషా విశేషాలు"లో మాండలిక పదాలు, అన్యదేశాలు, జాతీయాలు, సామెతలు, తిట్లు, ధ్వన్యనుకరణ పదాలను రచయిత సందర్భోచితంగా వాడిన తీరును వివరించాను.

ఐదవ అధ్యాయంలో "జయంపు కృష్ణ కథలు – సమీక్ష"లో కథా రచయితగా జయంపు కృష్ణ గురించి కథల దృక్పథాన్ని, సమాజానికి ఏ విధంగా సందేశం అందించారో సమీక్షలో తెలిపాను.

***

**ఉపయుక్త గ్రంథసూచి:**


1. కృష్ణమూర్తి, భద్రిరాజు. 2014. **తెలుగు భాషా చరిత్ర**. హైదరాబాదు: తెలుగు విశ్వవిద్యాలయం.
2. చంద్రశేఖర రెడ్డి, రాచపాళెం, బ్రహ్మానంద, హెచ్.ఎస్. 2010. **సాహిత్య పరిశోధన సూత్రాలు**. హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
3. చైతన్య, ఎ.వి.వి.కె. 2016. **కన్యాశుల్కం నాటకం – జాతీయాలు, సామెతలు, అనువాద పరిశీలన**. ఎం.ఫిల్. సిద్ధాంత వ్యాసం. హైదరాబాదు విశ్వవిద్యాలయం.
4. జయప్రకాశ్, ఎస్. 2011. **పరిశోధన విధానం**. హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
5. దక్షిణామూర్తి, పోరంకి. 1989, 2009. **కథానిక స్వరూప స్వభావాలు**. హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
6. నిత్యానందరావు, వెలుదండ. 2012. **విశ్వవిద్యాలయాలలో తెలుగు పరిశోధన**. హైదరాబాదు: ఓమ్ సాయి గ్రాఫిక్స్.
7. ప్రభావతి, డక్కా. 2013. **నెల్లూరు జిల్లా కథా సాహిత్యం – మాండలిక పరిశీలన**. పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథం. హైదరాబాదు విశ్వవిద్యాలయం.
8. బలరాం, కచ్చుళ్ళ. 2014. **ఒకరాత్రి – రెండు స్వప్నాలు కథా సంపుటి – పరిశీలన**. ఎం.ఫిల్. సిద్ధాంత వ్యాసం. హైదరాబాదు విశ్వవిద్యాలయం.
9. బ్రౌన్, చార్లెస్ ఫిలిప్. 2012. **బ్రౌణ్య తెలుగు–ఇంగ్లీషు నిఘంటువు**. విజయవాడ: విక్టరీ పబ్లికేషన్స్.
10. రాధాకృష్ణ, బూదరాజు. 1894. **తెలుగు మాండలికాలు**. హైదరాబాదు: అనంతపురం జిల్లా తెలుగు అకాడమీ.
11. రామనరస్సయ్య, టి.వి. 2006. **తెలుగు సామెతలు**. హైదరాబాదు: తెలుగు విశ్వవిద్యాలయ ఆర్థిక సహాయంతో ముద్రితం.

12. లక్ష్మీకాంతం, పింగళి. 1985. **సాహిత్య శిల్ప సమీక్ష**. విజయవాడ: గంగాధర పబ్లికేషన్స్.
13. విజయలక్ష్మి, మూలె. 1999. **తెలుగు జాతీయాల కోశం**. తిరుపతి: యమ్బి యమ్మార్ పబ్లికేషన్స్.
14. వెంకటసుబ్బయ్య, వల్లంపాటి. 1989. **నవలా శిల్పం**. హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
15. వెంకటసుబ్బయ్య, వల్లంపాటి. 2013. **తెలుగు జాతీయాలు**. విజయవాడ: నవరత్న బుక్ హౌస్.
16. వెంకటావధాని, దివాకర్ల; యశోదారెడ్డి, పి.; కోదండరామిరెడ్డి, మరువూరు. 2007. **తెలుగు సామెతలు**. హైదరాబాదు: పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయం.
17. శరత్ జ్యోత్స్నారాణి, యస్. 2003. **స్వాతంత్ర్యానంతర తెలుగు కవిత, వస్తువు, రూపం, శిల్పం**. హైదరాబాదు: జ్యోత్స్నా కళాపీఠం.
18. సుందరరాజు, నాగప్పగారి. 1994. **పులికంటి కృష్ణారెడ్డి కథలు – ఒక పరిశీలన**. ఎం.ఫిల్. సిద్ధాంత వ్యాసం. హైదరాబాదు విశ్వవిద్యాలయం.
19. సుబ్బాచారి, పులికొండ. 2014. **పరిశోధనా విధానం సిద్ధాంత గ్రంథ రచన**. స్వీయ ముద్రణ: ద్రావిడ విశ్వవిద్యాలయం.

# అనుబంధం - 1
# రచయితపై సాహితీవేత్తల అభిప్రాయాలు

**1. బీనాదేవి (ఆంధ్రప్రభ – సాహితీ గవాక్షం:26–8–96)**:

కథ రాయడం కష్టం. చిన్న కథ రాయడం మరీ కష్టం. ఈ చిన్న కథకి ముగింపు మరీ మరీ కష్టం. అతి చిన్న కథ రాసి, ఆఖర్న గమ్మత్తైన ట్విస్టు ఇచ్చిన రచయితలు ఇంగ్లీషులో "ఓహెన్రీ", మొపాసా, సాకీ ముగ్గురే ఉన్నారు. తెలుగులో ఎవరూ లేరే అన్న బాధ ఒకప్పుడు ఉండేది. ఇప్పుడు జయంపు కృష్ణగారి కథలు చదివాక ఆ బాధ అర్థ రహితం అనిపించింది, సంతోషం వేసింది.

మనిషికి ఉండకూడనిది భయం. భయానికి తర్కం ఉండదు. విచక్షణ ఉండదు. మనసు భయానికి లొంగిపోతే ఏమౌతుందన్నది "భయం" కథ.

ఈతరం అమ్మాయిలు, అబ్బాయిలు చాలా ఫాస్ట్. ప్రేమించుకొని కాలుజారి అబార్షన్ కోసం వచ్చిన అమ్మాయికి ఆ డాక్టర్ అబార్షన్ చెయ్యడు. ఆ అమ్మాయి నాటు పద్ధతిలో చేయించుకొని చచ్చిపోతుంది. ఆ అమ్మాయి ఆ డాక్టర్ ఫ్రెండ్ కూతురన్నది కొసమెరుపు. అన్ని కథలు చర్చించనవసరం లేదు. సంభవం కూడా కాదు. ఈ రచయిత కథలన్నిటి ముగింపులోని ట్విస్టు ఉంటుంది. ఇది ఇలాగే ముగిస్తే బావుంటుందనిపిస్తుంది. "రూపాయికి బానిసై దాని చుట్టూ జపం చేస్తున్నాడు నేటి మనిషి, నేడు లోకంలో దుఃఖానికి మూల కారణం డబ్బు" అంటాడు. "ప్రాణం ఖరీదు" కథలో కృష్ణగారు! ఎంత నిజం!! మల్లాది వారిని ఎవరూ ఇంతవరకు అనుకరించలేదు, లేరు కూడా.

ఆ శైలి, ఆ కథనం మరెవ్వరికి రాలేదు. కాని "ఓ పూచిన పువ్వు" కథ చదివాక అందులో చలం ప్రభావం ఉందని రచయిత చెప్పుకున్నా, మల్లాది వారి ప్రభావమే నాకు కనిపించింది. అన్ని కథలు ఊహల్లో కాకుండా జీవితంలోంచి పుట్టినవే. ప్రతి కథ ఎప్పుడో ఎవరికో జరిగిందనిపిస్తుంది.

**2. అడిగోప్పుల వెంకటరత్నమ్ (తిరుపతి, 4–4–2005)**:

సైకిలెక్కగలవా? కథ వస్తువు కొత్తది. నడిపిన తీరు గొప్పది. కథ చివర్న ముడి విప్పేరు. అంతవరకు పాఠకు దివి ముడి ఎక్కడుందో తేలీలేదు. వెన్నెల విరిసినట్టు నక్షత్రాలు మెరిచినట్టు, పువ్వుల వాన కురిసినట్టు ఉంది కథ.

# అనుబంధం - 2
# రచయితతో ఇంటర్వ్యూ

1. సాహిత్య ప్రక్రియలన్నింటిలో మీకు నచ్చిన ప్రక్రియ గురించి చెప్పండి?

సాహిత్య ప్రక్రియలన్నింటిలో నాకు నచ్చిన ప్రక్రియ కథ. కథ రాయగలగడం ఒక గొప్ప వరం. అందులో చిన్న విషయం వుండొచ్చు – ఒక బ్రహ్మాండమైన అంశం వుండొచ్చు. దాని ఇముడ్చే శక్తి కథకునికి వుండాలి. అప్పుడే ఆ కథ గొప్పగా వుంటుంది. ఈ సందర్భంగా ఒక విషయం ప్రఖ్యాత యన్.ఆర్. నందిగారు నేను మదరాసులో కలిసిన సందర్భంలో ఒక మాట అన్నారు నాతో. మేం కలవడం అదే మొదటిసారి. అందుకే ఆయన యిలా అన్నారు – "కృష్ణగారూ! మీ పేరు నాకు ఎందుకు గుర్తుండిపోయిందంటే – సినిమా జీవితం – సినిమా రంగం గురించి నేను 'సినీ జనారణ్యం' అనే ఓ నవల రాశాను. కానీ, మీరు "ఆంధ్రప్రభ" వారపత్రికకు అదే సినిమారంగం గురించి "ఈస్ట్‌మన్ కలర్ ప్రేమ" అనే ఓ కథ రాశారు. నేనది చదవడం తటస్థించింది. అబ్బ ఎవరీ రచయిత? అనుకున్నాను. కారణం ఆ రంగం గురించి నా నవలలో ఎంత రాశానో – అంతా మీరు ఒక్క కథలో ఇమడ్చగలిగారు. కంగ్రాట్స్. అందుకే మీరు నాకు గుర్తుండిపోయారు" అంటూ అభినందించారు. అదో గుర్తుంచుకున్న విషయం. "మరో మొహంజోధారా" లాంటి గొప్ప నాటకం, "నైమీశారణ్యం" లాంటి గొప్ప నవల రాసిన నందిగారు "కథ"కు ఎంతో ప్రాముఖ్యమిచ్చారు. అలానే ప్రఖ్యాత రచయిత మల్లాది వెంకటకృష్ణమూర్తిగారు – "వందేళ్ళ తెలుగు కథ"ను గూర్చి విపుల మాసపత్రికలో వ్యాసం రాస్తూ – తెలుగు కథను పరిపుష్టం చేసిన రచయితలలో నా పేరు, నేను రాసిన "భయం" కథను ప్రస్తావిస్తూ, ప్రశంసించారు. అలా కథకే కాదు – ఆ కథను రాసిన నాకూ ఒక 'ల్యాండ్ మార్కు' లాంటి గుర్తింపునిచ్చారు.

కథకు, కథానికకు, మినీ కథకు, కాలం దాటని కథకు లేదా ప్రతి కథకునికి తెలిసుండాలి. కథ నిడివి తగ్గే కొద్దీ – కథలో చిక్కన ఎక్కువ కావాలి. కథ హరిత మెరుపుతో మెరవాలి. చురుగ్గా వెళ్ళి పాఠకుని హృదయంలో సముచిత స్థానం సమకూర్చుకోవాలి. అదీ నా అభిప్రాయం.

2. మీకు నచ్చిన కథా రచయితలు ఎవరు?

నాకు బాగా నచ్చిన కథా రచయితలు రవీంద్రనాథ్ టాగూర్, చలం, ఓ హెన్రీ, బుచ్చిబాబు, శరత్‌బాబు తదితరులు.

3. మీ దృష్టిలో కథలు ఏవిధంగా ఉండాలనుకుంటున్నారు?

కథ 'ఓ షుగర్ కోటెడ్ పిల్'లా వుండాలి. అంటే పాఠకుణ్ణి ముందు తీయగా తనవైపు లాక్కొని, అతనిలో దాక్కుని – చివరకు అతనిలో వున్న చెడుని బయటకు లాగేలా వుండాలి. మరి మంచివాళ్ల హృదయానికి హాయిని కూర్చేలా వుండగలగాలి, దిక్సూచిలా పనిచేయాలి. మంచి చిహ్నాన్ని చూసిన అనుభూతికి లోను కావాలి, నిండైన తృప్తి కలగాలి.

4. మీరు కథలు రాయడానికి దోహదం చేసిన పరిస్థితులు ఏమిటి?

నేను కథలు రాయడానికి దోహదం చేసింది – ఎన్నో మంచి కథలు, సాహిత్యం చదవడమే. మొదట సముద్రాన్ని చూసిన సంబరాన్ని – "సంధ్యా సమయం – సాగర తీరం" అంటూ అక్షరబద్ధం చేశాను. దానికన్నా ముందు ప్రాథమిక పాఠశాలలో చదివే సమయంలో – ఒక మాష్టారు చెప్పిన "ముగ్గురు సోమరులు" అన్న కథ విని – మధ్యాహ్నము సమయంలో ఆ కథ ఒక చిన్న నాటికగా 40 పేజీల పుస్తకంలో రాసి – ఆ మాష్టారుకి చూపించడం జరిగింది. ఆయన అది చదివి – ఈ చిన్న వయస్సులో నీకీ ఆలోచన రావడం బావుంది. అయితే ముందు నువ్వు చదువు మీద దృష్టి పెట్టు – అని సున్నితంగా మందలించారు.

హైస్కూల్‌లో స్కూలు మ్యాగజైన్‌కు నేను రాసిన గేయం "ఆరాధనా? ఆవేదనా?" చదివిన జిల్లా విద్యాశాఖాధికారి ప్రశంసించిన తీరు మరచిపోలేను. అలాగే కాలేజీ చదివే సమయంలో నా క్లాస్‌మేట్ ఓ అమ్మాయిని ప్రేమించాడు. ఆ అమ్మాయికేమో రచయితలంటే ప్రాణం. అందుకే కాలేజీ మ్యాగజైన్‌కు ఓ కథ రాయమని అడిగాడు. వాడికేమో ఆ టాలెంట్ లేదు. నా దగ్గర కొచ్చి మొరపెట్టుకున్నాడు. అది నాకో ఆసరా అయ్యింది. నామీద నాకు ఓ భరోసా ఏర్పడింది. వెంటనే వాడు నాకోసం ఓ కథ రాయి, అది నా పేరుతో మ్యాగజైన్‌లో వేయించుకుంటా. అలా అయితే ఆ అమ్మాయి నాకు దక్కుతుంది – అని ప్రాధేయపడ్డాడు. వెంటనే నేను "ఓ కథ రాయాలి" అనే పేరుతో ఓ కథ రాసి యిచ్చాను. అదే నా మొదటి కథ. దాంతో వాడి ప్రేమ ఫలించి, పెళ్ళి కూడా అయిపోయింది ఆ అమ్మాయితో. అలా మొదలయింది నా కథా రచన ప్రక్రియ 'శుభం' పలుకుతూ.

5. మీ కథలు ద్వారా ప్రధానంగా చెప్పదలచుకున్న అంశం ఏమిటి?

కథలు మనిషి – ఐ మీన్ పాఠకుడి హృదయావిష్కరణకు దోహదపడాలి – అన్నదే నాకు ప్రధానాంశం. కథ పాఠకుణ్ణి ఆలోచనలో పడేయ్యాలి, మథన పడాలి, పరిష్కార మార్గంలో పయనించగలగాలి, కథ పాఠకుణ్ణి కదిలించగలిగాలి, దశానిర్దేశం చేయగలగాలి. అదో మానసిక తృప్తికి మార్గదర్శి కాగలగాలి.

6. మీ కథల్లోని రాజకీయ, సామాజిక అంశాల గురించి మీ అభిప్రాయం?

నా కథల్లో రాజకీయాంశంకానీ, సామాజిక అంశంగాని 'యాంతటిక్'గా వుంటుంది. సెటైరిక్‌గా సాగుతుంది. దానికి ఉదాహరణ "స్వర్ణ భారతం", "రాజకీయ దర్పణం" అనే కథలు, అలాగే "దుంప రాష్ట్రం" అనే కథ కూడా. సమాజంలో వుండే మూఢాచారాలు, కులవివక్ష, వరకట్న దురాచార పరిహారం – లాంటి సమస్యలను ఎత్తిచూపి – పరిష్కార మార్గాలు సూచించడం. స్త్రీలోని శక్తిని వెలికి తీయడం ద్వారా – వారు వారి సమస్యలను ఎదుర్కొనే అవగాహన ప్రేరేపించడం, "నందివర్ధనం", "ఆడవాళ్ళూ! మీరు గులాబీలు", "కన్నీటి ముత్యాలు", "చివరకు మిగిలేది", "పువ్వులన్నీ పూజకే", "ఈ సమాజం చిగిర్చేదెప్పుడు?", "యువతుల యుద్ధం" లాంటి కథలెన్నో పై భావాలను వెలుగెత్తుతాయి.

7. మీ కథలు సమాజానికి ఏ విధంగా ఉపయోగపడతాయి అనుకుంటున్నారు?

వ్యక్తికి, సమాజానికి ఉపయోగపడని ఏ రచన అయినా వ్యర్థమేననేది నా అభిప్రాయం. "సమసమాజం" నా కల. ఆ దారిలోనే నా కథలన్నీ సాగుతాయి. అందుకు ముఖ్యమైన అవసరం చదువు. చదువే మనిషికి వెలుగు – విలువ అని నేను నమ్ముతాను. నా కథలు ఈ అంశాలకు సంబంధించిన వెలుగు కాగడాలని నా నమ్మకం.

8. సమకాలీన కథలపై మీ అభిప్రాయం?

సమకాలీన కథలు మరింత పదును తేలాయి. చక్కని కథలు, సరికొత్త ప్రక్రియలలో రావడం గమనార్హం. తెలుగు కథ మరింత చావ తేలుతోంది. జగజ్జేయమానంగా వెలుగుతోంది. అయితే ఇంకా కాస్త చిక్కబడాల్సిన అవసరం వుంది – అనిపిస్తోంది నాకు.

9. కథకుడిగా "జయంపు కృష్ణ కథల సంపుటం" మీకు ఎంత వరకు సంతృప్తినిచ్చింది?

నా కథల సంపుటి "జయంపు కృష్ణ కథలు" చాలా ఆర్థిక యిబ్బందుల్లో వేయగలిగాను. ప్రసవ సమయంలో ఎంత బాధననుభవించినా – పుట్టిన బిడ్డను చూశాక ఎంత ఆనందం కలుగుతుందో – అంతటి ఆనందాన్ని పొందాను ఈ సంపుటి బయటకు వచ్చాక.

మనసులో కదలిక తెచ్చేది కథ. మనిషిలో అదుపును కలిగించేది కథ. ఆత్మావలోకనానికి, ఆత్మ విశ్వాసానికి, ఆత్మ వికాసానికి – కథ ప్రతీక కావాలి. అలాంటి అంశాలతో ఈ సంపుటిలోని కథలకు ప్రాణ ప్రతిష్ఠ చేయడం జరిగింది. కథ కానీ, నవలగానీ, పాట కానీ – ఏది రాసినా జయంపు కృష్ణది ఒక విలక్షణమైన ధోరణి, ఆకర్షణీయమైన బాణీ. వివిధ పత్రికలలో వందకి పైగా కథానికలు రాసిన కృష్ణ – వాటిలో ఆణిముత్యాలను కొన్నిటిని ఏరి, ఒక సంపుటిగా మార్చి "జయంపు కృష్ణ కథలు"గా ప్రచురించాను. వీరి ప్రతి కథానికలోనూ ఏదో ఒక ప్రత్యేకత, కొసమెరుపు, చమత్కృతి కనిపిస్తాయి. అంతరంగ మథనాన్ని అందంగా ఆవిష్కరించగల చేవ వీరి రచనలన్నిటిలోనూ కనిపిస్తుంది – అంటూ న్యూఢిల్లీ నుంచి డాక్టర్ మహీధర్ నళినీమోహన్ గారు ముందుమాటలో ప్రశంసించారు. అంతకంటే తృప్తి నాకింకేముంటుంది.

ఇప్పటికీ కథలు రాస్తూనే వున్నాను, రాస్తూనే వుంటాను. ప్రతి కథలో ఏదో ఒక కదలిక, ప్రతి కథ డిజైన్‌లో ఏదో ఒక కళ, ప్రతి కథలో ఏదో ఒక ఆశావహ దృక్పథం ఉండాలని నా తపన. ఈ తపనలో, ఈ తపస్సులో మరెన్నో కథలు మహత్తరంగా రాయాలన్న ఆసక్తి, ఆ శక్తి నాకున్నాయని విశ్వసిస్తున్నాను.

10. మీ ప్రాంతీయత మీ కథలు మీద ఎంతవరకు ప్రభావం చూపింది?

నాదీ నెల్లూరు జిల్లా. నెల్లూరు గడ్డపై పుట్టిన కవి తిక్కన సోమయాజి నాకు ఆదర్శ ప్రాయుడు. అంతే కాదు సింహపురి సీమలో చాలామంది కవులు, రచయితలు పేరెన్నిక కలిగినవారు వున్నారు. వారిలో డా॥ బెజవాడ గోపాలరెడ్డిగారి సన్నిధిలో నాకు చోటు దక్కడం నాకు కొండంత బలం ఇచ్చింది. నెల్లూరు జిల్లా నుంచి ప్రకాశం జిల్లా విడిపోక ముందు – గుఱ్ఱం జాషువా కవి కూడా నెల్లూరు జిల్లావారే. అలాగే శ్రీయుతులు దువ్వూరు

రామిరెడ్డి, కళాప్రపూర్ణ కోదండరామిరెడ్డిగారు, పఠాభి మొదలగువారు లబ్ధ ప్రతిష్ఠులే వారందరి ప్రభావం నామీద వుంది.

నెల్లూరి యాస ఒక విలక్షణమైనది. ఆ మాండలీకాలు ఒక ప్రత్యేకతను సంతరించుకుని వున్నాయి. అలా ఆ యాసలో, ఆ భాషలో నేను "బులుగు రిబ్బను" అనే ఓ కథ రాశాను. అది ఆలిండియా రేడియో విజయవాడ కేంద్రం ప్రసారం చేసింది. నాకు మంచి పేరు తెచ్చింది.

11. మీ కథల్లో ప్రత్యేకంగా కనిపించే సైన్స్ ఫిక్షన్ కథల గురించి మీ అభిప్రాయం ఏమిటి?

సైన్స్ అతి తక్కువ టైంలో మహా వేగంగా విశ్వవ్యాప్తం అయ్యింది. విప్లవాత్మక మార్పులు తెచ్చింది. నేను జీవశాస్త్రం, వృక్షశాస్త్రం, రసాయనిక శాస్త్రం – విద్యార్థుడను. అందువల్ల "టెస్ట్ ట్యూబ్ బేబీ" రూపుదాల్చిన కొత్త రోజుల్లో – నేను "ఓ టెస్ట్ ట్యూబ్ బాబీకథ" అనే సైన్స్ ఫిక్షన్ రాశాను. అది ఒక ప్రముఖ వారపత్రికలో పబ్లిష్ అయ్యింది. దాన్ని చదివిన ప్రఖ్యాత రచయిత ఎన్.ఆర్.నంది – దీనిపై నన్ను ప్రత్యేకంగా అభినందించారు. మామూలు కథ రాసేకన్నా సైన్స్ కథ రాయడం కష్టం. కారణం సైన్స్‌కు సంబంధించిన పరిజ్ఞానం పరఫెక్ట్‌గా మనకు తెలిసుండాలి ముందు. ఆ థీసిస్, ఆ ఎక్స్‌పెరిమెంట్‌కు సంబంధించిన పూర్వాపరాలు మనకు తెలియాల్సిన అవసరం వుంది. అప్పుడే అది అందరికీ నచ్చుతుంది. అంతే కాదు – అది సైన్స్ ఫిక్షన్ అయినా సైన్స్ తెలియని పాఠకుడికైనా అర్థం కావాలి. అప్పుడే అది విజయవంతం అవుతుంది.

నేనిప్పుడు మరో సరికొత్త కోణంలో సైన్స్‌కు సంబంధించినా నవలను రాస్తున్నాను – ఆ దృక్పథంతోనే.

12. "ప్రేమకు మెట్లు ఎన్ని" కథలో "దేవదాసు" శరత్ నవలకు కొత్త ముగింపు నిచ్చారు, యిటువంటి కథా రచనకు ప్రేరణ ఏమిటి?

శరత్‌బాబు "దేవదాసు" నవలపై ఒక సినిమా వచ్చింది, మరో సినిమా వచ్చింది. నా మిత్రుడే ఒక నవల కూడా రాశాడు. జీవం వున్న రచనకు ఎన్ని సార్లయినా, ఎన్ని రకాలుగానయినా రాయొచ్చు. కానీ దాని రచయిత ఆత్మకు దగ్గరగా వుండాలి.

ఇక్కడ ఓ విషయం మనం గుర్తుకు తెచ్చుకోవాలి. ఎవరో వెళ్ళి శరత్‌బాబుతో అన్నాడట – మీరు రాసినట్టు ఏ రచయిత రాయలేదంటే –

అంత గొప్పగా వుంటాయి మీ రచనలు. చివరకు రవీంద్రనాథ్ టాగూర్ కూడా మీలాగా రాయలేడు.

అది విన్న శరత్‌బాబు యిలా అన్నారట – ఔనౌను. నేను మీ అందరి కోసం రాస్తాను. టాగూర్ నాలాంటి వాళ్ళ కోసం రాస్తారు – అని. అవాక్కయ్యాడట ఆ వ్యక్తి. అలాంటిది వారి హృదయ ఔన్నత్యం. అందుకే నేను రాసిన కథ "ప్రేమకు మెట్లు ఎన్ని?"లో శరత్‌బాబును, టాగూర్‌ను డాక్టర్లుగా పెట్టడం జరిగింది. అందువల్లే "దేవదాసు" చనిపోలేదు. వారిద్దరూ కలిసి "దేవదాసు"ను బ్రతికించారు. ఆయన మనసును పార్వతి నుంచి – చంద్రముఖివైపుకు మళ్ళింది అలా ముగింపు యిచ్చాను ఆ కథకి. శరత్‌బాబు రాసిన "దేవదాసు" నవలను ప్రింట్‌కు ముందు టాగూర్‌కు రీడింగ్‌కు యిచ్చివుంటే ముగింపుపై గురుదేవ్ భావాలు ఎలా వుండేవి – అన్న ఆ రచయితలిద్దరి సన్నిహితత్వంలో నలిగిన ఆలోచనే ఈ రచనకు ఇన్స్పిరేషన్. నేను రాసిన నాకిష్టమైన కథల్లో యిది కూడా ఒకటి. ఇది నాకు మంచి పేరు కూడా అందించింది.

13. మీ కథల్లో ఎక్కువగా స్త్రీ సమస్య చిత్రణ కనిపిస్తుంది. దీనికి కారణం ఏమిటి?

మొదటి నుంచీ ఈ సమాజం స్త్రీని అన్నిరకాలుగా దోచుకుంది. ఇప్పటికీ ఆ ప్రక్రియ మరో కోణంలో కొనసాగుతూవుందని నా అభిప్రాయం. అందుకనే వాళ్ళ లోపాలను కాదు – కాదు – వారు అందుకోవాల్సిన అవకాశాలను తెలిపి, చదువుకుని ఎలా ఈ సమాజాన్ని ప్రభావితం చేయగలరో – అన్న నా చిన్ని ప్రయత్నమే అది. 'స్త్రీలు కన్నీళ్ళు కార్చే దేవతలు' అన్నది నానుడి అది తప్పు – 'స్త్రీలు నవ్వుతూ నవ నిర్మాణాల పెన్నిధులు' – అన్నది నా కాన్సెప్ట్. అలా నేను కొంత ప్రయత్నం చేయగలిగాను నా కథల ద్వారా.

14. కథకుడిగా మీపై చలం ప్రభావం ఎంత?

చలం ప్రభావం నాపై మెండుగా వుంది. ఆయన కొన్నాళ్ళు కథలూ గట్రా రాయడం మానేసి – ఆ తర్వాత కొంత కాలానికి "ఓ పూవు పూసింది" అనే ఓ చక్కని కథతో మళ్ళీ సాహితీ రంగంలో ప్రవేశించారు. అలా నేను వారి ప్రభావంతో, వారి శైలిని అనుకరిస్తూ "ఓ పూచిన పువ్వు" అనే కవితాత్మక కథను రాయడం జరిగింది. అది శ్రీ వెంకటేశ్వర స్వామి పత్రిక "సప్తగిరి"

మాసపత్రికలో ప్రచురణ జరిగింది. ఆ తర్వాత చలంగారితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయి వారి కుమార్తెతోనూ పరిచయం వుండేది.